(a) whether Government are aware of the atrocities committed on Harijans in Macha Bolarum Village and also of the murder of S. Sithiah on 27th July in mid-day ; and

(b) if so, the action taken by the Police thereon ?

Sri J. Vengala Rao.

(a) There are some disputes between Harijans themselves in Macha Bolarum.

Government are also aware of the death of Sri S. Sathaiah.

(b) (i) Police took prompt action on all the complaints received from both the parties.

(ii) The post-mortem certificate revealed that the death of Sri S. Sathaiah was due to acute alchohol poison. The Assistant Professor of Forensic Medicine opined that the two minor scratches on both the shoulders of the deceased were not sufficient to cause the death.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా ఇది క్రితం సంవత్సరం 1970 లో జరిగింది. 27-7-70 వ తేది మధ్యాహ్నం 2 1/2 గంటలకు పట్టపగలువంపేస్తే మరి వారిని పట్టారా ? వారిని పడితే ఇప్పుడు ఎంతవరకు వచ్చింది ఆ కేసు ?

శ్రీ జె. వెంగళరావు :—ఇది ఆల్వాల్ పోలీసుస్టేషనులో జరిగింది. అప్పుడు డాక్టర్సు సర్టిఫికేషను తరువాత వారిని అరెస్టుచేశారు. తరువాత కేసురిజిష్టరు అయింది. డాక్టరు సర్టిఫికేట్ తరువాత అది మర్డర్ కాదని కేసు రిఫర్ చేయడం జరిగింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఎట్రాసిటీస్ ఏవైతే అవుతున్నాయో అవి మన హోం మంత్రి గారికి బాగా తెలుసు. అక్కడ నుంచి ఆడవాళ్ళు, మగవాళ్ళు అంతా ఒక పెద్దపిటషనుతోకూడా వచ్చారు. అక్కడ ఉండే ఆల్వాలుకు ఎస్. ఐ. ఎవరైతే ఉన్నారో వారు యాక్షను తీసుకొనడం లేదు. అక్కడ ఎ. లింగయ్య అని ఒకతను ఉన్నాడు. అతను కంట్రాక్టరు. డబ్బుతో పేద వాళ్ళందరిని కష్టపెడుతున్నారన్న సంగతి కూడావారికి తెలుసు. వారు స్వయంగా డి. ఎస్.పి. కి కూడా ఎన్నో సార్లు ఫోను చేశారు. మరి అతనిపై ఏమైనా యాక్షను తీసుకొంటున్నారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఈ కేసు సందర్భములో శ్రీమతి ఈశ్వరీబాయిగారు రిప్రజెంటుచేశారు. నేను వాళ్ళఅందరిమీద 107 క్రింద సెక్యూరిటీ ప్రొసీడింగుపెట్టాను. ఇప్పుడు అక్కడ బోత్ ది గ్రూప్సు హరిజనులే. ఇప్పుడు ఏమీ ట్రబుల్ లేకుండా పీస్ ఫుల్ గానేవుంది. వారిమీద సెక్యూరిటీ ప్రొసీడింగ్సు నడుస్తున్నాయి.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) : ఇప్పుడు ఈ సత్తెయ్య గురించి కొంత మందిని పోలీసులు అరెస్టుచేశారు. కాని తదుపరి డాక్టరు సర్టిఫికేటు మీద విడుదల చేసానన్నారు. అయితే డాక్టరు సర్టిఫికేటు ఒక్కటే ప్రధానం అన్నమాట. ఒక మనిషి నేరస్థుడు అవునో కాదో తెలియజేయడానికి డాక్టరు సర్టిఫికేటు ఒక్కటే ప్రధానమన్నమాట. కనుక సరైన సమాధానం చెప్పమని అడుగుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అది మర్డర్ కాదని డాక్టరు సర్టిఫికేట్ ఒకటే ప్రధానం కాదుఅక్కడ సాక్ష్యాలుకూడాఏమిలేవు. సాక్ష్యాలు కూడాచంపినట్లు ప్రూవ్ కాలేదు. అదిఒక్కటే బేసిస్ కాదు.

Sri C. V. K. Rao :—Will he enlighten the House as to what are the other evidence at the disposal of the Government Sir ?

శ్రీ జె. వెంగళరావు :—అది ఏమి లేదు.

Sri C. V. K. Rao :—I said that will he enlighten the House as to what are the other circumstances which did not show that it is not a case of murder as far as police investigation is concerned. He has not got the information to enlighten the House. Can he get away that way ? If the Ministers are ... ... ...

Mr. Speaker :—I do not think you can get my help in such cases. He has answered saying that the two persons were arrested later on The post mortem certificate revealed that death was due to excess of alcohol and it is not a case of murder. It may be under some other provisions of the I.P.C. He said since there was no evidence for any other offence, the case has to be referred.

శ్రీ సి. వి. కె. రావు :—తమరు లీగల్‌గా చెప్పకండి, ఇన్‌ఫర్మేషను లేదని అది ఎవిడెన్సు లేదని కాదు.

Mr. Speaker :—When the case is under investigation, there is no question of information. The question is one of getting evidence If there is evidence they will lay the charge-sheet If there is no evidence, what is the interest of the Government in small matters like that.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఎందుకండీ! పోలీసులకు డబ్బు దొరికితే అంతా హుష్. వాళ్ళకు ఇంటరెస్టు లేనిది ఏమి ఉంది.

Mr. Speaker :—It may be true or it may not be true. We cannot say in all cases it might happen.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—విట్‌నెస్ లేదని అంటున్నారు. విట్‌నెస్ ఉన్నాయని అప్పీలుకూడా ఇచ్చారు. ఎంతమంది స్వయంగా వాళ్ళు చంపేటప్పుడు కళ్ళతో చూసారు.

మిస్టర్ స్పీకర్ :—నేను చెప్పేది వినండి. Police might refer the case వాళ్ళు ఎవిడెన్సులేదని చెప్పి పోలీస్‌వాళ్ళు రిఫర్ చేస్తేచేయవచ్చు The party himself can go to the Court, file a complaint and prove his case.

ADVISORY COMMITTEE FOR BACKWARD CLASSES

17—

* 1234 (2055) Q.-Sri K. S. Narayana (Secunderabad) :—Will the Hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the Government have taken any decision on the recommendations of the Backward Classes Commission to constitute an Advisory Committee for the Backward Classes to offer suggestions and advise for the improvement of their conditions ;

(b) if not, the reasons therefor ; and

(c) whether there was any such Advisory Committee for the Backward Classes during the period 1956 to 1967 ?

The Minister for Social Welfare (Sri D. Perumallu).

(a) The Government have decided that there is no need to constitute a separate Advisory Committee for the Backward Classes, as there is already a Social Welfare Advisory Committee to advise the Government on matters relating to Schedule Castes. This committee will be reconstituted shortly and its functions will be enlarge so as to include matters relating to Backward Classes also.

(b) Noes not arise

(c) No Sir. The Social Welfare Advisory Committee was giving advice on matters relating to Backward Classes also.

శ్రీ కె. మునుస్వామి :— అధ్యక్షా, ఈనాడు బ్యాక్ వర్డు కమిషన్ స్కీము ననుసరించి కోర్టులు ఇదైపోయి వాళ్లను గుర్తించేటటువంటి పరిస్థితులలో ప్రభుత్వం లేదు. అందువల్ల ఎడ్మిషన్సు ఇచ్చేప్పుడు గాని స్కాలర్‌షిప్పులు ఇచ్చేప్పుడుగాని సర్విపై చేసే అధారిటీ కమిటి లేదు. మీరు అన్నట్లు స్టేట్ సోషల్ వెల్‌ఫేర్‌లో ఉన్నటువంటి సభ్యులకైనా సర్విపై చేసి వాళ్లకు రక్షణ కల్పించే ప్రతిపాదన ఏదైనా ఆలోచిస్తారా ?

శ్రీ డి. పెరుమాళ్లు :— ఈ ఎడ్వయిజరీ కమిటి ఈ షెడ్యూల్ కేస్టులకు, వెనుకబడిన తరగతుల వారికి వారి సమస్యల పట్ల సలహాలు ఇవ్వడం మాత్రమే నిర్మాణం చేయబడ్డది. ఇతర విషయాలు అంతగా ఈ కమిటీలో చేయడానికి వీలు లేకుండా ఉంది.

శ్రీ పి. కోటయ్య :— ఈ బ్యాక్‌వర్డు క్లాసెస్ కమిషన్ ఉన్నది. ఈ చదువుల విషయంలోను, స్కాలర్‌షిప్పుల విషయంలో కాకుండా వారి వృత్తులను ఛద్రపరచే విషయంలో కూడా చాలా సిఫార్సులు చేసి ఉన్నది కదా. పై భాగంకోర్టులోపోయింది అనుకోండి. క్రిందిభాగం గవర్నమెంటువారు చేయవచ్చునుకదా.ఆ భాగం ఏమన్నా ఆలోచిస్తున్నారా ? ఆలోచిస్తే ఏమి ఆలోచించారు ?

శ్రీ డి. పెరుమాళ్ళు :— అటువంటి విషయాలు ఉంటే ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. పరిశీలన చేసిన మీదట ఎంతవరకు చేయగలిగి ఉంటే అంతవరకు చేస్తుంది.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు ?— బ్యాక్‌వర్డు కమిషన్ రిపోర్టు విషయంలో హైకోర్టు మొత్తం కేసెస్‌ను చేయలేదు, కొన్ని విషయాలు రిజర్వేషన్ విషయంలో సెటిల్ చేసింది

హైకోర్టు. కాని మొత్తం రిపోర్టులో అన్ని రికమెండ్ చేసినా దానికి ప్రభుత్వం ఇప్పటి వరకు హైకోర్టు డెసిషను వల్లనే మొత్తం కమిషన్ రిపోర్టు తీసి పడేసింది. మరల దీనికి ఇంకా హైకోర్టు దానికి సుప్రీంకోర్టుకు పోతామని సభలో చెబుతున్నారు. ఇప్పటి వరకు పోలేదు. మరి దీనికి బ్యాక్ వర్డు కమిషన్ రిపోర్టులో ఏ పాయింట్సు మీద హైకోర్టు సెక్షన్ పాసు చేసిందో అది వదలి వేరే రికమండేషను చేయడానికి తయారుగా ఉన్నారా ? ఎగ్జిక్యూటివ్ సైడులో ఆర్డర్సు ఇచ్చారా ?

శ్రీ డి. పెరుమాళ్లు :— సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడం జరిగింది. వారి జడ్జిమెంటు వచ్చేవరకు ఏమి చేయడానికి అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్ :— వారు అడిగేది హైకోర్టు వారు రిఫర్‌చేయకుండా ఉన్నటువంటి రికమండేషన్సు అవి ఎందుకు ఇంప్లిమెంటు చేయకూడదు అని. Such of the recommendations which are not referred to by the High Court—why not the Government consider about them ?

శ్రీ డి. పెరుమాళ్ళు :— హైకోర్టు వారి ఎప్పీలు మీద కొట్టేసింది. మరి తిరిగి సుప్రీంకోర్టుకు ఎప్పీలు ప్రభుత్వం తరపున దాఖలు చేయడం జరిగింది. అది కానిది ప్రభుత్వం కూడా బ్యాక్‌వర్డు కమిషను చేసిన ప్రకారం కొన్ని అంగీకరించింది. వాటిని హైకోర్టు కొట్టివేయడం జరిగింది. మళ్ళీ తిరిగి సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చే వరకు చేయడానికి అవకాశం లేదు.

Mr. Speaker — Why not the Government consider such of those recommendations which are not referred to by the High Court? వారు చెప్పేది ఏమంటే కొన్ని విషయాలను గురించి హైకోర్టువారు వారి అభిప్రాయం చెప్పి ఉండవచ్చు. దాని పైన వారు సుప్రీంకోర్టుకు ఎప్పీలుకు పోయారు. అది పెండింగుతో ఉంది. హైకోర్టు వారు రిఫర్ చేయకుండా ఉన్నటువంటి విషయాలను గురించి ఎందుకు రికమండ్ చేయకూడదు. దానిని గురించి అభ్యంతరం ఏమిటని అడుగుతున్నారు.

శ్రీ డి. పెరుమాళ్ళు :— పరిశీలన చేయమన్నాము. ప్రభుత్వం పరిశీలన చేసి ఎంతవరకు ఆచరణ యోగ్యంగా ఉంటే అంతా చేస్తాము.

శ్రీ సి. రాజేశ్వరరావు :— ప్రభుత్వం బ్యాక్‌వర్డు క్లాసెస్ కమిషన్ రిపోర్టును పరిశీలన చేసిన తరువాతనే సంపూర్ణంగా రిపోర్టును అమోదించింది. అమలు పరచే సందర్భంలో కాలేజి ఎడ్మిషన్సు విషయాలు వచ్చినప్పుడు హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టులో కొట్టేశారు. అయితే మిగతా వృత్తుల రక్షణ కొరకు ఇతర విద్యా సౌకర్యాలు వ్యాప్తికొరకు హాస్టల్సు సౌకర్యాల కొరకు బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు అనేక సౌకర్యాలు రికమండేషన్సు ఆమోదించారు కదా ఇదివరకు. వానిని అమలు పరచడానికిక ఏమి చర్యలు తీసుకొంటున్నారు ?

శ్రీ డి. పెరుమాళ్లు :— ప్రభుత్వాన్ని పరిశీలన చేయమన్నాము. పరిశీలన చేసిన తరువాత చేయగలిగింది చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— పరిశీలన అయిపోయింది. ఆ తరువాతనే ప్రభుత్వం అంగీకరించింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-నేను మనవి చేసేది ఏమిటంటే కొన్ని కమ్యూనిటీస్ స్థలాలకు అప్లికేషను యిచ్చారు. పెట్టిన తరువాత వారు కన్సిడర్ చేశారు. కన్సిడర్ చేసిన తరువాత హైకోర్టునుంచి స్టే ఆర్డరు వచ్చిందన్నారు. అందుచేత దీని క్రింద చూడడానికి వీలు లేదని యిది పెండింగులో పడేసారు. నేను చెప్పేది ఏమంటే హైకోర్టు యీ స్థలాలు యిప్పుడు యివ్వకూడదని అనలేదు. ఉద్యోగాలు యిచ్చేప్పుడు సీట్లు రిజర్వు చేసేటపుడు మాత్రం హైకోర్టువారు పనికిరాదన్నారు. అందుచేత యీ యిళ్ళ స్థలాం విషయంలో ఏమీ యిబ్బంది లేదు. ప్రభుత్వం దీనిని అమలు జరిపేట్లు వెంటనే డైరెక్షన్ యిస్తారా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :— వాటిని గురించి ప్రభుత్వం పరిశీలన చేస్తుందని చెప్పాను కదా.

శ్రీ పి. సుబ్బయ్య :— ఈ పరిశీలనకు అర్థం ఏమిటి ?

Mr. Speaker :— By simply giving the answer that the Government is considering, I do not think. you will be able to satisfy any Member in this House Fairly considering this matter, when are you likely to come to a decision ?

Sri C. V. K. Rao :— There is a Government Order. They have come to a decision. But why are they not implementing it ?

Mr. Speaker :— The matter is still under the consideration of the Government.

Sri C. V. K. Rao :— I want to know, if the Government consider its own G. O. again. then there is no end to it. The Government has issued a G. O. giving some concessions to Backward Classes with regard to promotions. Ofcourse that was struck down by the High Court. Then they have gone to the Supreme Court With regard to the other aspects of the concessions, why are the Government again doing 'PARISEELANA'? The G. O must be implemented. Let him implement.

శ్రీ డి. పెరుమాళ్ళు :— కొన్ని విషయాలు ఉన్నాయండి. స్కూల్సు ఎడ్మిషన్సు విషయంలో ఇంప్లిమెంటు చేస్తున్నారు. లాండు అక్విజిషన్ కేసెస్ విషయంలో ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని విషయాలు పరిశీలన చేసి ఎంతవరకు చేయగలిగితే అంతవరకు చేస్తున్నాము. అన్ని విషయాలు పరిశీలన చేస్తున్నామని చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కళావంతులు ఇళ్లకోసం అప్లికేషన్ యిస్తే వీలులేదని ఆపుచేసారు.

శ్రీ బి. రత్నసభాపతి :— హైకోర్టు వారు వీళ్ళు యిచ్చిన జి. ఓ పైన ఫైండింగ్సు యిచ్చారు. బ్యాక్‌వర్డు క్లాసెస్ కమిషన్ వారు యిచ్చిన రిపోర్టుపైన వీళ్ళు అంగీకరించి జి. ఓ యిస్యూ చేసిన తరువాత ఆ జి.ఓ లో ఉన్న ఏ అంశాలపైన హైకోర్టువారు జడ్జిమెంటు యిచ్చారో చెప్పమనండి,

Sri D. Perumallu :— The High Court held recently that the list of Backward Classes issued by the Coverument is not valid. That is the Judgement of the High Cou t.

Sri M. Manik Rao :— I humbly request the Chair that a majority of the Backward Classes people are suffering. Therefore, I humbly request you Sir to allot one-hour discussion to have the entire information of the High Court's decision. On that basis we will get the reply from the Minister also. We will express our opinions also. There is no use of going like this. If it is required we will give it in writing.

Mr. Speaker :—I can only allow half-an-hour discussion under the Rules.

Sri C. V. K. Rao :— Some of us have got to suggest certain things to the Government. One-third of the population in the entire State is effected by it.

Mr. Speaker :— Under the rules I have got the discretion to allow half-an-hour discussion but not one-hour.

Sri M. Manik Rao :—I am asking as a Backwards Class man.

Mr. Speaker :— There is no question of my giving it. As per the Rules, I am prepared to allow half-an-hour discussion. If the House wants one-hour discussion, I have no discretion. I will allow half-an-hour discussion on this. I will inform the House as to when I will allow it. And then, the Judgement copy and one copy of the G. O. may be placed on the Table.

MILK POWDER SEIZED AT TARLUPADU

18—

* 1064 (1298) Q — Sri R. Mahananda :— Will the Hon. Minister for Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that a Lorry load of Milk Powder bags were seized at Markapur by the Markapur Police, Ongole District recently from the Luthern Mission Hospital People of Tarlupadu, Podili Taluk, Ongole District ;

(b) what is the total quantity seized ;

(c) whether anybody has been arrected and booked ;

(d) whether there are complaints that the Medicial Officer of the Luthern Mission Hospital Tarlupadu is selling the Milk Powder every month in black-market ; and

(e) whether anybody enquired into this matter ?

The Minister for Handlooms and Cooperative Sugar Factories deputated the Minister for Civil Supplies and answerd the Questions C. Sri A. Bhagavantha Rao)

(a) Yes, Sir.

(b) 20 bags

(c) The driver of van Sri Prabhudoss was arrested.

(d) On one occasion a complaint was received by Deputy Superintendant of Police, Markapur against the Medical Officer.

(e) The Deputy Superintendent of Police, Markapur personally enquired into the matter.

శ్రీ ఆర్. మహానంద :—వారు చెప్పినట్లు యిప్పుడు యీ 20 బస్తాలు పట్టుకున్నారు. ఆ డాక్టరే ప్రతినెల వాన్‌లో అమ్మిస్తున్నారు. తాడివారిపల్లి స్టేషన్‌లో పట్టుకున్న తరువాత బి. డి. ఓ. యీ డాక్టరూ యిద్దరూ పోయి డ్రేయివరు తీసుకుపోయినాడు అనేటటువంటి ఫాల్స్ కంప్లయింట్ యిచ్చినారు. సి. ఐ. డి. వారు విచారణ చేసి యిదంతా డ్రయివర్‌ది తప్పుకాదు, ఈయనదేనని కూడా వారు చెప్పిన తరువాత మెషీన్ వాళ్ళకూడా వీరికిచ్చే సప్లయిలు ఆపుచేసారు. రెండవది He has been transferred from a place to a distant place Narasapur. నర్సాపూర్‌కో ట్రాన్స్‌ఫర్‌చేసి ఉన్నారు. ఈ విషయంలో మరి డ్రయివర్ ఏదో పట్టుకున్నారని చెబితే ఎట్లాగా ? ఈ విషయంలో మీరు దీర్ఘంగా ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. భగవంతరావు :—డ్రయివర్ మీద పిటీ జూడీషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు పెట్టబడింది. Three months regorous imprisonment. 11-11-1970 న వేయబడింది. Beyond that there is no answer.

LAND FOR NEW RICE MILLS

19—

* 1098 (1496) Q.—Sri T. C. Rajan. Will the hon. Minister for Civil Supplies be pleased to state :

whether there is any proposal with the Government to give land free of cost for starting new rice mills in the State without having the necessity for obtaining a licence from Government ?

Sri A. Bhagavantha Rao (Depvtised For Minister For Civil supplies)

(1) No, Sir.

HOTEL PROJECTS IN THE STATE

20—

* 1541 (1670-A) Q.—Sri M. R. Appa Rao (Nuzvid) :—Will the hon. Minister for Women's Welfare be pleased to state :

(a) how many hotel projects are recommended from the State Government to the Central Government ;

(b) how many of them are accepted by the Central Government ; and

(c) how many hotel projects have materalised and opened as Hotels ?

The Minister for Women's Welfare (Smt. Roda Mistry)

(a) The State Government have recommended five hotel projects to the Department of Tourisam Govt. of India for grant of loan and five hotel projects for approval of the projects.

(b) Out of hotel projects, which had applied for loan, Hotel Nagarjuna, Hyderabad, was granted a loan of Rs. 15-00 Lakhs and

out of the 5 hotels which were recommended for approval of projects. Hotel Sagar View (Hyderabad), Hotel Natraj (Hyderabad) and Hotel Panchavati (Rajahmundry) have been approved by the Department of Tourism, Government of India.

(c) Nagarjuna Hotel has started functioning from 27-1-1971.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

PAYMENT OF SUBSIDY TO THE HANDLOOM CLOTH

20. A:- S. N. Q. No 2482-P. Sri Pragada Kotaiah — Will the Hon'ble Minister for Handloom and Cooperative Factories be pleased to state :—

(a) whether this Government is aware of the fact that the Government of India is paying rupees 8 crores to the Textile mills for production of 100 million metres of controlled priced cloth by subsidising at the rate of 50 paise per metre of cloth ; and

(b) if so, will this Government prevail upon the Government of India to introduce a similar scheme for subsidised cloth production in handloom sector to help the hand-loom weavers in the state who are un-employed and under-employed.

Sri. A. Bhagavantha Rao :—

(a) Government is not aware of the matter.

(b) Does not arise.

శ్రీ ప్రగడకోటయ్య :— అధ్యక్షా, చాలా విచిత్రమైన విషయమండి. స్టేటు గవర్నమెంటు మాకు తెలియదు అనడంలో అర్థంలేదు. రాజ్య సభలో మొన్న 29 జూలై నాడు మినిష్టర్ ఫార్ కామర్సు కూడా సమాధానము చ్చెపారు. ఈ సమాధానము చూడండి After discussing with the officials in the Ministry of Foreign Trade and the Textile Commissioner, a scheme was evolved for production of 100 million controlled cloth during the quarter June, August, 1971. The mills which undertake to produce control cloth are to be given a subsidy of 50 Paise per square metre. స్పష్టంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ, టెక్స్టయిల్ పాలసీకి సంబంధించినటువంటి వ్యవహారము ఒక స్టేట్ గవర్నమెంటు తమకేమి తెలియదు అని చెప్పేటటువంటి స్థితిలో ఉంటే ఇంక మాకు సభ్యులకు జరగవలసిన ప్రయోజనము ఏమి ఉంటుంది? This is a policy matter and the Centre and State Governments must have known about it. Otherwise, నేను ప్రశ్న ఇచ్చిన తరువాతనైనా they could have contacted the Textil Commissioner or the Ministry for Industry and obtained the answer for that There is no point in saying that we are not aware of it. అంతేకాకుండా అలాంటి స్కీము హ్యాండ్‌లూమ్ క్లాత్‌కు ఈ స్టేట్‌లో అమలు జరుపుతారా అదేవిధమైన సహాయము తీసుకొని?

Sri A. Bhagavantha Rao :— I take the information that way and write to the Government of India as to what are the particulars of the scheme, and whether it can be applied to the Handloom industry or not.

Sri Pragada Kotaiah : — Whether you will recommend to the Government of India to implement the similar scheme for the production of standard cloth by the handloom weavers in the state.

Sri A. Bhagavantha Rao :— I said I will take action after receiving the information from the Government of India as to what should be done with respect to the handloom industry.

Sri Pragada Kotaiah :— I am giving the information, Sir. This is the reply given by the Ministry and I can pass on a copy of this to you. No further information is required because this is a authentic Parliament paper. I will be passing it on to you.

Sri A. Bhagawantha Rao :— Please pass it on to me. I will write to the Ministry and find out.

DISTRIBUTION OF PREMIUM COLLECTIONS MADE BY THE INDIAN COTTON MILLS FEDERATION AMONG HANDLOOMS AND MILLS

20. B:-S. N. Q. No. 2482. Q – Sri Pragada Kotaiah :– Will the Hon'ble Minister for Hand-Looms and Cooperative Factories be pleased to state :

Whether this Government have recommended to the Government of India to distribute the premium of crores of rupees being collected annually by the Indian Cotton Mills Federation, Bombay on the imports of cotton, between the Mills and Handlooms based upon their consumption of yarn spun out of the imported cotten?

Sri A Bhagawantha Rao :

Yes Sir.

శ్రీ ప్రగడ కోటయ్య ?— ఏమిజరిగిందండి ?

Sri A. Bhagavantha Rao :— We have not yet received any reply from them.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయమండి. ఈ దేశంలో దిగుమతి అయ్యే 10 లక్షల బేళ్ళు ప త్తి మీద 180 కె. జి. ల వేలుకు గాను 450 రూపాయలు చొప్పున గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి అనుమతి తోటి ఇండియన్ కాటన్ మిల్సు ఫిడరేషన్‌వారు వసూలు చేస్తున్నారు. అది ఇప్పుడు 12 లక్షల బేళ్లవరకు పెరిగింది ఈ సంవత్సరము. అంటె 54 కోట్ల రూపాయల కాటన్ ఇంపోర్టుమీద ఇండియన్ కాటన్ మిల్సు ఫిడరేషన్‌వారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా అనుమతితో వసూలు చేస్తూ ఉంటే, ఆ కాటన్‌తో తయారైనటువంటి నూలు చేనేత పరిశ్రమ కూడా వినియోగిస్తున్నది కాబట్టి ప్రపోర్షనేట్‌గా ఆ ఒక మిల్లు యిండస్ట్రీసుకే కాకుండా హ్యాండ్‌లూమ్ ఆండస్ట్రీసుకు కూడా పంపకము చేయించవలసిందని ఇప్పటికి 4 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము. ఇప్పటికి కూడా మాకు తెలియదు, రాలేదు అని చెప్తుతూ ఉంటే మరి దీనివల్ల ఏమి ప్రయోజనం జరుగుతుందని ?

శ్రీ ఎ. భగవంతరావు :— రీసెంట్‌గా జరిగిన డిస్కషన్ను బట్టి, ఇది బ్రేక్ చేయడం జరిగింది. నాలుగు సంవత్సరాలనుంచి స్టేట్ గవర్నమెంటుతో కరస్పాండెన్సు చేస్తున్న విషయం గురించి పర్టికులర్సు లేవు. ఇప్పుడు రీసెంటుగా టెక్స్టయిల్ కమీషనర్‌తో హ్యాండ్‌లూమ్ డైరెక్టరు చేసినటువంటిదాన్ని బట్టి తెలిస్తే, దీనిని ఏమి చేయాలి, ఏమి సంగతి అని వ్రాశామండి.

శ్రీ ప్రగడ కోటయ్య :- 67 జూలైలో అప్పుడు డిప్యూటి మినిష్టర్ ఫార్ కామర్స్‌గా ఉన్నవారు ఇక్కడ కాన్‌ఫరెన్సు పెట్టినపుడు, ఆ కాన్‌ఫరెన్సులో Some resolution was adopted and what action was taken by the Government on the resoluticn adopted by that Conference or Seminar presided over by the then Commerce Minister. And the Industries minister was also present.

Sri A Bhagawantha Rao :— I have no information so far about the Seminar and the resolution passed therein.

శ్రీ ప్రగడ కోటయ్య:—ఈవిధంగా జరిగినటువంటిదానికి ఎప్పటికైనా పరిష్కారము ఉన్నదా అని అడుగుతున్నాను. అడిగేటటువంటి కోర్కెలు అసమంజసమని తోసిపారేస్తే అర్థం చేసుకోవచ్చు. It is a reasonable thing. Crores of rupees are being collected by the Indian Cotton Mills Federation in the name of premiums on Imports of cotton and asking for a share based on the consumption of yarn by handlooms and mills and the Government says we have written recently. This is a problem pending for the last four years and specific resolutions were adopted and communicated to this Gcvernment.

శ్రీ ఎ. భగవంతరావు:—ఇప్పుడు ఇండియన్ కాటన్ టెక్స్టయిల్ మిల్సువారు చేస్తున్నటువంటి కార్యక్రమము గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమము కూడ కాదు.

Sri P. Kotaiah:—On the direction of the Textile Commissioner, they are issuing import permits only when the Spinning mills deposit the premium to the Indian Cottom Mills Federation. Therefore, we cannot say ;—It is on account of the Government of India's direction the Indian Cotton Mills Federation is collecting the amount.

Sri A. Bhagaventha Rao:–I am not disputing the information. నేను డిస్ప్యూట్ చేయడంలేదు ఇన్‌ఫర్మేషన్. దానివల్ల మన హ్యాండ్‌లూమ్ సెక్టరుకు వస్తుందా రాదా అనే క్వశ్చన్ కాబట్టి, ఎందుకు నెగ్లెక్ట్ చేశారు, నెగ్లెక్ట్ చేయవలసిన అవసరం ఏమి ఉన్నది, దానిపైన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ డిసిషన్ ఏమిటి, ఏ రకంగా ప్రస్తుతంచేస్తె మాకు వస్తుంది అని ఆలోచించవలసిన అవసరం ఉన్నది. దానిని నేను డిస్ప్యూట్ చేయడంలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య:—నేను అడుగుతున్నది కూడ అదే. నేను మిమ్ములను అడగడం, అది రాబట్టడానికి ఏమి చేస్తున్నారని. ఇది చాలా ఇంపార్టెంటు.

Mr. Speaker: – No further discussion about this.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు:—అధ్యక్షా, నేను సిమిలర్ క్వశ్చన్ పంపించాను, అగ్నిగుండాలది.

Mr. Speaker:—I do not know. Otherwise, your name also would have been clubbed.

## SUPPLY OF ELECTRICITY AND WATER TO AGNIGUNDALA COPPER MINES

20-C.

S. N. Q: 2484-C. – Sri R. Mahananda: Will the Hon'ble Minister for Civil Supplies be pleased to State.

a) whether it is a fact that Electricity and Water is not supplied to the Agnigundala Copper Mines in Vinukonda Taluk, Guntur District as required and promised to the Hiudustan Copper Limited:

b) Whether it is a fact that due to lack of proper supply of electricity, the work is not in good progress; and

c) If so, the action taken by the Government ?

Sri A. Bhagawantha Rao:—

a) b) c) A statement is placed on the Table of the House.

"In April, 1971 the Government of India wrote to say that if water is not supplied to the Agnigundala Project from Nagarjunasagar Right Canal by the end of 1971, the work of the Project will have a set back. They requested that the works relating to supply of water and electricity, to the Project may be expedited. As the Nagarjunasagar Right Canal from which the water is to be supplied to the Project will not be ready upto 73-M before 1973 to enable supply of water to the Project, alternative sources of supply upto 1973 had to be found. The Deputy General Manager, Hindustan Copper Limited, Vinukonda requested that the project my be permitted to pump water standing in the Agnigundala deep cut of Nagarjunasagar Right Canal to meet their requirements. Orders have already been issued by Public Works Department in G. O. Ms No: 272, dated : 16-7-1971 permitting the Project authorities to pump water from the deep cut subject to certain conditions to which the Project has expressed its agreement. As regards supply of power, the Project, authorities have requisitioned for an initial load of 3.0 KVA from April, 1971 for which all arrangements have been made. Supply of power is being availed of by the Project with 50 KVA demand from 12-5-1971. In these circumstances, the question of the Project work not being in good progress due to lack of proper supply of electricity does not arise The needs of the Agnigundala Project are being closely attended to by the Industries Department Department in coordination with Public Works Department and other Departments."

శ్రీ ఆర్. మహానంద:—మనమేమో సెంట్రల్ సెక్టరులో ప్రాజెక్టులు ఇవ్వలేదని ఒక ప్రక్క గోలపెడుతూ ఉంటాము. ఇచ్చినవాటికేమో, అంగటిలో అన్ని ఉన్నాయి గాని అల్లుడినోటిలో శని ఉన్నదన్నట్లు, వాళ్ళు అడిగినటువంటి మినిమం కోర్కెలు కూడ తీర్చలేకుండా ఉన్నాము. ఈ ప్రాజెక్టు 3, 4 సంవత్సరాల క్రితం మొదలుపెట్టారు. ప్రస్తుతము ప్రజాసమితి నాయకులైన చెన్నారెడ్డిగారు ఆ ప్రాంతము దర్శించి పోయినప్పుడు మా యెదుట ఇవన్నీ చెప్పారు. అక్కడ వాళ్ళకు నీళ్ళు, ఎలెక్ట్రిసిటీ ఇవ్వకపోతే ఎట్లండి? ఇటీవల ఒక సంవత్సరం క్రింద ఆ డిప్యూటీ జనరల్ మేనేజర్‌తో, ఛెయిర్మెన్‌తో మాట్లాడితే మమ్ములను ఏమి చేయమంటారు. The Goverment has not come forward and so we are not able to clear the whole project. అనేటటువంటి పరిస్థితి చెప్పుతూ ఉంటే, ఈ దుర్గతి పట్టడానికి కారణాలు ఏమిటి?

శ్రీ ఎ. భగవంతరావు:—ఇది సెప్టెంబరు 70లో ఇనాగురేట్ చేశారు. 16-7-71న జి.ఓ. ఇష్యుచేశారు వాటర్ గురించి. మరి పవర్‌సప్లయి గురించి 12-5-71 న ఆర్డరు ఇష్యూచేయడం జరిగింది. కనుక వాటర్‌సప్లయి గురించి, పవరు గురించి ఏవిధమైన డిస్ప్యూట్ లేదు, సప్లయి చేయబడుతుంది.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:-ఈ అగ్నిగుండాలది చాలా ఇంపార్టెంట్ ప్రాజెక్టు for the first time in Andhra Pradesh copper was detected – non-ferrous metals, important metal. ఇప్పుడు వాళ్లు చెప్పేది ఓల్డు సమాచారము. ఇప్పుడు వాటర్ వచ్చి కొంచెము పనిచేస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :—మార్నింగు ఈ విషయం గురించి రేడియోలో ఏదో చెప్పారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :—కాపర్‌మోస్ట్ ఇంపార్టెంట్ మెటల్. అది ఎంతో అదృష్టం ఉండి దొరికితే దానిని ఉపయోగించుకొనేదానికి ఇంత ఉదాసీనత అయితే ఎట్లా? ఎట్లా ప్రాస్పర్ అవుతాము.

శ్రీ ఎ భగవంతరావు:—కాపర్ ఇండస్ట్రీసు డెవలప్ చేయడానికి వాళ్ళు ఏమి కోరారో, మరి ప్రధానమైన ఇష్యూస్ అన్నిటిమీద కూడ డిసిషన్ తీసుకొని కావలసినటువంటివన్ని సప్లయిచేయడం జరుగుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు చూస్తున్నామంటున్నారు, చేయడం లేదనడంలేదు ఆ చేసేది త్వరగా చేయకపోతే వచ్చిన స్టాఫ్ పనిచేయలేకుండా ఊరికే కూర్చొనవలసియుంటుంది ఈవేళ ప్రెసులో చూస్తే, ఇండియాలో 40 వేల టన్నులకంటే ఎక్కువ దొరకలేదు ఇంతవరకు. అట్లాంటిది, రాజస్థాన్ ఉదయపూరుకంటే మనది ఎక్కువ అవుతుంది. కనుక ఇప్పటినుంచి ప్రారంభము చేయకపోతే, డిలే అయితే ప్రాజెక్ట్సు అన్నీ పాడైపోతున్నాయి. కనుక చేసేదేదో అది సత్వరంగా చేస్తారా?

Sri A. Bhagawantha Rao:—There is no chance of any plan being made for this purpose. All decisions have been taken and they are being implemented.

శ్రీ పి. సుబ్బయ్య:—ఇది 4 సంవత్సరాల క్రిందటనే ఎస్టిమేట్ చేసి వాటర్ ఎంత కావాలి, ఎలెక్ట్రిసిటీ ఎంత ఇవ్వాలి అనేది ప్రభుత్వము నిర్ణయించింది. ఆ వాటర్ ఇప్పుడు ఇవ్వడంలేదు అది వారు విచారించడంలేదు అందువల్ల ఇండస్ట్రీస్ వెనుకకు పోయే ప్రమాదము ఉన్నది. అందువల్ల దానికి ప్రభుత్వము చర్యలు తీసుకొని ఉచితంగా వాళ్ళకు సప్లయిచేసే పరిస్థితి చేస్తుందా లేదా?

శ్రీ ఎ. భగవంతరావు:—ముందు ఎంత వాటర్ కావాలో, అది సప్లయిచేయడానికి సరిఅయినటువంటి ఏర్పాట్లు చేయడం జరిగింది ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది కూడ.

మిస్టర్ స్పీకర్:—జి.ఓ. ఇష్యూ చేశారని చెప్పారు కదా.

శ్రీ ఆర్. మహానంద:—మరి గత సంవత్సరాల గురించి ఏమంటారు? ఎక్స్‌పేషన్సు అన్నీ జరగకుండా ఆగిపోయినాయి, 3 సంవత్సరాలనుంచి స్టాంప్‌స్టిల్‌గా ఉన్నవి. ఇప్పుడు వారు చెప్పేది 12-5-71 న మేము ఆర్డరు ఇచ్చామని అంటున్నారు. What happened to the previous year? It is pending.

శ్రీ మహానంద:—మనకు ఎక్కువ ప్రాజెక్టులు రాలేదని అనుకుంటుంటే—వచ్చిన వాటికి కూడ సదుపాయాలు కలుగజేయటానికి ఎందుకు ఆలస్యం జరుగుతున్నది!

శ్రీ ఎ. భగవంతరావు:—మొదట నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌నుంచి వాటర్ 71 కు సప్లయి అవుతుందని అనుకొన్నారు, తర్వాత దాని ఎస్టిమేట్స్ మారటం చేత 73 వరకు ఆ వాటర్ సప్లయి కాదని అంటే-ఆల్‌టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్సు చేసి 73 లో యీ నాగార్జునసాగర్ వాటర్ వచ్చేంతవరకు ఇప్పుడు కావలసిన వాటర్ సప్లయి చేయడానికి జి.ఒ. ఇష్యూ చేశాము.

## ANNOUNCEMENT

### re: (ARREST OF SRI C. JANGA REDDY M.L.A

Mr Speaker:—I am to announce to the House that Shri C. Janaga Reddy, M.L.A., was arrested and convicted at New Delhi to undergo one day's simple imprisonment under Section 188 of the Indian Penal Code as he contravened the prohibitory order under section 144 of the Cr. P. C. on 5-8-1971.

## BUSINESS OF THE HOUSE

شری ایم . مانک راؤ۔ ابھی آپنے جو کہا کہ ناگا رجونا اور کئی ہوٹلوں کو لون (　　　) دیا گیا ہے۔
جن ہوٹلوں کو لون (　　　) دیا جاتا ہے کیا ان پر گورنمنٹ کا کوئی کنٹرول رہتا ہے۔ مثلاً دوسرے
ہوٹلوں کے ریٹس میں اور اس ہوٹل کے ریٹ میں جو فرق ہے کیا اس پر کوئی کنٹرول کر رہے ہیں ۔

Smt. Roda Mistry :—We have not given loans as stated by the Honourable Member. Only one name was recommended by us and the Govt. of India has given loans. But while giving loans, there are certain conditions which they have to fulfil and all the rules are approved by the Government of India. They cannot change anything. Prior approval of the Government of India is available. We are adhering to the conditions set down. If any complaints are intimated to us, we only complain to the Government of India and inform them that this is happening.

شری سلطان صلاح الدین اویسی۔ کتنے ہوٹل والوں نے درخواست دی کہ ہمکو قرض دیا جائے۔ مگر
نہیں دیا گیا۔ اور آپ کے پاس لون (　　　) دینے کے لئے کیا معیار ہے۔
شریمتی روڈا مستری (منسٹر فار ٹورزم اینڈ ویمن ویلفیر) جہاں تک ہم کو اطلاع ہے کوئی درخواست
ہم نے مسترد نہیں کی ہے۔ کسی درخواست پر انکار نہیں کیا ہے۔ اگر کسی پر انکار کئے بھی ہیں تو چھوٹی
موٹی درخواست ہے جس پر اگر ہم ریکمنڈ بھی کرتے تو اپروو کرنے سے گورنمنٹ آف انڈیا انکار کرتی۔
پانچ ہوٹلوں کو گرانٹ ان ایڈ کے لئے ریکمنڈ کیا گیا اور ۵ ہوٹلوں کو ریگنا تیز کرنے کیلئے
سفارش کی گئی۔

Shri B. Raja Ram :—Have you recommended grant-in-aid or loan ?

Shrimati Roda Mistry :—Granting of loan is automatic.

Shri G. Latchanna :—What are the names of the hotels :

Smt. Roda Mistry :—(1) Hotel Sky-height International Pvt. Ltd., Hyderabad.

(2) Hotel Nagarjuna, Hyderabad.

(3) Hotel Clipwin, Hyderabad.

(4) Vijaya Vihar Tourist Home, Vijayawada.

(5) Tulja Singh Triveni Tourist Hotel.

These were recommended for loan.

Recognition hotels :—(1) Sagar View Pvt. Ltd., Hyderabad.

(2) Hotel Nataraj, Abid Road, Hyderabad.

(3) Western Style Air Conditioned Hotel at Sardar Patel Road.

(4) Three-Star Catagory Hotel at Eluru.

(5) Hotel Panchavati, Rajahmundry.

These were recommended for quickening up to start establishing in Andhra Pradesh.

Shri R. Mahananda :—They are charging Rs. 12/- as an ordinary rate. Is there any proposal before the Government to change it.

Dr. T. V. S. Chalapathi Rao :—Who is the proprietor of the Vijaya Vihar Hotel.

Smt. Roda Mistry :—Name of the Sponsor : Krishna Murthy.

Address is Gandhi Nagar, Vijayawada.

I have already stated that the rates are fixed on the consultation by the Government of India. Nobody is permitted to increase or decrease or do anything. The rates are fixed.

(Some interruptions)

Smt. Roda Mistry :—What does he want ? The rate of a cup of tea or milk, what is it, he wants ? I am afraid I cannot give information on rates because these are the rates which are fixed between hotels and the Government of India. If the Hon'ble Member wants I will call for the information and place on the Table of the House whatever is available.

## ANNOUNCEMENT
## re : CHANGE IN PARTY POSITION

Mr. Speaker:—I have received the following letter from the Chief Whip of the Government party to the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly.

Sir,

I have to inform you that the following members of this House have joined the Congress Party. As such I request you to allot them seats on the treasury benches and oblige.

1) Sri Kudipudi Prabhakara Rao

2) Sri Trippaswamy."

Sri C.V.K. Rao:—How can they be on the Trrasury Benches? Does he understand the meaning of the Treasury Benches? Treasury Benches are intended only to the Ministers and not for any new entry into that party.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—అధ్యక్షా, చీఫ్‌విప్ తమరికి తెలియజేస్తే తమరు చెబుతున్నారు. ఆ మెంబర్స్ కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్లుగా స్పీకర్‌గారికి డైరక్టుగా తెలియజేసే ఆచారం ఉన్నదికదా. వారు తమకు డైరక్టుగా చెప్పలేదా?

Mr. Speaker:—They must have joined that party and therefore the Chief Whip informed. The members cannot directly inform the Speaker that they have joined the party, unless they are admitted by that party.

Dr. T. V. S. Chalapati Rao :—They should write to the Speaker. Is it not ?

Mr. Speaker:—If they are admitted into the party, then the Party chief will inform. If they did not admit of the change and continue to be in the same party then they will inform the Speaker direct.

Dr. T V S. Chalapati Rao:—How are we to know whether a member, who has resigned from a particular party, has applied for admission to that party ?

Mr. Speaker: — Otherwise, why should the Chief Whip inform ?

Dr. T.V.S. Chalapati Rao:—Member must resign and apply to that party and that party must write to the Hon'ble Speaker. Then you can announce.

Mr. Speaker:—When I announce in the House, if they have not joined the party, they can rise up and say that it is not correct.

Dr. T.V.S. Chalapati Rao:—What is the correct procedure ?

Mr. Speaker:—If a member resigned and joined a particular party, which is a recognised party, then, the Chief Whip of that party will inform the Speaker. If they continue to be independents, they can then rise up and say that we have resigned from that party and we are continuing and allot us seats. This is the procedure.

## ADJOURNMENT MOTION

## re: ALLEGED INDISCRIMINATE BEATING OF MEN AND WOMEN BY POLICE IN PEDAPENDYALA, WARANGAL TALUK (DISALLOWED)

Mr Speaker:—Adjournment motion...

Smt. J. Iswari Bai:—What about my adjournment motion.

Mr. Speaker.—The Chief Minister is not in the House. I will pass it on to the Chief Minister. I will take it up to-morrow.

ఒక గౌ. సభ్యుడు:—అధ్యక్షా, వరంగల్ తాలూకా పెదపెండ్యాల గ్రామంలో రెండవ తేదీనుంచి ఘనపురం పోలీసుస్టేషన్‌నుంచి పోలీసులను, వరంగల్‌నుంచి రిజర్వు పోలీసును అక్కడ సమకూర్చి కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలపైన విపరీతంగా దాడులు చేసినందువల్ల - ఆ పోలీసులు భూస్వాములకు అండగా ఉండి దాడులు చేస్తున్నందువల్ల అక్కడి ప్రజలు 250 మంది ఆడమగ అనకుండా అందరు ఆ గ్రామంనుంచి వెళ్ళిపోయారు ముగ్గురిని సీరియస్‌గా కొట్టినందువల్ల వారిని హాస్పటల్‌లో అడ్మిట్ చేసినట్లు నిన్న సాయంత్రం మాకు టెలిఫోన్ వచ్చింది. మూడు రోజులనుంచి వరుసగా కొడుతూ నిన్న సాయంత్రంవరకు పోలీసులు యీ దాడులు చేస్తున్నారు. అక్కడ ఉన్న భూస్వాములకు, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలకు మధ్య వచ్చిన జగడాలలో పోలీసులు పాల్గొని భూస్వాములకు అనుకూలంగా దాడులు చేస్తున్నారు. వారిని బజార్ల వెంట బట్టలు విప్పి నడిపించటం చెవులుపట్టుకొని బస్కీలు తీయించటం వారి కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వపు కార్డులుతీసుకొని చింపివేసి రాజీనామలు ఇప్పించటం చేస్తున్నారు. పోలీసులు భూస్వాములకు అండగా ఉండి, భూస్వాములకు వస్తున్న సారా త్రాగి అర్ధరాత్రికూడ అరెస్టు చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇంకా అరెస్ట్ చేయడానికి ఖాజీపేటనుంచి ధర్మసాగరం వగైరా గ్రామాలలో ఉన్నారని వెళ్ళడం, కొందరిని ఖాజీపేటనుంచి తీసుకువచ్చి కొట్టడం, ఈ రకంగా గ్రామం నుండి చాలమంది ప్రజలు వెళ్ళిపోవడం యిబ్బందులపాలు కావడం జరుగుతున్నది. రక్షణకు పోయినటువంటి పోలీసులు యిద్దరి మధ్యలో జగడాలువస్తే కొట్టుకొన్నారు అని కేసులుపెట్టి వారిమీద యాక్షన్ తీసుకోవలసియున్నదిగాని పోలీసులు స్వయంగా పాల్గొని దెబ్బలుకొట్టడం నానాయిబ్బందులపాలు చేస్తుంటే ఈ పోలీసుల దాడులకు అక్కడ ఉన్నటువంటి ప్రజలు భయంతో ఎక్కడపడితే అక్కడకు వెళ్ళిపోయి గ్రామాలలో తల దాచుకొంటున్నారు. అది నిన్నటి సాయంత్రంవరకు కూడ జరుగుతున్నదని టెలిఫోన్ వచ్చినది. ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాలి. అక్కడ పోలీసుదాడులు ఆపాలి. వెంటనే ఆపకపోయినట్లయితే పరిస్థితులు ఆ విధంగా తయారైనవి. గ్రామాలలో ఉన్నటువంటి జమీందారులకు అండగా పోలీసులు వ్యవహరిస్తున్నదానిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. అది వెంటనే ఆపాలని కోరుతున్నాము. అరెస్టు చేసినవారిని విడుదల చేయాలి.

Sri J. Vengala Rao:-The Members of the Communist Party led by Sri Uppalayya of Peda Pendyala village formed into an unlawful assembly and bet the members of the Congress Party indiscriminately at three places and created terror in the village Three cases under Cr. P. C. are registered. In one case the accused were 27, in another case 20 and in another case 24 వీళ్లు అక్కడ దెబ్బలు కొట్టారు. అప్‌స్కాండ్ అయి పారిపోయారు. ఇక్కడ అడ్జర్నమెంట్ మోషన్ పెట్టారు. అవసరంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—ఇది చాల ఘోరమైన రిపోర్ట్. అక్కడ భూస్వాములకు గ్రామరైతులకు తగాదాలు కమ్యూనిస్టుపార్టీ రైతుల పక్షం నిలబడి ఆ సమస్యలు పరిష్కారం చేయడానికి పూనుకుంటే అక్కడ వాళ్ళు దాడి చేశారు. ఆ దాడిని అలాగే కొనసాగిస్తూ నాయకులను పట్టుకొని హింస చేస్తున్నారు. పోలీసులు వచ్చి అక్కడ స్వైర విహారంచేస్తూ పట్టపగలు యితర దేశాలలో మనం విన్న కథలన్నీ అక్కడ కొనసాగిస్తున్నారు. గుడ్డలు విపి నడిపించడం, పార్టీకార్డ్స్ చింపించడము, కొట్టడం, గ్రామాల నుంచి తరిమివేయడం జరుగుతోంది. ఇలా జరిగినప్పుడు మంత్రిగారు కాంగ్రెస్‌పార్టీవారిని. కమ్యూనిస్టుపార్టీవారు కొట్టినప్పుడు పోలీసులు ఈ కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? అంతా వివరాలలోకి పోకుండా ఏదో రాజకీయ రిపోర్ట్ యిచ్చినంతమాత్రాన సరిపోదు. అక్కడ అక్రమాలను అరికట్టాలి. అవసరం అయితే కేసులు పెట్టండి. ఆ పార్టీ ఈ పార్టీ అని కేసులు పెట్టండి. కేసులలో తరువాత చూసుకుందాము. గ్రామాలలో ప్రజాసామాన్యంపైన భీభత్సం జరగడం మీకు యిష్టమేనా ? అలా అయితే ఎన్నాళ్ళు చేస్తారు ఈవిధంగా?

శ్రీ జె. వెంగళరావు:—కేసులు పెట్టారు. దానిలో ఒక కేసులో 20 మంది, ఒక కేసులో 27 మంది 24 మంది వాళ్ళంతా అప్‌స్కాండ్ అయారు. ఇది కూడ క్రొత్తపద్ధతి. వాళ్ళను యాక్షన్ తీసుకోకుండా యిట్లా అడ్జర్నమెంట్ మోషన్ పెడితే పోలీసు న్యూట్రలైజ్ అవుతుందని. న్యాయం ఏదైనా ఉంటే తప్పకుండా చూస్తాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు వివరాలు తెలుసుకోకుండానే అబద్దాలు, పొరపాట్లు రిపోర్ట్-వస్తే—

శ్రీ జె. వెంగళరావు:—అధ్యక్షా, తమరు చెప్పిన తరువాత వివరాలు తెలుసుకుందామనే యివ్వాళ చెపుతాను అన్నాను. వివరాలు తెప్పించి చెపుతున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—రాత్రి మళ్ళీ వివరాలు వచ్చినాయి. ప్రత్యేకించి మనిషిద్వారా తెప్పించుకున్నాను. వివరాలన్నీ నాకు తెలుసును. సామాన్య ప్రజలపై దాడి జరుగుతున్నది. మా కార్యకర్తలపైన ఏదైనా నేరం ఉంటే కేసులు పెట్టండి. సామాన్య ప్రజలపైన పోలీసులు, బజారులో నిలబడి కొట్టడం, గుడ్డలు విడిపించడం, ఊరేగించడం యిది ఎక్కడి పద్ధతి?

శ్రీ జె. వెంగళరావు:—అట్లా చేయడంలేదు. వారు చూడలేదు. ఎవరో చెప్పిన మాట. కేసులు పెట్టారు తప్ప ఎవరినీ కొట్లలేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—వారుకూడ స్వయంగా చూడలేదు. శాసనసభలో నుంచి పోవడానికి వీలులేక మనిషిని పంపించి రిపోర్టు తెప్పించుకొని మాట్లాడుచున్నారు. నిన్నరాత్రి వచ్చినది రిపోర్టు.

Mr. Speaker:–Whatever it may be, please see that there is no breach of peace there.

శ్రీ జె. వెంగళరావు:—ఎవరిని కొట్టడం లేదు. ఎట్లా ఉన్నది అంటే.మొగుడిని కొట్టి మొర పెట్టుకున్నట్లు ఉన్నది. అక్కడ వాళ్ళను తన్నివచ్చి ఇక్కడ గోల పెడతారు ఏమిటి ?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—అక్కడ చంపుతున్నారు. కొడుతూ యున్నారు. హింస చేస్తున్నారు. ఇక్కడకు వచ్చి రిపోర్ట్సు పెట్టుకొని ఏదో తమ పార్టీవారు అని చెపుతున్నారు. ఇది అన్యాయం. మంత్రిగారు అసలు విషయాన్ని చెప్పడంలో కూడ—

శ్రీ జె. వెంగళరావు:—రాజేశ్వరరావుగారు చూస్తే నేను నమ్మేదును. ఆయన చూడకుండా ఎవరో చెప్పిన మాటలు చెపుతున్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—వారు చూడలేదు. మంత్రిగారు ఏ రిపోర్టు ఎంత నమ్మి చెపుతున్నారో అంతకన్న ఎక్కువ నమ్మకం గలవారే నాకు—

Mr. Speaker:—Please see that there is no breach of peace.

శ్రీ జె. వెంగళరావు:—అక్కడ ఎవరిని కొట్టరు, ఏమి చేయరు. కేసులు ఉన్న వారిని అరెస్ట్ చేస్తారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—ఇక్కడ సిద్ధాంతాలు చెపుతున్నారు. కొట్టనిచ్చేది కాదు. కొడుతూ యున్నారు.

శ్రీ జె. వెంగళరావు:—నేను కొట్టరు అని చెపుతున్నాను. ఎవరినీ కొట్టరు. కేసులలో ఉన్నవారిని అరెస్ట్ చేయక తప్పదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—కేసులు ఉంటే అరెస్టు చేయండి. గ్రామాలలో స్త్రీలను, పురుషులను బజారులో కొట్టి ఊరేగించడం ఏమిటి? ఎవరిపక్షాన చేస్తున్నారు?

శ్రీ జె. వెంగళరావు:—చేయడంలేదని చెప్పాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— చేస్తున్నారు. నిలబడతారా ఎంక్వయిరి పెడతాము.

గౌరవసభ్యులు:—అక్కడ భూస్వాములు డిప్యూటి చీఫ్ మినిస్టర్‌గారి బంధువులు. కాబట్టి అక్కడ ఈ టెర్రర్ జరుగుతున్నది. వారు అక్కడ సిరిపూర్ దేవస్థానమునకు వెళ్ళినప్పుడు ఈ పోలీసులకు ఆర్డర్స్ యిచ్చివచ్చారని మాకు ఋజువు ఉన్నది. వారు సిరిపూర్ దేవస్థానమునకు వెళ్ళినప్పుడు, ఆ గ్రామ పంచాయితి కమ్యూనిస్టుపార్టీది కాబట్టి దానిని తిరిగి స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నంలో వారికి ఫిర్యాదుచేస్తే వారు పోలీసులకు

చెప్పి కేసులు పెట్టి వారిని పెర్రర్ చేయమని అనుమతించినట్లు అక్కడ ప్రజల సాక్ష్యం ఉన్నారు. వారు బంధువులు కాబట్టి వారు స్వయంగా దానిలో వాళ్ళకు అడ్వయిజ్ చేస్తున్నారు. మెంబర్స్ పోయి చూడలేదు. అబద్ధాలు చెపుతున్నారు. ఎవరో చెప్పినది చెప్పారన్నారు. హోమ్ మినిష్టర్‌గారు వెళ్లి చూశారా ఈ రిపోర్టు యివ్వడానికి. లేదుగదా? వెంటనే శాసనసభ్యులతో కమిషన్ వేసి జరిగిందా లేదా అని విచారణ చేయించండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఇది న్యాయమా, అన్యాయమా? పోలీసులు కొట్టినారా లేదా?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—ఒక సమాధానం అయినా సంతృప్తికరంగా యిచ్చి సమస్యను పరిష్కారంచేసే ధోరణిలో ఉంటే....

శ్రీ జె. వెంగళరావు:—వాళ్ళను కొట్టనివ్వను. కొట్టడానికి వీలులేదని చెప్పాను. నేను యింకా అంతకన్న గట్టి జవాబు ఏమి చెప్పాలి.

Mr. Speaker:—Please see that there is no violence and that justice is given.

ఉపముఖ్యమంత్రి (శ్రీ జె. వి. నరసింగరావు):—టూర్‌లో ఏ రిపోర్టు యిచ్చినా, అన్యాయాలు జరిగినవి అంటే చూడమని ఆఫీసర్స్‌కు యిచ్చే ఆచారం అంతకంటె ఏమి లేదు.

మిస్టర్ స్పీకర్:—ఇకమీదట అటువంటివి జరగకుండా చూడండి. Since the matter relates to a matter concerning maintenance of law and order and in view of the statement made by the Home Minister, it is disallowed.

## PRIVILAGE MOTION re: ALLEGE INCORRECT INFORMATION GIVEN BY THE THASILDHAR JANAGAN

శ్రీ ఉప్పులమల్యూరు:—అధ్యక్షా, నేను యిచ్చిన ప్రివిలేజ్ మోషన్ విచారించి వచ్చిన తరువాత ఖచ్చితమైన అభిప్రాయం చెపితే ఏదో ఒక నిర్ణయం చేస్తాను అని చెప్పారు. నేను నిన్న మనిషిని పంపించి తెలుసుకొన్నాను. 5వ తారీఖున దశరథం అనే తాసిల్దారు జనగాం వెళ్ళి 5వ తారీఖు 3 గంటలకు నాలుగు ఫీట్ ల వెడల్పు పెట్టి నామ్‌కేవాస్తే గండి పెట్టారు మొత్తం కట్టతీసివేయమని కలెక్టరు, 1000 రూపాయలు జుల్మానా విధించిన దానిని 5 సంవత్సరములనుంచి పొడిగించుకొంటూ పోయి మన క్వశ్చన్ వచ్చి నేను ప్రివిలేజ్ మోషన్ యిచ్చిన తరువాత 5వ తారీఖునాడు మూడు గంటలకు వెళ్ళి గండి పెట్టి వచ్చారు అనేదానిని నేను ఋజువు చేయడానికి సిద్ధంగా వున్నాను. మంత్రిగారు 20వ తారీఖు గండి పెట్టారు అని చెప్పారు. ఇది ప్రివిలేజ్ కమిటికి పంపిస్తే విచారణకు నిలబడి నేను కూడ సిద్ధంగా ఉంటానని చెపుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అసలు కట్ట తొలగించమని ఆర్డర్ యిచ్చారు. నిన్న వారు చదివినప్పుడు కూడ దశరథం అనే డిప్యూటి తాసిల్దారు వెళ్ళాడు అని మూడు అడుగులు ఉండే గండి విడిచారు అని యిప్పుడు నీళ్ళు ఉండవు అన్నారు. అది ఎప్పుడు తీశారు. తమరు నోటీసు యిచ్చిన తరువాత పంపించారు. ఇంతకన్న ప్రివిలేజ్‌కి పోవలసిన యిస్యు లేదు. ప్రివిలేజ్ కమిటికి పంపించాల్సిన అవసరం యున్నది.

Mr. Speaker:—I think you (to the Minister for Panchayati Raj) made a statement on the 5th evening According to the Member, the statement is not a correct one. We do not know who is responsible for furnishing that information. Have you got any objection for referring the matter to the Privileges Committee for breach of privilege against the person who has sent the information?

Sri Thota Ramaswamy.—But one thing, Sir. On the strength of the statement of a private party in a village where there are parties...

Mr. Speaker:—I have received telegram also and as per the telegram it was removed only-Any how, the whole thing will be enquired into by the Privileges Committee. It will be referred to the Privileges Committee Who is the person responsible for sending this information ?

Sri Thota Ramaswamy: –The Tahsildar .

Mr. Speaker :—What is his name?

Sri Thota Ramaswamy:—I Don't know the name.

Mr. Speaker:-It will be referred to the Privileges Committee. నేను కూడా ఒక ప్రివిలేజ్ మోషన్ యిచ్చాను.

Sri G. Rajaram –With regard to the non-election of a member from this House to the Ayurvedic and Unani-

Mr. Speaker:—We have called for some information. It is posted to 10th. I wanted some information.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE re: DIFFICULTIES OF RYOTS OF PITTAPURAM TALUK DUE TO INADEQUATE WATER SUPPLY FROM YELLERU

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :— అధ్యక్షా, పిఠాపురం, పెద్దాపురం, పత్తిపాడు మొదలైన తాలూకాలకు ముఖ్యాతిముఖ్యమైనది ఏలేరునది. ఈ నది నీరు సక్రమమైన పద్ధతులలో రైతులకు అందుబాటు కాని కారణాన యీ కాలెటన్‌షన్ తీర్మానముద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురావలయునని యీ నిర్ణయం తీసుకోవడం జరిగినది.

అధ్యక్షా, ఈ ఏలేరు జీవనదికాదు. వర్షాధారం వలన మాత్రమే ప్రవహించేది. దీని ఆయకట్టు 90 వేల ఎకరాలు మాత్రమే. ఇది పూర్వం—లేట్ మహారాజా, పిఠాపురం వారి అధ్వర్యంలో కంచిరామన్నపంతులు గారనే ఆయన చాలా కృషిచేసి, ఆ గ్రామాల యొక్క భూమి వ్యత్యాసాలను బట్టి, ఆయకట్టును బట్టి, రోజులవారీగా, గంటలవారీగా నిర్ణయం చేయడం జరిగినది.

ఇది యిలా జరుగుతూవుండగా, సోమవరం పంపింగ్ స్కీము అని ఒకటి యిచ్చారు. ఆ పంపింగు స్కీము ప్రకారము, అయిదు అడుగులపైన ప్రవహించే ఆ ఏటి నీరు —అయిదు అడుగులపైన వచ్చే నీరు మాత్రమే తీసుకొనుటకు నిర్ణయం. కాని,

ఆ పంపింగు స్కీము, ఆ సిస్టమ్ యొక్క కార్యక్రమం, ఆ నిర్ణయాలనుదాటి, అక్రమమైన పద్ధతులలో జరుగుతున్నవని యివన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకురావలయునని యీ తీర్మానము ఉద్దేశము. ఈ నదిలో నీరు తీనుకొనుటకు అధికారము కలిగినవారికి—వారు తీసుకున్నట్లయితే, ఎక్కడో వున్నటువంటివాడు, ఇంజన్‌లతోపట్టి, నీటిని దుర్వినియోగంచేసి, అక్రమ పద్ధతులలో తీసుకొనడం జరుగుతున్నది, దానిపై అజమాయిష్‌లేదు. ఇప్పుడు అనావృష్టికారణంగా, అనేక కష్టాలలోవున్న రైతాంగానికి సక్రమమైన పద్ధతులలో నీరు దొరకడం లేదు. కొత్తపంపింగు స్కీమ్సు కూడా కావాలని వారి యొక్క అప్లికేషన్స్, వారి కోరికలు కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలుస్తున్నది. కాబట్టి. యిది ఏదయినా - ఏలేరు రిజర్వాయరు లాంటి నిర్మాణం చేసినప్పుడు మాత్రమే చేయడానికి వీలవుతుందితప్ప మరొకటికాదు. ఇప్పుడువున్న పంపింగు స్కీమ్సు న్యాయనిర్వహణలో జరుగుతున్నవా, లేదా అనేది పరిశీలించాలని, తరువాత, ఒకరి వంతులో ఒకరు కాల్వలు తీసే పద్ధతులు ఎందుకు జరుగుతున్నవి ? ఈ అక్రమ పద్ధతులు ఎందుకు జరుగుతున్నవి ? అనేది అధికారులద్వారా పరిశీలింపజేసి, యీ కష్టకాలములో, నీళ్ళులేని యీ అనావృష్టి కాలములో, రైతులకు న్యాయమైన పద్ధతిలో నీళ్ళు యిప్పించవలసినదిగా తమద్వారా మంత్రిగారి దృష్టికి నేను తీసుకువస్తున్నాను.

There are no two opinions about the intimate political relationship between the Prime Minister of India and the Chief Minister of our State. How she has come to the rescue of the State on several occasions and periods of crisis when the Telengana agitation was at the highest peak is well known to all. You remember the crucial months of May, June and July in 1969. How anxious Smt. Indira Gandhi was over the situation would be guaged from the fact that she made an air-dash on the mid-night of 2nd June before she left for Afganisthan to know things for herself and if possible to save this bloodshed in this State. Such a lead now I understand she has taken by advising the Chief Minister that there is a change of heart on the part of the TPS and their leadership and therefore it is prudent and statesmanlike if by taking advantage of the change in the stand of the TPS he steps down. What greater significance can there be than the reported appeal of the Prime Minister that Mr. K. Brahmananda Reddy should unhesitatingly step down and hand over the reigns of office to a Telangana person and save the intergration of this State. They rightly claim today that they want Chief Ministership for 10 years. What is wrong in that ? I want to know. The Andhra leadership enjoyed the Chif Ministership for 15 years, right from its inception till today, and at this fag end if they ask for the leadership, is it selfishness, is it a crime, is it .to get some job to a politically unemployed leader ? Certainly not.

Therefore, I beg of Mr. K. Brahmananda Raddy, I beseech him, I implore him to raise to the occasion and to place his resignation in the hands of Smt. Indira Gandhi, so that she may make use of it in any manner she likes to save the integration of the State.

In this connection, I may be permitted to bring to your notice that in this world nothing is impossible. It is reported in the press that no less a person than the American President, Mr. Nixon, is going to Peking in quest of peace. You know how much they were opposed to Communism? The entire policy of the United States is directed towards containing Communism. What has happened to make them come together ? Now Mr. Nixon is trying in a statesmanlike manner to seek peace with them and see that there is peace and harmony in the South Eastern part of the world. Therefore, we have to take the example from them.

Not only that, Sir; very recently – day – before – yesterday – the Chief Minister said that he was invited by the Japanese Government and he went there. The Japanese House has recently set an example when there was an air-crash wherein 120 passengers perished. What happened ? Unlike our own Congress Ministers, the

Minister immediately took the responsibility upon himself, owned that he has done everything, apologised, prostrated, kneeled down and prayed to be excused and wanted to be relieved and has resigned. Not content with that, even the Air Marshal followed suit and when he had not removed his slippers, it was reported that the boss revolted against him and brought him down to his kneels. That is the history of the world. What is it we are doing? Are we to save integration or are we on some pretext or the other to stick on—

Mr. Deputy Speaker :— Please conclude.

Dr. T. V S. Chalapathi Rao :— Though humble I am, I happen to be a Group Leader. Yesterday, none of my Party members got an opportunity. Day before yesterday also, none of my Party members got an opportunity.

Why I am stressing so much on this is not that Mr. K. Brahmananda Reddy will comply or respond to my appeal. As a responsible member of this House, I want to do my job by appealing since it is very timely (Sri Ch. Rajeswara Rao: —He may respond.) : And I appeal to my colleagues from Andhra not to go down in history that Andhras are responsible for Separation simply because we want to strick on to the leadership of Mr. K. Brahmananda Reddy. I have nothing against him politically or otherwise. In fact, he has given me many opportunities when I was sitting on the other side, but in the larger interests of the State and above all in the larger interests of "growth" on which Mr. Vijaya Bhaskara Reddy has stressed—without growth there is no socialism and no economic justice—I would appeal to him to step down. I hope that all the other members of Andhra will certainly echo my appeal and see that normalcy is restored here, by restoring what I call "Political harmony", by conceding the very reasonable and natural and legitimate demands of the Telengana brothers that for the coming ten years they must lead the State. There is nothing wrong in that. Take the case of Maharashtra. Vidarbha was a minority region like our Telengana region in Andhra Pradesh. What has Maharashtra leadership done? A leader from Vidarbha was asked to lead the Maharashtra State, one of the biggest and the richest State in the Indian Union. There, two successful Chief Ministers have been from a minority region. Even politically-speaking, our party has supported the view that Telangana region should get a separate Pradesh Congress Committee and we had passed a resolution to this effect. It might be that it might not work in the interests of integration, but in the interests of growth, and social and economic justice on which Sri Vijayabhaskara Reddy is so much stressing, I beg of Sri Brhmaananda Reddy Garu to rise to the occasion and like a statesman hand over the reins of power to someone else

Now, Sir, coming to the budget, how is growth possible? Growth is possible, as I said, when there is political stability, planned finance etc. There are the indications to know whether growth is possible. We do not know whether the fourth plan is going to come and when. When Dr. Chenna Reddy was the Minister, he presented a paper on the fourth plan. They wanted Rs. 750/- crores for the entere forth Plan. Then only the backward regions could raise to the level of other areas. Everytime the Chief

Minister says we are going to have the fourth plan but it never comes. While presenting the budget in Feb. '70, on pages 13 and 14 of the Plan Outlay for 69-70, it had been said :

> "Taking these considerations and allowing for minor short-falls in different sectors, the revised plan outlay for 69-70 is expected to be around Rs. 94.62 crores......"

On page 14, it had been stated :

> "......It will be recalled that in the budget for 69-70, we had assumed central assistance of Rs. 67.87 crores. The central assistance so far promised...is only Rs. 45 crores..."

From Rs. 67 crores we had come down to Rs. 45 crores. How much we have realised out of this, it is very difficult to know : it is very cumber some. Believe me, Sir, I did a lot of home work. Only from the explanatory memorandum I could get something. In the Accounts Column for 1669-70 it comes to Rs. 18,81,76,000... It is very interesting.

నేను మనవిచేసేది ఏమంటే 12 వాల్యూమ్స్ యిస్తున్నారు దస్త్రాలక్రింద నేను 10 సంవత్సరాల నుంచి శాసనసభ్యుడను. I am not ashamed to confess. ఒకసారి కూడా యీ బడ్జెటును చూడడానికి అవకాశం లేదు.అందువల్ల Planning commission వారు Appleby ని appoint చేసారు. ఆ Appleby Planning commission తరపున వచ్చి యీ బడ్జెట్ సిస్టమ్‌ను విమర్శించి, దానిపైన బ్రాడ్ గైడ్ లైన్స్ యిచ్చారు. దానిప్రకారం చేయండని అన్ని బెంచస్‌లో కూర్చున్నవారు విజ్ఞప్తులు చేస్తే ఇట్ పెల్ ఆన్ డెఫ్ యియర్స్, విజయభాస్కరరెడ్డిగారు 70 వ సంవత్సరంలో తప్పకుండా చూస్తామన్నారు. నేను రమేషన్‌గారికి ఉత్తరం వ్రాసాను. వ్రాస్తే యీ ఏడాది non-Plan volume యిచ్చాము. Next year నుంచి improve చేస్తామన్నారు. ఈ బడ్జెట్‌లో '69—'70 ప్లాన్‌కు 94.62 కోట్లు మొత్తం అవుతుంది. ఇందులో సెంట్రల్ కంట్రిబ్యూషన్ మొదట 66 కోట్ల 87 లక్షలు. తరువాత 47 కోట్లకు దిగింది అన్నారు. Actual గా ఎంత అని అకౌంట్స్ చూస్తే 18 కోట్ల 81 లక్షల 96 వేలు. దాని తరువాత ఎక్స్‌ప్లనేటరీ మెమోరాండమ్‌లో అనేక అకౌంట్స్ ఉన్నాయి. వాల్యూమ్ II లో చూస్తే అక్చుయల్‌గా 12 కోట్లు ఉంది. ఇంకోచోట సెంట్రల్ యెయిడ్ చూస్తే నాన్-ప్లాన్ అండ్ ప్లాన్ బ్లాంక్స్ ఉన్నాయి. అందువల్ల యిప్పుడే గ్యాలరీలో కూర్చున్న ఫైనాన్స్ ఆఫీసర్స్‌ను యీ కన్‌ఫ్యూషన్ ఏమిటి అంటే యిందులో కాదండి వాల్యూమ్ IV లో ఉన్నది అని దానిని తీశారు. ఇన్ని వాల్యూమ్సు చూడడానికి సామాన్య శాసనసభ్యునికి ఎలా సాధ్యం. ఈ ప్రభుత్వం బడ్జెట్ ఏమిటో అర్థం చేసుకొని మీరు కావాలంటున్న గ్రోత్‌ని శాసనసభ్యులుగా మేము కూడా పరిశీలించి మాకు ఏదయినా దేవుడు ఆలోచన యిస్తే ఆ ఆలోచన చెప్పి యీ స్టేట్‌ను అభివృద్ధిచేసి వారు కాంక్షిస్తున్న బలహీన వర్గాలకు సేవచేదామని మాకు కూడా ఉంది. ఈ బలహీనవర్గాల విషయం నేషనల్ ప్రాబ్లెమ్ కాబట్టి అందరికీ సంబంధం ఉంటుంది. కాంగ్రెసువారు కాదు. Every citizen of the country has got an obligation to the under-privileged people. మేము కూడా చేద్దామని చూస్తున్నాము. ఈ బడ్జెట్‌లో యిటువంటి రిఫార్మ్ ఏమికూడా లేదు.

Mr. Deputy Speaker :—You suggest any study commities.

డా. టి. వి. యస్. చలపతిరావు :—అది వేస్తే చాలా మంచిదే. కానీ అలా చెయ్యరు కదా? మేము ఏమి చెప్పినా వారు చెయ్యరు. వెనుక తెలుగులో ఒక సామెత ఉంది. ఒక భర్తా, భార్యా ఉన్నారు. ఆ భార్యకు ఏమి అలవాటంటే భర్త ఏమి చెయ్యమంటే అది చేసేది కాదట. అది కనిపెట్టిన భర్త ఏరోజు పప్పు తినాలంటే ఆరోజు సుబ్బమ్మగారూ యీరోజు నాకు కడుపు నొప్పిగా ఉంది. పప్పుమాత్రం చెయ్యొద్దు అనే వాడట. అపుడు ఆవిడ తప్పకుండా పప్పు వండేది. అందుచేత ఏది అక్కరలేదో అది వారు వింటారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— మీ అనుభవం అంతా మా అనుభవం అంటే ఎట్లాగ?

డా. టి. వి. యస్. చలపతిరావు :—మా అనుభవం ఏమిటో కనబడుతూనేవుంది. Accounts I cloumn Revenue page 18. Accounts for 1969—70 Revised estimate 1970—'71. Budget Estimate 1971—'72 యిలా ఉంది. నేను చేసిన సింపిల్ సజెషన్ ఉంది. అకౌంట్స్ 1969—70 అన్న కాలమ్‌ని లెఫ్ట్ హాండ్ సైడ్‌న ఆ రివైజ్డ్ బడ్జెట్ అంతా కనుక వేస్తే సపోస్ 45 కోట్లు వారు రివైజ్డ్ బడ్జెట్‌లో సెంట్రల్ అసిస్టెన్స్ చూపించారంటే యిది వస్తుందని - రెండూ కాంపారిజన్‌గా చూసుకుంటే గాని తెలియదు. 3 వ వాల్యూమ్ చూసాను. వాల్యూమ్ 8 లో చూడమన్నారు. 18 కోట్లు అని ఉంది. పేజి 122 వాల్యూమ్ 2 లో 12 కోట్లు ఉంది. ఏమంటే 45 కోట్లు అన్నారు 12 కోట్లే వచ్చింది. ఏమి చేస్తున్నారు మన గవర్నమెంటు అంటే రిజర్వు బ్యాంక్ మీద ఓవర్ డ్రాఫ్టు అంటున్నారు. ఆ ఓవర్ డ్రాఫ్టులో ప్లాన్ ఖర్చు ఎంత, నాన్-ప్లాన్ ఖర్చు ఎంత అందులో చెప్పరు. దీని విషయంలో ఒక షార్టు నోటీసు క్వొశ్చన్ యిచ్చాను. ఈ ఓవర్ డ్రాఫ్ట్‌లో నాన్-ప్లాన్ క్రింద ఎంత, ప్లాన్ క్రింద ఎంత ఖర్చు అనేది మాకు తెలియాలి. ఇదంతా గ్రోపింగ్ ఇన్ ది డార్క్ గాని మాబోటి శాసనసభ్యుడు దీనికి ఈ బలహీనవర్గాల గురించి కోటయ్యగారు చెప్పారు. ఈ బలహీనవర్గాలు భజన చేస్తున్నారు. ఇలా చేసేటప్పుడు యీ బలహీనవర్గాలమీద గవర్నరుగారికి ఓపెన్ థ్యాంక్స్ మోషన్ మూవ్ చెయ్యమన్నారు బ్రహ్మానందరెడ్డిగారు. 1967 మార్చి 23 వ తేదీన నేను అలా చేసాను. తరువాత డైరెక్టుగా హరిజనవాడలకు ఓటర్స్‌ను కలుసుకోవడానికి వెళ్ళాము, వాళ్ళు అంతా కాంగ్రెసును సపోర్టుచేస్తారు, చెట్టుమీద పక్షికయినా ఆధారం ఉంటుంది కాని మాకేమీ ఆధారం లేదు. మాకేమైనా చేయండి. కాంగ్రెసువారికి ఓట్లు వేస్తాము అని చెప్పారు. గాంధీగారి సెంటనరీ సెలబ్రేషన్స్ వస్తున్నాయి, మాకేదైనా చేయండి అంటే బ్రహ్మానందరెడ్డిగారు 30 లక్షలు ప్రొవైడ్ చేసారు. అందులో అర్బన్ ఏరియాస్‌కు మునిసిపాలిటీస్‌కు ఏమీ యివ్వలేదు. తరువాత నెక్స్టు యియర్ ఏమి లేదు. గాంధీగారి సెంటనరీ యియర్‌లో వారి పేరుతో వారి తెన్‌మెంట్స్ అని పేరుపెట్టండి, వారి పేరున హరిజనవాడలు మచ్చుకు ఒకటి అయినా కట్టండి. దానికి ఒకకోటి రూపాయలు ప్రొవైడ్ చేయండి అంటే దానికి జవాబు లేదు. పార్టీకి వ్రాసినా సమాధానం లేదు. అపోసిషన్‌లోకి వచ్చినతరువాత ఫిబ్రవరిలో తీర్మానం ఇచ్చాను. జూలై 25 తేదీన వచ్చింది. "......to constitute a separate Housing Board and to borrow to the tune of Rs. 24 crores either from the Life Insurance Corporation or nationalised banks for the benefit of constructing house for the

Horijans and other backward classes......" As misfortune would have it, it had not reached. అందుచేతనే నేను మనవిచేసేది యింత అగిటేషన్ చేస్తున్నా వాళ్ళు యిప్పుడు చూపిస్తున్న దయలో సగం దయ 1967 నుంచి చూపించి ఉంటే బలహీనవర్గాల బలహీనత పోయేది. అట్లా కాకుండా యీరోజు మంచం పట్టీపట్టని అస్బెస్టాస్ షెడ్‌ను వేసి హరిజనులకు యిచ్చారు. మేము విచారపడేది ఒక్కటే. మంత్రుల పేరు పెట్టుకుంటే పెట్టుకోవచ్చును భాస్కరపురమని, బ్రహ్మానందపురం అనీ. ఆయన పేరుతో కొత్తగా హరిజనవాడ కట్టారు. ఎంత విచారము? సాధు సుబ్రమణ్యం గారు చెప్పుతారు వినండి. అందుచేత, వాళ్ళ ఎకనామిక్ కండీషన్సు ఇంప్రూవ్ కావాలంటే, హరిజనులు, గిరిజనులు, ఇతర బ్యాక్‌వర్డు పీపుల్ ఇంప్రూవ్ కావాలంటే. Means of production which could generat ewealth must be entrusted to them - బంజరు భూములు ఇచ్చారు, సెంటు కుంట. మొన్న రామిరెడ్డిగారు—దుగ్గిరాల శాసనసభ్యుడు, మాట్లాడుతూ, 30 ఎకరాల రైతుకు పిల్లలకు చదువు చెప్పించే టటువంటి ఇన్‌కం లేదన్నారు. వాళ్ళకు సెంటు, కుంట బంజరు భూములు ఇస్తే, వాళ్ళకు అప్పులు లాండ్ మార్టుగేజ్ బ్యాంకులు కూడ ఇవ్వడంలేదు. మరి వానితో వారి ఆర్థిక పరిస్థితి ఎట్లా అభివృద్ధి అవుతుంది? వాళ్ళ ఆర్థిక పరిస్థితి బాగుచేసేటట్లు చేస్తే, మనము కట్టుకొన్నట్లే వాళ్ళు కూడ ఇళ్ళు కట్టుకొంటారు. మనకేమో మేడలు, వాళ్ళకేమో రేకుల షెడ్సు. అందుకని నిన్న నేను ఒక తీర్మానము ఇచ్చాను. అది నాన్-అఫిషియల్ బ్యాలెట్‌లో వచ్చింది. కాని దురదృష్టవశాత్తు, స్పీకరుగారు ఈ బడ్జెట్‌మీద ఎక్కువ అవకాశము కలిగించాలని అది నెక్‌స్టు ప్రైవేటుకు వేయమంటే మేమంతా ఒప్పుకొన్నాము. ఆ తీర్మానము చదువుతాను This Assembly resolves to request the State Government to initiate necessary steps to allot the operation of bus routes to Harijans and other economically backward classes in preference to others in order to improve their social and economic conditions. అసలు ఇనుపపెట్టె తాళముచెవి మన చేతిలో పెట్టుకొని ఈవేళ కోటి రూపాయలు వేశాము అంటే, 70 వేల ఇళ్ళు కట్టిస్తున్నారు. గ్రామాలు ఎన్ని ఉన్నాయంటే 29 వేలు ఉన్నాయి. 29 వేలకు 70 వేలు అంటే ఊరికి 1, 2 కంటే ఎక్కువ రావడం లేదు. కాకాని వెంకటరత్నంగారు ఇచ్చే గేదెల సొసైటీలు 250. 21 జిల్లాలకు 250 సొసైటీలు అంటే జిల్లాకు ఎన్ని అవుతాయో చూడండి. పోనీ మనము సీలింగ్సు బిల్లు పెట్టాము; అర్బన్ సీలింగు పెడుతున్నాము. ఈ సీలింగు పెట్టడమువల్ల, ఆ సీలింగు యాక్టు ప్రకారము 50 వేల ఎకరాలే వచ్చింది. అనేకసార్లు చెప్పాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇంత పెద్ద తెలివిగలవారు ఈమాదిరిగా మాట్లాడతారని అనుకోలేదు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :—మాకు తెలివి ఉంటే మీరు అసలు ఆ మాట అనరు. తెలివిలేదు గనుకనే మీచేత ఆ సర్టిఫికెట్టు పొందుతున్నాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీకు తెలివితేటలు ఎక్కువ కాబట్టి మీ సలహాలు కూడ వినము.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :—మీరు వినకపోతే మాకేమీ బాధలేదు. ప్రజలు చూస్తారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఇళ్ళు కట్టిస్తూఉంటే మీ అభిప్రాయము దేశము మొత్తము అందరికి ఒకే సంవత్సరము కట్టించగలనా? కట్టించిన దానికి సంతోషమా లేక పోతే కాంగ్రెసు వారికి ఏమైనా పేరు వస్తుందని విచారమా?

డా. టి.వి.ఎస్. చలపతిరావు:–అయ్యో, మాకు అది లేదు, ఇది లేదు. దేశము నగ్సలైట్సు పాలవుతుందని విచారము. అదిపోతుంది. ఇదుపోతుంది. రెండూ పోతాయి, నేను కళావెంకటరావుగారు ఉన్నప్పుడే నేను చెప్పే వాడిని—అయ్యా మీతాడు, మాతాడు, ఒకరి హయాములో తెంచుతారు కమ్యూనిస్టులు అని చెప్పి. నిన్న కూడ తమరు అన్నారు— రేపిడ్ ఎకనామిక్ గ్రోత్ లేకపోతే, వుయ్ విల్ బి ఎన్‌గల్ఫ్‌డ్ అని తమరే అన్నారు. ఆ ఎన్‌గల్ఫింగును సేవ్ చేయడానికి ఈ నత్తనడక ఏమి పనికి వస్తుంది? హోమియో వైద్యములో సిసా మాత్రలు మింగినా కూడ మనిషి చావడు, రోగము నయంకాదు. అట్లాగే సీలింగు లాండు మీద పెట్టితే 50 వేల ఎకరాల కంటే ఎక్కువ సర్‌ప్లస్ లేదని; మొన్న నవంబరులో ఇంకొక సీలింగు బిల్లులో కన్సిషన్సు అన్నీ విత్‌డ్రా చేశారు. మనము సీలింగు బిల్లు పెట్టింది 1960లో. పదేళ్ళ తరువాత 50 వేల ఎకరాల సర్‌ప్లస్ కను కొన్నాము అంటే, 50 వేల ఎకరాలు 12 జిల్లాలకు అయినప్పుడు, మా క్రిష్ణా జిల్లాకు 25 ఎకరాలు వచ్చింది. పోని మొన్న కన్సెషన్సు అన్నీ విత్‌డ్రా చేస్తే ఎంత వస్తుందంటే 50 వేలు. 2×50 వేలకు కాంపెన్సేషన్ ఇవ్వడానికి డబ్బులేదు; కనుక ఎప్పుడు తీర్చబోతున్నాము ఈ ఎకనామిక్ ప్రాబ్లమ్స్, ఎప్పుడు చేయబోతున్నాం ఈ సోషియల్ అండ్ ఎకనామిక్ జస్టిస్? అందుకని నేను చెప్పేది, అంటే చలపతిరావు చెప్పాడని బాధ పడకండి. మీరు బస్సు రూట్సు 10 యేళ్ళనుంచి అనుభవించిన వాళ్ళందరికి ఇవ్వండి. ఒక్కొక్క జిల్లాకు ఉన్నటువంటి నాయకులు పేరిట వాళ్ళకు ఇవ్వండి. వారు 10,15 యేళ్ళనుంచి అనుభవిస్తున్నారు. అవి తీసుకువెళ్ళి హరిజనులకు ఇవ్వండి. లేకపోతె ఆర్. టి. సి. ఓనర్‌షిప్ అంతా మీరే ఉంచుకొని ఒక్కొక్క రూటు లీజుకు ఒక్కొక్క హరిజనుడికి ఇవ్వండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఆ బస్సు రూటు ఇస్తే, ఆ పెట్టుబడి మీరు ఇస్తూ ఉంటారా?

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— పెట్టుబడి మీరు పెట్టారు కదండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— కొన్నికొన్ని వాటాలు కుదుర్చుకొని ఇస్తారేమో।

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— ఆ పని చేస్తున్నది మీరు. జూబిలీ హాలులో ఈ నేషనల్ బ్యాంకు వారితో మీటింగు పెట్టారు. అప్పుడు ఇండస్ట్రియల్ డెవలప్మెంటు బ్యాంకు రేప్రజింటేటివ్, ఒక యంగ్ మాన్, ఆయన చెప్పారు—మేము అక్కడికి వచ్చి మూడు నెలలయింది, వచ్చి కూర్చున్నాము. మూడు కోట్లు రూపాయలు ఆర్. టి. సి. కి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. మూడు కోట్లు రూపాయలు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము, తీసుకోవడం లేదన్నారు. అప్పుడు ముఖ్యమంత్రి గారే ఆశ్చర్యపోయారు. వారి దగ్గరకు వెళ్ళి 3 కోట్లు తీసుకురాండి. తీసుకువచ్చి అవన్ని లీజుకు ఇవ్వండి. ఇంతకుపూర్వము లేనటువంటివాటికి బస్సు రూట్సు వేసి హరిజనులకు ఇచ్చి నట్లయితే, వారెంతో బాగుపడతారు. ఈ హస్టల్స్ ఈ స్కూల్సు, ఈ గ్రాంట్సు, వీటన్నికంటే ఇది రైట్ రాయల్ రోడ్డు. వాళ్ళ పరిస్థితి ఎకనామిక్‌గా బాగవుతుంది. ఇంకొక విషయం

చెప్పి నేను సెలవు తీసుకొంటాను. మా బెజవాడ దగ్గర యనమలకుదురు ఉన్నది. వారికి పట్టాలు ఇచ్చి, మరల వాటిని డిస్పొజెస్ చేసి వారిన వెళ్ళగొట్టారు. దానికి వారు నోటీసు కూడ ఇచ్చారు, తాశిల్దారుకు, బ్రహ్మానందరెడ్డిగారికి కాపి కూడ ఇచ్చారు. వాళ్ళేమో అక్కడ నుంచి వెళ్ళిపోతున్నారు. ఒక చంపేమో హరిజనులకు ఇళ్ళ స్థలాలు అంటున్నారు, ఒక చంపేమో ఇళ్ళు వేసుకునే వాళ్ళను వెళ్ళిపొమ్మంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఇది చాలా సార్లు చెప్పారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— చెప్పితే ఏమి ప్రయోజనము? వినడంలేదుకదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మీ సలహాలలో ఎంత సదుద్దేశము ఉన్నదో, ఎంత దురుద్దేశము ఉన్నదో, నాటకధారులలో, సూత్రధారులలో మీరు ఒకరో కాదో మాకు అన్నీ విషయాలు తెలుసు. మీ సలహా వినే దుస్థితి మాకు రాలేదు.

డా. టి. వి. ఏస్. చలపతిరావు:— పచ్చకామర్లు వారికి అంతా పచ్చగానే కన్పడు తుంది. వారు ఆడేది నాటకము కాబట్టి, ఇతరులను కూడ నాటకము అంటున్నారు. మా సలహా వినక్కరలేదు. సలహాలు చెప్పడం నా ధర్మము గనుక చెప్పుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మీరు రోజు చెప్పినా ఏమి ఆక్షేపణ లేదు.

Dr. T. V. S. Chalapathi Rao :—I feel I am a fortunate man to-day to receive a compliment from no less a person than the Chief Minister. I will treasure it. I appeal to him to resign his leader-ship to save integration. ఇందిరా గాంధీ చెప్పితేనే లెక్కచేయకపోతే నేను చెప్పితే లెక్కచేస్తారా?

మిస్టర్ స్పీకర్:— ఆ విషయం గురించి మాట్లాడడం బాగలేదు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— వారు చాలా గొప్పవారు కదా, మరి ఎంతో ఉదారంగా ఒక శాసనసభ్యుడు చెప్పినదానిని వారు విశాల దృష్టితో వినాలండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— నేను విశాల దృష్టితో వింటున్నాను కాని వారుసంకు చిత దృష్టితో చెప్పుతున్నారేమోనని బాధపడుతున్నాను.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— సంకుచితంగానే కన్పడుతుంది. ఎన్.జి.ఓస్. విషయంలో చూడండి. మొట్టమొదట డబ్బులేదన్నారు. కావలసిన అల్లరులన్నీ జరిగాయి. ఎగ్జా మినేషన్సు పోస్టుపోన్ అయినాయి. ఈ వేళవరకు అడ్మిషన్సు లేవు. 56 రోజులు పేరలైజ్ అయిపోయింది గవర్నమెంటు అడ్మినిస్ట్రేషన్. మరి అప్పుడు లేని డబ్బు ఇప్పుడు ఎట్లా వచ్చింది. టైంలీ డిసిషన్ లేదేమని నామనవి. అంతేగాని బ్రహ్మానందరెడ్డిగారికి తెలివి లేదనికాదు. Justice delayed is justice denied. Timely action would have saved the situation.

మిస్టర్ స్పీకర్:— సరే మీ గొప్పతనాన్ని గురించి, వారి గొప్పతానాన్ని గురించి ప్రజలు ఉన్నారు డిసైడ్ చేయడానికి.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— మరి నాదేమో సంకుచిత దృష్టి, వారిదేమో విశాల దృష్టి. పరనింద, ఆత్మస్తుతి మంచిదికాదు.

శ్రీ జి. వెంకటరెడ్డి:— అధ్యక్షా, ప్రజానీకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముయొక్క అభివృద్ధి కార్యక్రమాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముయొక్క ఎకనామిక్ పాలసీ అనండి, ఇండస్ట్రియల్ పాలసీ అనండి, లేబర్ పాలసీ అనండిఏడ్యుకేషనల్ పాలసీ అనండి, సమ గ్రంగా ప్రజానీకానికిఅర్ధం అయ్యేదానికి బడ్జెటు ప్రసంగము చేసినందుకు వారిని నేనుహృదయ

పూర్వకముగా అభినందిస్తున్నాను.సరే, మామూలుగా అలవాటు అయిపోయింది. చలపతిరావు గారుఈనాడే కాదు, ఎప్పటినుంచో చెప్పుతూనే ఉన్నారు.ఆవిధంగా ఆ పార్టీ ఆలోచించబట్టే, పర్సనల్ రాజకీయాలు ఉండబట్టె ఆ పార్టీ పతనము చెందిందని నేను మనవిచేయవలసిన అవసరం ఉన్నది.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— అది చాలా తప్పు.

శ్రీ జి. వెంకటరెడ్డి:— అది నా అభిప్రాయమండి. మీ పార్టీ పర్సనల్ పాలిటిక్సు ఇన్‌వాల్వ్ చేయబట్టె, ఈనాడు అది పతనానికి కారణమైందని నేను చెప్పుతున్నాను. అంతకంటె ఏమీలేదు.

Dr. T. V. S. Chalapathi Rao :— I owe a personal explanation to Mr. Brahmnanda Reddy. I have nothing but respect for Mr. Brahmananda Reddy. It is a party stand. That is what I repeat on that issue. What happened in the recent elections? You have got 10 seats. వారు పర్సనల్ అన్నారు గనుక మనవిచేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :— దేశంయొక్క సమగ్రతను రక్షించటంలో, దేశ సమస్యలను పరిష్కరించటంలో వ్యక్తిగతమైన రాజకీయాలు ప్రవేశపెట్టి యీనాడు ఆ పార్టి దెబ్బతిన్నదని మనవిచేస్తున్నాను, మూడు సంవత్సరాలనుంచి చలపతిరావుగారు చెబుతున్నారు. బ్రహ్మానందరెడ్డిగారు దిగిపోతే ఆంధ్రప్రదేశ్ సమగ్రత నిలుస్తుందని అంటున్నారు. Let me express my opinion. I can say one thing - no sane man will say that if one particular individual steps down from the office of Chief Minister the integrity of the State will be ensured Definitely no sane man will think along such lines. మనమందరం మనరాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గురించి కూలంకషంగా ఆలోచించవలసిఉంది. మనరాష్ట్రప్రభుత్వం 500 కోట్ల రు. లు భారత ప్రభుత్వానికి బాకీ ఉంది. పబ్లిక్‌డెట్ 700 కోట్లు ఉంది. మొత్తం డెట్ 1200 కోట్లు రు. లు ఎక్యుమలేట్ అయింది. ప్రతి సంవత్సరం సెంట్రల్ గవర్నమెంట్‌కు లోన్స్‌కు వడ్డీక్రింద 50 కోట్లు మనకు వచ్చే ఆదాయంలో కట్టవలసివస్తున్నది. మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వంలోన్స్, పబ్లిక్ డెట్ సెంట్రల్ గవర్నమెంట్‌తో ఎడ్‌జస్ట్ చేసి ఏదో ఒక రకంగా సమస్య పరిష్కారణ చేసుకోకపోతే మన రాష్ట్ర అర్థికపరిస్థితులు బాగుపడవు అని నా అభిప్రాయం. మన రాజ్యాంగం ప్రకారం చూస్తే రాష్ట్రమునకు ఆర్థిక రిసోర్సెస్ లిమిటెడ్ రిసోర్సెస్ ఉన్నవి. మన రాష్ట్రానికి 300 కోట్లు ఆదాయం వస్తున్నదంటే—అందులో సేల్సుటాక్స్, మోటార్ వెహికల్‌టాక్స్, ప్రొహిబిషన్ తీసివేశాము కాబట్టి ఎక్సైజ్ డ్యూటీ సెంట్రల్ గవర్నమెంట్ గ్రాంట్స్ 50 కోట్లు ఉన్నవి, మనకు రిసోర్సెస్ లిమిటెడ్‌గా ఉన్నవి. సెంట్రల్ గవర్నమెంట్‌కు పవర్స్ ఎక్కువ ఉన్నవి. మన కాన్‌స్టిట్యూషన్ ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పైనాన్సె కమీషన్‌ను వేయటానికి పవర్ ఉంది. వారు ప్రతి సంవత్సరం రెవ్యూచేసి సెంట్రల్ పైనాన్సెస్ రిలేషన్ రిఎలొకేట్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. విద్యావిధానంలో కొత్తమార్పులు తీసుకువచ్చి పెట్టాము. But I appreciate the Government taking a step of abolishing the examinations but not the stand to introduce Telugu immediately on the spot in the Degree Colleges. The reason is that I have seen in the Press also that the Vice-Chancellors expressed

the doubt whether we are going to compete in the highest examinations. Are we going to compete in the examinations for the I. A. S? Whether there is a provision that the Central Service Commission will conduct the highest examinations in all the regional languages ? Is the Central Government prepared to do it ? We can train our own people here in Telugu, in that case. మేము ఛాయస్ ఇచ్చాము, ఎవరు ఏ మీడియమ్‌లో చదువుకోవలసి వస్తే ఆ మీడియమ్‌లో చదువుకోవచ్చునుఅని: ముఖ్య మంత్రిగారు, ఎడ్యుకేషన్ మంత్రిగారు చెబుతున్నారు. కాని అది జరగటంలేదు. ఈ నాడు గుంటూరు, ఒంగోలు జిల్లాలకు సంబంధించి ఒక్క ఎ. సి. కాలేజీలోనే ఇంగ్లీషు మీడియమ్ ఉంది. బి. ఎస్సి. కోర్సు ఇంగ్లీషు మీడియమ్‌లో చదువుకోవాలంటే ఆ జిల్లాలలో 11, 12 కాలేజీలు ఉంటే—ఒంగోలునుంచి, మార్కాపురంనుంచి, కర్నూలునుంచి కుర్రవాళ్ళందరు ఎ. సి. కాలేజీలో ఎడ్మిషన్స్ కావాలంటే ఏ పరిస్థితిలో వారికి ఎడ్మిషన్స్ దొరుకుతాయో మనం అర్థంచేసుకోవాలి. ప్రతి కాలేజీలో ఇగ్లీషుమీడియమ్ చదుకోటానికి అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను.

Sri K. Brahmananda Reddy :— There seems to be some mis-apprehension with regard to this. ఇంగ్లీషు చదువుకోటానికి ఆల్‌టర్‌నేటీవ్ మీడియమ్‌గా అవకాశంఉంది. ప్రతి కాలేజీలో నెససరీ నెంబరు స్టూడెంట్స్ దొరకరు కాబట్టి ప్రతి కాలేజీలో ఇంగ్లీషు మీడియమ్ ఉండటం సాధ్యం కాదు. స్టూడెంట్స్ సంఖ్యను బట్టి ప్రతి ఏరియాకు అక్కడ ఉన్నటువంటి స్టూడెంట్స్‌కు అవకాశం వచ్చేటట్లు చూస్తారు. ఇది యూనివర్శిటీకే మేము చెప్పటం జరిగింది. ప్రభుత్వం వారు చెప్పారు, వీరుచెప్పారు ఇష్టం వచ్చినట్లు పెట్టారు అనే మాటలేకుండా యూనివర్శిటీవారు అక్కడ ఉన్న స్టూడెంట్స్ పాపులేషన్ చూసి, ఇంగ్లీషులో చదువుకోవాలని కుతూహలం చూపించేవారి సంఖ్యచూసి ప్రతి ఏరియాలో యీ ఇంగ్లీషు మీడియమ్ సెంటర్స్ పెట్టాలని చెప్పాము. ఆల్ ఇండియా ఎగ్జామినేషన్ ఇంటర్‌నేషనల్‌గా ఇంగ్లీషు ఉండదు అనే భావం మీ స్పీచ్‌లో ఏదైతే ధ్వనిస్తున్నదో అది పొరపాటు అని మనవిచేస్తున్నాను.

శ్రీమతి టి.యస్. అనసూయమ్మ:-ఇపుడు ప్రైవేటు కాలేజీలలో ఇంగ్లీషు మీడియమ్ పెట్టాలంటే గవర్నమెంట్ నుంచి ఏమీ సహాయం దొరకదు, స్వంతడబ్బుతో పెట్టుకోవాలని అన్నారు. అది ప్రయివేటు కాలేజీలకు చాలాకష్టంకదా. ఇంగ్లీషు మీడియమ్‌లో చదువుకోవాలనే స్టూడెంట్స్ సంఖ్య చాలా ఎక్కువగాఉంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ప్రయివేటు కాలేజీలకు ఇదివరకు ఏదైతే సహాయం చేస్తున్నామో అదే చేస్తాము, ఆంతమేరకు చేస్తాము. స్టాటస్టిక్స్ చూస్తే హెచ్చునెంబరు-తెలుగు మీడియమ్ కేపోతున్నారు.

శ్రీమతి టి.యస్. అనసూయమ్మ:-ప్రయివేట్ కాలేజీవారు ఇంగ్లీషుసెక్షన్, తెలుగు సెక్షన్ పెట్టాలి. రెండుసెక్షన్స్‌కు ఇపుడు ఇస్తున్న డబ్బు ఇస్తామంటే ఎట్లా సరిపోతుంది ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇంగ్లీషు మీడియమ్ కావాలనేవారికి ఇన్ని మార్కులు రావాలని ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— 40 పర్సెంటు వస్తే ఎలిజిబుల్.

Sri G. Sivaiah :— We have all agreed to have the medium of instruction in Telugu. But one difficulty is there. In the border

areas many students who are residing in Andhra Pradesh are studying Tamil as their medium. Because it has been switched over to Telugu, they are not able to learn The number of students are very few. Is it possible for the Government to have English medium wherby Tamil students can have it who do not have any other choice.

Sri G. Venkata Reddy :— Industries, Agriculture and whatever it may be from 1964 onwards it has gone into tremendous strides in the State in establishing a number of facto ies I congratulate the Governnent for that పార్లమెంట్ ఎలక్షన్స్ జరిగిపోయాయి. ఈ దేశంలో చైతన్యం కావాలని నవసమాజం సృష్టించాలని-ఏ ఒకటి రెండో తప్ప-అన్ని పార్టీలు చెప్పాయి. దానికి అనుగుణ్యంగా రూలింగ్ కాంగ్రెస్ కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్ చేయటం జరిగింది. ఆర్టికిల్ 19, ఆర్టికిల్ 13, ఆర్టికిల్ 31, ఆర్టికిల్ 368 అమెండ్ చేసినారు. ఈ ఆర్టికిల్స్ అమెండ్ చేసినంతమాత్రమున యీ సమస్యలు పరిష్కరించబడతాయని అనుకొంటే నేను కన్‌విన్స్ కావడంలేదు. ఆ ఆర్టికిల్స్ అమెండ్‌చేసిన తర్వాత తద్వారా ప్రజాహితానికి సౌకర్యాలు ఉపాధికలిగే విధంగా చట్టాలు తీసుకురావాలి. ఆ చట్టాలు కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం ఏమి తీసుకువస్తున్నవి? కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌చేసినాము? జనరల్ ఇన్సూరెన్స్ నేషనలైజ్ చేసినాము, ప్రీవీపర్సెస్ రద్దు త్వరలో చేయబోతున్నాము. ఎలక్షన్స్‌లో ప్రజలకు చెప్పిన మాటలు రూలింగ్ కాంగ్రెస్ అమలు పరుస్తున్నది అనే విశ్వాసం ప్రజలలో ఉన్నది. They have already introduced the Bill also. Without detriment to the interests of nybody let refoms be taken under the amendment to the Article. వీకర్‌సెక్షన్స్‌కు సంబంధించి మనవిచేస్తున్నాను. బాక్‌వర్డు క్లాసెస్‌కు-హరిజనులకు హరిజన క్రిష్టియన్స్‌కు 100 స్థలాలు ఇస్తే అందులో 12 ఎవీకాస్టు ఎకనమికల్లి బాక్‌వర్డు క్లాస్‌కు ఇవ్వటానికి ప్రొవిజన్ ఉంది. ఇప్పుడు ఆ ఫెసిలిటీని బాక్‌వర్డు క్లాసెస్‌కు ఎక్‌స్టెండ్ చేయాలని ఆ పద్ధతితో ఆ ప్రొవిజన్‌ను యింక్రీజ్‌చేసి 25 పర్సంట్ చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి యున్నది. We are proud for one thing. After cyclone, Guntur is responsible for starting this colonisation We have to congratulate the Collectors in this respect and the enthusiasm of the public also for construction of the colony. చాల బ్రహ్మాండంగా ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందనే విశ్వాసం వీకర్ సెక్షన్స్‌లో వచ్చినది. ఇది మరచిపోతే మనం ధర్మంచేసినవాళ్ళు కాము. ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే వాటిని తప్పించడానికి ప్రయత్నంచేయాలి. కాలనైజేషన్ ప్రోగ్రామ్ ఆంధ్రదేశం మొత్తంమీద వీకర్‌సెక్షన్స్ యిన్‌క్లూడింగ్ బాక్‌వర్డు క్లాసెస్, రజకులు, కుమ్మరి, మంగలి వీళ్ళే పల్లెలలో కనపడేవారు, వీళ్ళకు హరిజనులకు. అగ్రికల్చర్‌లేబర్ చేసుకునేవాళ్ళు వీళ్ళే, కుండలు తయారుచేసి వృత్తి తయారుచేసేవారు ఎవరు లేరు. చెప్పులు కుడితే కొనేవాడు లేడు. గుడ్డలునేస్తే కొనేవాడు లేడు. అందువల్ల రూరల్ సెక్టార్‌లో అగ్రికల్చర్ లేబర్‌గా తయారైనారు. There should be no difference between the benefits that we are giving to the backward harijans and Harijan Christians. Let them extend the benefit. We have to congratulate the Government for extending the benefits. Further they have provided only Rs. 18 lakhs for the house-sites of backward classes. I am of the firm opinion, and I am for taxes. But on whom should the cannons of taxes be there? On big people who

have capacity to pay? Whether the State Government is in a position to impose taxes on the persons who have got the capacity to pay. Progressive taxation is necessary. I have repeated this a number of times The State Government should take steps to introduce a progressive legislation-surcharge on Rs 100 or 200. It was originally introduced when Andhra Government was there We have to congratulate the Government because they are going in a progressive way on Agricultural Ceilings Bill. In all these aspects, I can say that this Budget speech which is presented, is definitely a land-mark in the budgets presented so far in the Assembly and it will ameliorate the weaker-sections and small farmers and all the people of the State Thank you very much.

శ్రీ ఉప్పల మల్సూరు:—అధ్యక్షా, ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, వారు చేసిన ఈ ఉపన్యాసం వాస్తవ పరిస్థితులకు ఈ ఉపన్యాసంలో చెప్పిన విషయాలకు ఎలాంటి సంబంధంలేకుండా ఉన్నది. ఈ బడ్జెట్‌లో ఉన్నటువంటి అనేక పద్దులు ఆయా శాఖలలో జరుగుతున్నటువంటి తీరుతెన్నులను చూసినప్పుడు ఈ బడ్జెట్‌ను సమర్థించే విధానం మాకు ఏ రూపంలో చూసినా కనబడడంలేదు. కాబట్టి దానిని సంపూర్ణంగా వ్యతిరేకించవలసిన అవసరం ఎంతైనా యున్నది. గ్రామాలలో వెనకబడిన కులాలవారికి ప్రభుత్వంవారు పనులు నెరవేరుస్తున్న తీరుచూస్తే అర్థం అవుతుంది. ఈ బడ్జెట్ ఉపన్యాసంలో వెనకబడిన వర్గాలకు హరిజనులకు భూములు పంచాము. 25 లక్షల ఎకరాల భూమిని బీదప్రజలకు పట్టాలు యిచ్చాము అని చెప్పారు. 24 లక్షల ఎకరాలలో బీద ప్రజలు వెనకబడినవారు. హరిజనులు. సేద్యంచేసుకొని దున్నుకొని పంట పండించుకొనే టటువంటి ఎకరాలు ఎన్ని? కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుయాయులుగా తిరుగుతూ, జైలుకు పోకుండా అధ్యక్షులు రాజకీయబాధితులని సైన్ పెడితే సంపాదించిన ఎకరాలు ఎన్ని యిందులో చేరి ఉన్నాయి అనేది లేదు. భూస్వాముల చేతులలో యింకా అనేక లక్షల ఎకరాల భూమి ఉంటే దానిని పంచకుండా వీరు సేద్యంచేస్తున్న భూములే లెక్క ప్రకారం చూసుకుంటే ఆ రాజకీయ బాధితులకు యిచ్చిన ఎకరాలు ఎన్ని ? ఎక్స్‌సర్వీస్‌మెన్ అని యింకేదో అని వారికి పట్టాలు యిచ్చిన భూములు ఎన్ని? అచ్చంగా భూములు సేద్యం చేసుకుంటున్నవారికి యిచ్చినవి ఎన్ని? అని చూస్తే యిందులో సగభాగమైనా బీదప్రజలకు పట్టాలు యిచ్చినట్లు లేదు. వారు చెప్పిన లెక్కల ప్రకారం చూసినా అన్ని కాగితాలు చేతికి వచ్చిన తరువాత చూస్తే-వారి గ్రూపుకు సంబంధించినటువంటి గూడెంలో ఉన్నటువంటి నలుగురైదుగురు, లేకపోతే యితర కులాలవారిమీద మరొక కులం వారిని వారు సేద్యంచేస్తున్న భూములమీద వారికి తెలియకుండా మరొకరిచేత దరఖాస్తులు పెట్టించి వారిచేత పట్టాలు చేయించి వారికి కాగితాలు యిస్తే, పట్టాకాగితాలు వారిచేతిలో ఉన్నాయి, భూములు మరొకరిచేతిలో ఉన్నాయి. పట్టాచేసినవారి పేరుమీద భూమిలేదు. వారికి భూమి యిప్పించలేదు. అట్లాంటివి అనేక కేసులు ఉన్నాయి. ఈ విధంగా బోగస్‌పట్టాలు, బోగస్ కాగితాలు వారి చేతిలో పెట్టి యిదంతా కలెక్టర్లు తాసిల్దారులు లెక్కలువేసి యిదిగో యిన్ని ఎకరాలు పంపకం చేశామని లెక్కలు యిస్తే ఈ బడ్జెట్ ఉపన్యాసంలో 24 లక్షల ఎకరాలు బీద ప్రజలకు మేము పంచిపెట్టాము అని చెపితే యిది ఆచరణకు సంబంధం లేనటువంటి విషయం. హరిజనులకుగాని వెనుకబడిన వారికిగాని భోజన సౌకర్యాలు కల్పించి విద్య చెప్పిస్తున్నాము, ఆర్థికంగా ముందుకు తీసుకుపోవడానికి, విజ్ఞానంగా ముందుకు

తీసుకుపోవడానికి మేము ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం పదేపదే చెపుతున్నది. కాని వాస్తవంగా హరిజనులకు వీరు యిస్తున్నటువంటి స్కాలర్‌షిప్స్‌గాని, వీరు కల్పిస్తున్నటువంటి వసతిగృహాలలో వారికి పెట్టే అన్నంగాని, వారికి పెట్టే కూరగాయలు గాని సక్రమంగా వారికి అందుతున్నాయా లేదా అని చూచినప్పుడు ఈ శాసనసభలోనే అనేకమంది గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఈ వసతిగృహాలలో తాలూకాలలో, సమితులలో జిల్లాలలో తమ గ్రూపులకు ఏజెంట్లుగ కొంతమందిని నిర్ణయించుకోడానికి-అక్కడ వాస్తవపరిస్థితులలో అవసరం లేకపోయినా, అందులో వారు అనుకొన్నంత సంఖ్యలో పిల్లలు లేకపోయినా వారి పేర్లు చెప్పి మధ్యదళారుల చేతులలో ఈ డబ్బు అంతా పెట్టి ఈ డబ్బు అంతా ఫలాని వారికి ఖర్చుచేస్తున్నామని చెపుతున్నారు తప్ప వారికి వాస్తవంగా ఆ డబ్బు చేరడంలేదనేది నిర్వివాదాంశం. గ్రామాలలో హరిజనుల పిల్లలు చదువుతూ ఉంటే ఏ స్కూలులో ఎంత మంది చదువుతున్నారో వారికి అప్లికేషన్ పెట్టే తీరు ఏమిటి, వారికి డబ్బులు అందించే ఏర్పాట్లు ఏమిచేశారు, వారికి ఆ డబ్బు సక్రమంగా అందుతోందా లేదా అనేది ఎవరూ చూడడంలేదు. హరిజనుల పిల్లలు చదువుకొంటున్నారు. అప్లికేషన్ పెడితే ఆ జిల్లాకు ఎప్పుడు మంజూరు అయివస్తుందో ఎప్పుడు రాదో? ఆ హెడ్‌మాస్టర్ నీతినిజాయితీ గలవాడు అయితే అది తెప్పించి వారికి సక్రమంగా అందజేస్తే అది అందుతుంది లేకపోతే మధ్యదళారి ఎవరైనా డబ్బుకు ఆశపడినవాడు దానిని దిగమ్రింగి రాలేదని చెప్పిన కేసులు అనేకం ఉన్నాయి. వారికి చేరనేలేదు. ఆ డబ్బు ఎవరు తింటున్నారని పరిశీలనచేసి వారికి సక్రమంగా అందించే ఏర్పాట్లు ఈ ప్రభుత్వం ఏమి చేసినది? హరిజనులకు బీదవారికి పంపిణీ జరుగుతున్నదా లేదా అని చూసేటటువంటి ఆలోచన లేనటువంటి వీరు హరిజనులకు పేద ప్రజలను బాగు చేస్తున్నామని చెపితే ఎట్లా? హరిజనుల స్థితి ఈవిధంగా యున్నది. పోలీసు కాంపులు ఉన్నాయి. భూస్వాములు ఉన్నారు. వారికి సేవచేసే కూలీలు ఉన్నారు. ఆ కూలీలువారు చేస్తున్న పనికి సక్రమంగా కూలి యివ్వమని భూస్వామిని గాని, చేయించుకొన్నవారిని గాని అడిగితే వారు సక్రమమైన కూలి యిప్పించకపోగా భూస్వాముల తరపునచేరి పోలీసులు వారిని చుట్టుముట్టి దౌర్జన్యంగా, ప్రజలను చితక బాదుతూ యిక్కడకు వచ్చి తప్పుడు రిపోర్టులు ఎక్కడనుంచో పంపించిన వాటిని చూచి కొట్టడంలేదని తిట్టడంలేదని, దేశం అంతా సుభిక్షంగా ఉన్నదని చెపితే యిది సాధ్యమయ్యే విషయమేనా? అలా ఉన్నప్పుడు ఆచరణకు ఉపన్యాసానికి సంబంధం లేనటువంటి యీ బడ్జెట్‌ను ఏవిధంగాను అంగీకరించడానికి వీలు లేనటువంటి పరిస్థితి. ఇప్పుడు కరువు కాటకాలు వచ్చి గ్రామాలలో బీదప్రజలు తినడానికి తిండిలేక చేసుకోడానికి పనులులేక అనేక విధ వలసలు వెళ్ళినా; ఈ ఆంధ్రదేశంలో ఏ మూలకు వెళ్ళినా పని దొరకనటువంటి పరిస్థితులు ఏర్పడినాయి. ఇవన్నీ గవర్నమెంటు గమనించిందా? గమనించినట్లయితే తక్షణమే కరువు పనులు జరిపించడం, వ్యక్తిగత హామీలమీద డబ్బులు యివ్వడానికి వ్యవసాయ పనులు కల్పించడం, బావులు త్రవ్వించడం, గడ్డలు తీయించడం మొదలైన పనులు ఏ విధంగా అయినా సరేవారికి జీవనోపాధి కల్పించే అవకాశాలు ఈ ప్రభుత్వం చేస్తున్నదా లేదా అనేవిషయంచూస్తే చేసేటట్లు ఏమికనబడడంలేదు. ఈ పరిస్థితులనుబట్టి ఈ ప్రభుత్వంచేసే ప్రతి పని నమ్మదగినటువంటిదిగా, అంగీకరించదగినటువంటిదిగా లేదు. అందుకని ఈ బడ్జెట్‌ను పార్టీ తరపున అంగీకరించడం లేదు.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) مسٹر اسپیکر سر - جو بجٹ پیش کیا گیا ہے اور اس پر فینانس منسٹر صاحب کی جو اسپیچ ہے اس میں چالیس مرتبہ ہریجنوں اور دیگر پسماندہ طبقات کا ذکر کیا گیا ہے مجھے اس سے اختلاف نہیں ہے - لیکن پوری اسپیچ میں مسلمانوں کا کہیں ذکر نہیں کیا گیا اُن کا نام تک نہیں لیا گیا کہ آپ ان کے لئے کیا کرنے والے ہیں - الکشن کے زمانہ میں جو مینیفسٹو تھا جس میں بڑے بڑے وعدے کئے گئے تھے ان ہی چیزوں کا آپ ذکر کرتے کہ اس میں جو چیزیں ہیں ان کو روبہ عمل لائیں گے - لیکن صرف الکشن کے زمانہ میں ان کے جذبات سے کھیلا جاتا ہے - ان کا استحصال کیا جاتا ہے اور یہ نہایت افسوس کی بات ہے کہ ان کو مشتعل کیا جاتا ہے - ایک حج کمیٹی بنائی جاتی ہے یہ ایک خالص مذہبی مسئلہ ہے لیکن ایک غیر مسلم کو لا کر وہاں رکھا جاتا ہے - کیا آپ اس طریقہ سے ترورتی دیوستھانم میں ایک مسلم کو رکھیں گے - جب وہاں نہیں لاتے تو یہاں کیوں لائے ہیں - اس طریقہ سے میں مسلم وقف بورڈ کے تعلق سے کہوں گا کہ ایسے لوگوں کو مسلم وقف بورڈ میں رکھے ہیں جو کسی وقت بھی مسلمانوں کے نمائندے نہیں ہو سکتے - اسی طریقہ سے آج شہر حیدرآباد میں قبرستانوں کو کھود کر ان کو ختم کرکے مکانات بنانے کی بلدیہ اجازت دیتی ہے - اس تعلق سے آپ کچھ بھی کرنے کے لئے تیار نہیں ہیں - صرف ایسے لوگوں کو جو آپ کی جی حضوری کرنے والے ہیں اور آپ کی ہاں میں ہاں ملانے والے ہیں ان کو وہاں رکھا گیا ہے -

اس طریقہ سے آپ نے جو وعدے پارلیمنٹ کے الکشن کے زمانہ میں کئے تھے اس وقت مینیفسٹو میں آپ نے کیا کہا تھا - آج کتنا پرسنٹ مسلمانوں کا سرکاری ملازمتوں میں ہے - پولیس میں پانچ فیصد بھی نہیں ہے - ان کو ہر جگہ نظر انداز کیا گیا - اسی طرح آئی - اے ایس افیسرس ہیں - پورے ہندوستان میں آئی - اے ایس میں ایک بھی مسلمان منتخب نہیں ہو سکا - پھر اس کے بعد آپ اس کو کہتے ہیں سیکولرازم ہے - سیکولرازم ہے - اس کی گواہی کون دیگا - جب تک مسلمان اس کی گواہی نہیں دیں گے دنیا اس کو ماننے کے لئے تیار نہیں ہے - اور نہ ہی ان اعداد و شمار کی روشنی میں آپ سیکولر کہلانے کے مستحق ہو سکتے ہیں - آج تک ہر طریقہ سے ان کو پیچھے ڈھکیلا جا رہا ہے -

اب الکشن قریب آ رہا ہے تو لیڈروں کے بیانات آ رہے ہیں - اولڈ سٹی کے بارے میں یہ ایک فیشن بن گیا ہے - ہم ہر خاندان کے ایک آدمی کو روزگار فراہم کریں گے - میں پوچھنا چاہتا ہوں کتنے عرصہ میں - اب تک آپ نے کتنے لوگوں کو فراہم کیا ہے - یہ صرف الکشن کا نعرہ تھا - یہ نعرہ ان لوگوں کو پریشان کیا ہے - پرانے شہر کے روزگار کے سلسلے میں تو روزانہ اخبارات میں آتا رہتا ہے - کل کے اخبار میں سٹی کانگریس کے ایم ستنارائن صاحب کا بیان آیا کہ پرانے شہر میں بیروزگاری کو دور کرنا چاہئے - لیکن

سوال یہ پیدا ہوتا ہے کہ آپ کی کارپوریشن یا آپ کی حکومت کو دور کرنا چاہیئے ۔ الکشن کے زمانہ میں تو ایسا معلوم ہوتا ہے کہ آپ خود اپوزیشن لیڈر بن جاتے ہیں کہ یہ کرنا چاہیئے وہ کرنا چاہیئے تو کرنے سے روکتا کون ہے ۔ کیوں نہیں آپ کرلیتے ۔ ان تمام چیزوں سے ان کے جذبات کو مشتعل کیا جاتا ہے کارپوریشن میں آج لاکھوں روپیہ خرچ کیا جارہا ہے ۔ اس پر کئی شکایات کی جارہی ہے ۔ اس کو سدھارنے کی کوئی کوشش نہیں کی جاتی ۔ وہاں کسی قسم کا کوئی کام نہیں کرنا چاہتے صرف نعرہ لگاتے ہیں۔

انڈسٹریز اور فیکٹریز پرانے شہر میں ایک بھی نظر نہیں آتی ۔ اسی طریقہ سے ہاوزنگ بورڈ کے مکانات کو دیکھیں ۔ ایسا معلوم ہوتا ہے کہ پرانے شہر کے ڈولپمنٹ کے لیئے کچھ بھی نہیں کیا گیا ۔ اس کے برخلاف کروڑہا روپیہ خرچ کیا جاتا ہے ۔ نئے شہر میں بنجارہ ہلز کے تین مکانات کے لیئے گیارہ لاکھ روپیہ ڈرینج پر صرف کیا گیا آخر وہ کون لوگ تھے جن کے لئے گیارہ لاکھ روپیہ کارپوریشن نے صرف کیا ۔ کیا آپ ان لوگوں کے نام بتلاسکتے ہیں ۔ اسی طرح ایک روڈ کے لیئے لاکھوں روپیہ صرف کیا جاتا ہے ۔ پرانے شہر میں فلڈ آیا ۔ وہاں کتنا روپیہ خرچ کیا گیا ۔ ایک برس گزرگیا لیکن آج تک وہاں کوئی کام نہیں کیا گیا ۔ اسی طرح پرانے شہر میں لڑکیوں کے لیئے ایک بھی کالج قائم نہیں کیا گیا ۔ وقت کی تنگی ہے ۔ پوری بجٹ اسپیچ میں بیروزگاری پر تشویش کا اظہار کیا گیا ہے لیکن حقیقی صورت حال کیا ہے ۔ پچاس ہزار لوگوں کا روزگار رکشاؤں پر ہے ۔ پچیس ہزار لائسنس جاری کیئے گئے ہیں ۔ ان پچیس ہزار میں سے چوبیس ہزار پانسو مسلمان ہیں جن کی رکشاؤں پر زندگی ہے ۔ کیا آپکا سوشلزم بھی شوسیلزم ہے ۔ یہ تو معشوقانہ سوشلزم ہے ۔ یہ تو ایک معشوق کی ادا ہے ۔ سوشلزم کیا ہے ۔ آپ نے بنکوں کو نشنلائز کیا ۔ آپنے غریبوں کے لئے کیا کیا ۔ رکشا والوں کے لئے کیا کیا ہم نے بنک والوں سے گفتگو کی ۔ آپ ان کی ایک سوسائٹی بنائے ۔ ان کو لون دیجئے کیا پانچ چھ سو روپیہ میں رکشا آتا ہے ۔ تو ایک رکشا نہیں دلواسکتے تھے ۔ پھر اس کے بعد غریبی دور کرو کا نعرہ ہے ۔ غریبی دور کرو نہیں بلکہ غریبوں کو بیوقوف بناؤ کا نعرہ لگاتے تو زیادہ بہتر تھا اور آج یہ چیز پوری طرح کھل کر سامنے آئی ۔

(شری پی ۔ گوردھن ریڈی ۔ تلگو تقریر)

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు):—అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను నేను హృదయపూర్వకంగా సపోర్టు చేస్తున్నాను. ఈ దేశంలో ఇందిరా గాంధీగారు సోషలిజాన్ని స్థాపన చేయడానికి అనుగుణ్యంగా యీ బడ్జెట్ వున్నది. ఈ బడ్జెటువలన హరిజనులు, పేద ప్రజలు, గ్రామాలలో వుండే లంబాడీలు, షెడ్యూల్డు కాస్ట్సు, షెడ్యూల్డు ట్రైబ్స్‌వారు లాభపడడానికి వీలుగా యిందులో చాలా ప్రొవిజన్స్ చేర్చారు. దీనివలన వారికి చాలా లాభం చేకూరుతుందని నేను ఆశిస్తున్నాను. మొట్టమొదట యీ దేశానికి ఒక పెద్ద ఉపద్రవం రాబోతున్నది. సెంట్రల్ గవర్నమెంటు ఆ విషయంలో ఏవిధంగా బాధ్యత తీసుకోవలసి వున్నప్పటికి, మన స్టేట్ గవర్నమెంటు కూడా చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయమిది. అదే బంగ్లాదేశ్ వ్యవహారం. చాలా తీవ్రరూపం దాల్చింది. ఏ సమయంలో మనకు యుద్ధం వస్తుందో చెప్పలేని భీతావహమైన పరిస్థితి, ప్రమాదం వున్నది. తమకు తెలుసు-500 మంది పార్లమెంటు మెంబర్సు 'బంగబంధు'ను విడుదలచేయమని సంతకాలు చేయడం జరిగింది, ముస్లింలీగ్‌వారు తప్పించి అంతా సంతకాలు చేయడం జరిగింది. ఈ ముస్లింలీగ్ యాక్టివిటీస్ హైదరాబాదులో కూడా కనిపెట్టి చూడవలసిన అవసరమున్నదని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ దేశంలో పాకిస్తాన్ ఏజంట్స్‌గా పనిచేసేవారు కొంతమంది వున్నారు; చైనాకు ఏజంట్స్‌గా పనిచేసేవారు కొంతమంది వున్నారు. వారిపట్ల హోమ్ మినిస్టర్‌గారు జాగ్రత్తగా వ్యవహరించవలసిన అవసరమున్నదని నేను మనవిజేస్తున్నాను.

మరొక సీరియస్ ప్రాబ్లెం ఏమిటంటే—ఈ రాష్ట్రంలో ఫామిన్‌కండిషన్స్ తీవ్రమైనవి. దీనివలన బీదప్రజలు చాలా బాధలకులోనయినారు. గ్రామాలలో త్రాగడానికి కూడా నీళ్ళులేని పరిస్థితి చాలా గ్రామాలలో ఏర్పడింది. మంచినీటి గురించి చాలా గ్రామాలలో ప్రజలు వ్యవసాయ బావులదగ్గరకు, యితరత్రా చాలాచోట్లకు వలస వెళ్ళిపోతున్నారు. ఆరేడు నెలలనుండి యీ పరిస్థితి చాలా విపరీతంగా అయిపోయింది. ప్రభుత్వం ఎక్కడయితే యీ స్కేర్సిటీ ఆఫ్ డ్రింకింగ్‌వాటర్ వున్నదో అక్కడ బోర్‌వెల్స్ ద్వారా యితరత్రా నీటి సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాను. అలాగే, యిప్పుడు పశుగ్రాసానికి కూడా చాలా విపరీతమైన కొరత ఏర్పడింది. ముఖ్యంగా వ్యవసాయ కూలీలకు పనులుదొరకడం లేదు. వెంటనే వారికి పనులు కల్పించవలసిన అవసరమున్నదని మనవి జేస్తున్నాను.

ఇంక, ఎడ్యుకేషన్ విషయమున్నది. నేను యీ సభద్వారా ప్రభుత్వానికి చాలాసార్లు మనవిజేసి వున్నాను. ఎడ్యుకేషన్ ఒక ప్లాన్ ప్రకారం పోవడంలేదు. రోజు కొక ప్లాన్, రోజు కొక పథకంగా వెడుతున్నది. ఈ ప్లాన్స్, పథకాలు ఎడ్యుకేషనల్ స్టాండర్డ్స్‌ను అభివృద్ధిచేసేబదులు, వాటి స్థాయిని మరింత దిగజార్చడం జరుగుతుందని మనవిజేస్తున్నాను. దీనివలన విద్యార్థులకు, తలిదండ్రులకు చాలా ఆందోళన కలుగుతున్నది. డెమొక్రసీలో విద్యకువున్న స్థానం తమకు తెలుసు. దానిని దృష్టిలో పెట్టుకొని ఎడ్యుకేషనల్ సిస్టమ్‌ను మనం ముందుకు తీసుకుపోవలసి వుంటుంది. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులకు మనం స్కూల్సును హేన్‌డువోవర్ చేశాము. ఎంతవరకు ఎడ్యుకేషన్ దీనివలన బాగుపడుతుంది? టీచర్సు అంతా పొలిటికల్ వర్కర్సుగా తయారయినారు. స్థానిక రాజకీయాలలో వీరిని వుపయోగించుకుంటున్నారు. ఇంక పిల్లలకు వారేమి చదువుచెబుతారు? నేను మా పంచాయితీసమితి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు గతమాసంలో కొన్ని గ్రామాలు తిరి

గాము. ఆరుమాసాలనుండి టీచర్సులేని స్కూల్సు వున్నాయి, ఆ స్కూల్సులో వట్టిగనే చూపించి తింటున్నారు. ఈ పరిస్థితులలో దేశంలో ఎడ్యుకేషన్ ఏవిధంగా ముందుకు వెడుతుంది? తరువాత, ప్రైవేటు తెలుగు మీడియం స్కూల్సు మెషినరీవారు నడిపేవి కొన్ని వున్నాయి. వాటికి గవర్నమెంటు సరిగా ఎయిడ్ యివ్వడంలేదు. దీనివలన రెండు మూడు తెలుగుమీడియం స్కూల్సు మూతపడే పరిస్థితి వచ్చింది. వీటికి వెంటనే సహాయం కలిగించి ఈ స్కూల్సును కాపాడాలని కోరుతున్నాను. ఇక పోచంపాడు ప్రాజెక్టు విషయం. పోచంపాడు ప్రాజెక్టును కరువుతో బాధపడే ప్రాంతాలకు ఉపయోగపడేట్లా రూపొందించాలని నేను మనవిచేస్తున్నాను. 120 టి.ఎమ్.సి. నీరు స్టోరు చేయడానికి రిజర్వాయరును తయారుచేస్తున్నారు. ఆ నీటిని ఏ ప్రాంతాలనైతే కరువుతో బాధపడే ప్రాంతాలుగా డిక్లేరు చేసారో ఆ ప్రాంతాలలో వాడుకోడానికి అవకాశం ఇచ్చి కెనాల్సు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఒరిజనల్ ప్లాన్ ప్రకారం నల్గొండవరకు ఎక్స్‌టెంట్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలకు కరువుతో బాధపడే ప్రాంతాలకు ఎక్స్‌టెంట్ చేస్తే అక్కడ ప్రజలకు కొంత ప్రయోజనం కలుగుతుంది. రాయలసీమలో తుంగభద్ర హైలెవెలు కెనాలును కూడా అదే ప్రకారంగా ఎక్స్‌టెండ్ చేసారు. అదే విధంగా నాగార్జునసాగర్ రైట్ కెనాలును కూడా చేసారు. ఆ కాలువను 70 మైళ్ళు త్రవ్వితే మొత్తం ఆయకట్టు దొరుకుతుంది. ఐనప్పటికి ఒంగోలు, నెల్లూరు జిల్లాలలోని బాక్‌వర్డ్ ఏరియాలకోసమై అంతవరకు తిసుకుపోయారు. తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతాలకు కరువుతో బాధపడే ప్రాంతాలకు పోచంపాడు ప్రాజెక్టు ఉపయోగపడేట్లా చేయలవసి ఉంది. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ విషయమై ఈ సభవారు ఎన్నోసార్లు చెప్పి ఉన్నప్పటికి ఏ విధమైన చర్యతీసుకోని కారణంగా ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. తహసిల్దారు, కలెక్టరు, రివెన్యూబోర్డు, సెక్రటేరియటు అన్నిచోట్ల ఇబ్బందులు ఉంటున్నాయి. ఒక్కొక్క కేసు డిసైడ్ కావాలంటే ఎంతో కాలంపడుతోంది. రివెన్యూబోర్డు అవసరం ఏమిటో నాకు అర్థంకావడంలేదు. తహసిల్దారు, డిప్యూటీ కలెక్టరు, కలెక్టరు, సెక్రటేరియటు-ఈవిధంగా పోయే బదులు మధ్యలో రివెన్యూబోర్డుకు పోయి రెండు మూడు నెలలు ఉండడమంటే అర్థంలేదు. పాతసాంప్రదాయంలో పోతున్నాము తప్ప దానిని మార్చే ప్రయత్నంచేయడం లేదు. బడ్జెటు డిమాండ్సులో తెలంగాణాకు అన్యాయం జరిగింది. సిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ మొత్తం తెలంగాణా ఎకౌంటుకు వేయడం జరిగింది. దీనివల్ల ఐదారు కోట్లవరకు తెలంగాణాకు అన్యాయం జరిగింది. రూరల్ ఎలక్ట్రిఫికేషను తగ్గించి క్రొత్తగూడెం మూడవ ఫేజ్‌కు తెలంగాణాకు ఆంధ్రకు 2:1 ఖర్చు వేస్తున్నారు. తెలంగాణాలో ఎలక్ట్రిసిటీ సర్‌ప్లస్‌గా ఉంది కాబట్టి ఆంధ్రకు తెలంగాణాకు 1:1 చొప్పునవేస్తే బాగుంటుందని కోరుతూ లా అండ్ ఆర్డరు విషయం ప్రభుత్వం శ్రద్ధవహించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వి. రమణయ్య:—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు, ఆ వైపున ఉన్న తదితర మిత్రులు బలహీన వర్గాలకు చాలా సేవచేస్తున్నామని చెబుతున్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు ట్రైబ్స్, వెనుకబడిన తరగతులవారు, మీకర్ సెక్షన్స్ మొత్తం కలుపుకుంటే మొత్తం జనాభాలో 70, 80 పర్సంటు ఉంటారు. వారి విద్యా, వైద్య, సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించుటకు సహకారం చేయవలసిన అవసరం ఉంది. పార్లమెంటు ఎన్నికల తరువాత అందరూ అనుకుంటున్నది ఏమిటంటే—ఏమిచేసినా

చేయకపోయినా పేద ప్రజలకు సంబంధించి సోషలిజంకు సంబంధించి చెబుతుంటే సరిపోతుంది, ప్రజలు కంటెంట్ అవుతారు అనే భావం ఉంది. ఆర్థిక మంత్రిగారు బడ్జెటు ఉపన్యాసంలో సోషలిజం అమలు జరుపుతామని చెప్పారంటే నిజంగా అమలు చేసిననాడే అది సాఫల్యం అవుతుంది కాని ఉపన్యాసాలు చెప్పడంవల్ల కాదు. ఎన్నో ప్రణాళికలు వేసారు. భూసంస్కరణలు అనే పేరుతో ఎన్నో చేసారు. కాని అసంఖ్యాకంగా ఉన్న తరతరాలుగా వెనుకబడిన పేద ప్రజలకు లాభించింది ఒక్క విద్యా విషయకంగానే తప్ప మిగతా విషయాలలో ఏమీ ప్రయోజనం కలుగలేదని నేను నమ్ముతున్నాను. ఎన్ని కోట్లు ఖర్చు చేసినప్పటికి, స్వరాజ్యం వచ్చి 24 సంవత్సరాలైనప్పటికి, విద్యా విషయకంగా వచ్చిన అభివృద్ధే గణనీయమైనదని కొద్దిగా సర్వీసెస్‌లో అక్కడక్కడ క్రిందనుంచి పై వరకు ఆఫీసులలో ఉండే పరిస్థితి తప్పితే ఇతరత్రా కార్యక్రమాలవల్ల ఎక్కువ లాభం జరగడం లేదు. 1948 వ సంవత్సరంలో స్కాలర్‌షిప్స్ రేట్లు నిర్ణయించారు. 24 సంవత్సరాలైనప్పటికి దేశంలో ఎన్ని మార్పులు వస్తున్నప్పటికి ఆనాడు రు. 35 లు కాలేజి హాస్టలుకు కట్టవలసి వుంటే ఈనాడు రు. 100-150 లు వరకు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలలో కట్టవలసి వస్తున్నప్పటికి. 1948 వ సంవత్సరంలో నిర్ణయించిన రేట్లనే యీనాడు కూడా ఇస్తున్నారు. మేము ఎన్నోసార్లు చెబుతూ వచ్చాము. ఇవి ఇండియా గవర్నమెంటు స్కాలర్‌షిప్స్, వారిచ్చే వాటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా డిస్‌బర్స్ చేస్తున్నాం అంటున్నారు. కాని కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చి ఐనా రు. 75 ల నుంచి రు. 100 ల వరకు పెంచవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని అవసరమైతే కేంద్ర ప్రభుత్వం ఇచ్చేదానికి సబ్సిడీ ఇచ్చి ఐనా వీటిని ఎన్‌హాన్స్ చేయాలని కోరుతున్నాను. కావలిలో ఒక సెమినారు పెట్టి విద్యావేత్తలు, లెజిస్లేటర్సు కూడా హాజరై అనేక రికమెండేషన్సు చేసారు. వాటిలో ఒక్కటి కూడా అమలు చేయలేదు. 20 సంవత్సరాలక్రితం నిర్ణయించిన రేట్లను ఇప్పుడుండే ధరవరలను బట్టి అధికం చేయవలసి ఉంటుంది. చాలా చోట్ల షెడ్యూల్డు కులాల విద్యార్థులను బిల్సు ప్రతినెల చెల్లించాలని డిమాండు చేస్తున్నారు. ఎగ్రికల్చర్ కాలేజి, బాపట్లలో కాని ఇంజనీరింగ్ కాలేజి, అనంతపురంలో కాని మెడికల్ కాలేజి, తిరుపతిలో కాని చదువుకునే బీద హరిజన విద్యార్థులు, ఏ ఎలిమెంటరీ స్కూలు టీచరు ఉద్యోగమో వ్యవసాయ కూలీగా పని చేయడమో చేసేవారి పిల్లలు నెలకు రు. 100 లు కట్టాలంటే ఎట్లా సాధ్యం అవుతుంది. మేము ఎన్నిసార్లు చెబుతున్నా ఇంత వరకు దీనిని గురించి చర్య తీసుకోలేదు. దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. డైరక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేరు కాని డి.పి.ఐ. కాని సోషల్ వెల్ఫేరు మంత్రికాని దీనిని క్షుణ్ణంగా ఆలోచించి నిర్ణయం చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. హాస్టల్స్ విషయం తమకు తెలుసు. ఫిక్టిషస్ హాస్టల్స్ పెట్టి కొన్ని కోట్లరూపాయిల ఖర్చు చూపిస్తున్నారు. గ్రాంట్లు, ఎడిషనల్ గ్రాంట్సు ఇచ్చి ఏవైతే విద్యార్థులకోసం ఉపయోగపడాలి అనుకుంటున్నామో ఆ డబ్బు వారికిధక్కే పద్ధతి చేయాలని ప్రతిపక్ష సభ్యులు, అవతలి పక్షంలోని వారు కొంతమంది మిత్రులు ఎన్ని పర్యాయాలు చెప్పినప్పటికి నిర్లక్ష్యం చేస్తున్నారు. గత సంవత్సరం సోషల్ వెల్ఫేరు మంత్రిగారు ఈ సభలో హామీ ఇచ్చారు. అన్యాయం జరుగుతున్న మాట నిజమే, కోట్ల రూపాయిలు హరిజన హాస్టల్సుకు ఇస్తున్నారు. కాని సక్రమంగా అమలు జరగవలెనంటే డైరక్టుగా విద్యార్థికే ఇస్తే ఇంతకంటె ప్రయోజనంగా ఉంటుందని అన్నారు. సర్కారు జిలాలలో ప్రతి ఇంట్లోను సామాన్యంగా 3-4 మంది

పిల్లలు హైస్కూలులో చదివేవారుంటారు. ప్రతి యింటిలో ముగ్గురు నలుగురు పిల్లలు హైస్కూలు చదువుకునే వారు ఉన్నారు. ఒక్కొక్క ఫ్యామిలీకి 400 రూపాయల చొప్పున యిస్తే తిండి పెట్టడానికి పుస్తకాలు కొనడానికి ఉపకారంగా ఉంటుంది. ఫిక్టిషియస్ హాస్టల్ మానేజర్సును ఎలౌచేయడం ప్రభుత్వానికి ధర్మంకాదని ప్రభుత్వం అంగీకరించినదని చెప్పారు. డైరక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేరు, డిస్ట్రిక్ట్ సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్సుకి సర్క్యులరు జారీ చేశారు వారందరికి స్కాలర్‌షిప్స్ పిల్లలకుగాని వారి తలిదండ్రులకుగాని యివ్వాలని సర్క్యులరు జారీచేసి మళ్ళా ఏమివచ్చిందో తెలియదు మానేజర్సుకి యిచ్చేశారు. తెలంగాణాలో గవర్నమెంటు హాస్టల్సు ఉన్నాయి. సక్రమంగా నడుస్తున్నాయి. ఆంధ్రలో పరిస్థితి అదికాదు. ప్రయివేటు మానేజర్సు ఇక్కడకు వచ్చి మంత్రిగారి మీద రాజకీయమైన పలుకుబడి ఉపయోగించి మానేజర్సుకు హాస్టల్సు యివ్వకపోతే కాంగ్రెసులేదని హరిజన వోట్లు వస్తాయని అనుకుంటే వారు హాస్టల్సుమీద పెట్టిన లక్షల కోట్ల రూపాయలు హరిజనులకు ఉపకారంగా ఉంటున్నాయనకుంటే అది పొరపాటవుతుంది. వారు యిచ్చే మొత్తాన్ని స్కాలర్షిప్పు మొత్తాన్ని సరాసరి ఆయా కుటుంబాలకు యివ్వడంగాని లేక హాస్టల్సును ప్రభుత్వం నడపడం గాని చేస్తే హరిజనులకు ఉపకారం జరుగుతుంది గాని మరొక విధముగా కాదు. 5 లక్షల హరిజన కుటుంబాలు బాగుపడడం చూసుకోవాలి కాని 200 మందో 400 మందో హస్టలు మానేజర్సు గురించి ఆలోచించకూడదు వారికి ఆ డబ్బు యిస్తే హరిజన విద్యార్థులకు ఉపకారం జరగదు సరికదా ప్రభుత్వానికి అప్రతిష్ఠ వస్తుంది. హరిజనులకు యిండ్లు కట్టించ దలచుకున్నందుకు ప్రభుత్వానికి అన్ని పార్టిలవారు అభినందనలు తెలిపారు. అయితే కట్టిస్తున్న యిండ్లు వాసయోగ్యంగా లేవు. సైక్లోన్ రిలీఫ్ కాలనీస్ మాదిరిగా వన్‌రూం సెమెంట్ ఆస్బెస్టాస్ రూఫింగ్‌తో కట్టిస్తున్నారు. ప్రయివసీ లేదు. హరిజన కుటుంబం అంటే ఒక భార్యా భర్తమాత్రమే ఉండరు. గ్రోనప్ చిల్డ్రిన్. సన్స్, డాటర్సు ఉంటారు. వారందరికి ప్రయివసీ కావాలంటే టూరూం సెమెంట్ ఉండాలి. ఒక వరండా రెండు ప్రక్కలా ఉండాలి. వర్షాకాలంలోను ఎండాకాలంలోను యిప్పటి యిళ్లు వాస యోగ్యంగా లేవు. ఈ స్కీమును ఎవరు చేస్తారు. హౌసింగ్ కార్పొరేషను వారా, మేనేజిమెంటు ఎవరు, చైర్మను ఎవరు. డైరక్టర్సు ఎవరు, ఎవరు అజమాయిషీ చేస్తారనేది స్కీములో ఏమీ లేదు 10 రూపాయలు కట్టినవారందరికీ హౌసు గ్యారంటీ చేసే అవకాశం ఉందా? షేర్‌క్యాపిటల్ కంట్రిబ్యూషన్ 60 రూపాయలు యిచ్చుకుంటే 1800 రూపాయలు యిచ్చినంత మాత్రాన ఎట్లా అమలు జరుగుతుంది? ఇండ్ల స్థలాలకోసం ఎక్కువడబ్బు కేటాయించి వాసయోగ్యంగా కట్టించాలి. అదే విధముగా హరిజనులకు భూములను కేటాయించడంలో కూడా జాప్యం జరుగుతున్నది. ఎంతకాలంనుంచి సాగుచేసుకుంటున్నప్పటికీ పట్టాలు లేవు. అల్లవరంలో అదేవిధముగా ఉన్నది. తరతరాలుగా నివసిస్తున్న అసెసెడ్‌వేస్ట్ లాండ్స్ ఉన్నవి. వాటిని రివిన్యూ డిపార్టుమెంటునుంచి పంచాయత్‌రాజ్‌కు అప్పగించారు. అక్కడ వారి పార్టి ప్రయోజనాలకోసం తరతరాలనుంచి ఉన్నవారిని కాదని యిది పంచాయత్‌రాజ్‌ది కాబట్టి వెళ్ళిపొమ్మంటున్నారు. బెండపూడిలంక, గూడాల పరిస్థితి అదే విధముగా ఉంది. వంద సంవత్సరాలనుంచి ఉంటున్నవారిని వెళ్ళమంటున్నారు. ఫీల్డ్ లేబరు కోఆపరేటివ్ సొసైటీ 60 సంవత్సరాలనుంచి సాగుచేస్తున్నప్పటికి పట్టాలు యివ్వలేదు. కష్టపడి సాగుచేస్తున్నవారిమీద 20 రెట్లు పెనాల్టీలు వేస్తున్నారు. వారికి పట్టాలు యిచ్చే కార్యక్రమం చేపట్టాలి. హరిజనుల అభివృద్ధికి విద్యా వ్యాప్తి

తప్పు ఏమీ జరగలేదు. వారికి సక్రమంగా ప్రయిమరీ నుంచి యూనివర్శిటీ లెవెలువరకు విద్యా వ్యాప్తిని చేసినప్పుడే వారిలో బుద్ధి వికాసం కలుగుతుంది మానసిక విప్లవం తీసుకు వస్తారని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri G. Sivaiah :— (Puttur) Let me take this opportunity and declare on behalf of the Communist Party of India that the recent amendment of the Constitution of India is a great achievement for this nation ; not only this, but our Parliament has asserted its sovereignty. I feel this is the beginning of a new era and all the political parties in the country or all the legislatures in the country have to open a new chapter to help the working class of this nation.

We know, Sir, that this is only a beginning and even this amendment of the Constitution is not an ordinary thing. This has come about after 20 years of long struggle by the working class who have agitated that the Parliament should reassert its sovereignity and amend the Constitution so that the same would be helpful for the advancement of the working class.

You know, Sir, that a Committee appointed at a recent Conference of the Chief Ministers had given a report how this nation should conduct itself on certain issues like land reforms etc. You also know, sir, that guide lines have been laid for land legislation. It is necessary to bring this sort of land legislation so that it may be of help to the agricultural landless poor. This Government should bring in such land legislation. Otherwise, I am sure people will not tolerate this Government in the coming elections. In the words of Lord Tennyson :—

"Old Order changeth yielding place to new

Let one good custom should corrupt the World in many ways......"

In the last four years many enactments have been passed. Most of them are for the advantage of the privileged classes like the monied class There were, however, certain progressive measures like distribution of banjar lands to landless poor, some land reforms etc. But the difficulty comes in the matter of implementation of legislation and other measures, for which this Government is entirely dependent upon the administration. What type of administration are we having? You know very well, Sir, that many of the I. A. S. Officers consider that they were born to be obeyed. That is the type of administration we have. With the present administration we cannot implement any G. O. and we feel that this Government can no longer depend upon the administration to implement its policies. It has been our experience that the ruling party could not help the Government to implement its policies. If this could not be done, whatever enactments we pass will not have any effect. In the circumstances obtaining in this particular State, I suggest that we appoint a Committee consisting of representatives of all political parties who should examine how far the Acts of the Legislature and the G. Os. passed by Government are being implemented — a Committee each at the State Level, the District Level and the Panchayat Samithi's level. If we have political representation at all these

levels there is a possibility of these policies being discussed and implemented.

I would like to make one more suggestion. There should be another Committee consisting of Legislators regarding Public Undertakings. We now hear that most of the Public Undertakings are running on loss. Recently. i.e. about two or three days back, a question had come up before us about the Hyderabad Chemicals and Fertilisers. Inspite of having an I. A. S. Officer at the head of the administration there, the undertaking is still incurring loss. We should think of the basic reasons why these undertakings are incurring losses. Therefore, I suggest specifically that a Committee may be constituted to go into basic reasons and the methods of the working of these undertakings and make recommendations as to how to improve them.

People have got a sort of suspicion against Ministers, Legislators and Class I Officers. Some are thinking that these people are earning money. Therefore, I suggest that all the Ministers, Legislators and Class I Officers declare their assets and liabilities, so that they could be checked later. Let the Government take necessary steps.

Sir, with your kind permission I would like to give suggestions about my own constituency in respect of which I have been making for about 4½ years now. There is the Annapalli Project in Puttur Taluk which may cost about Rs. 28 lakhs but which can bring 4000 acres under irrigation. Then there is the Aranair Project, Extension of Right Channel, cost of which is estimated at Rs. 6,25,000 and which will irrigate 2450 acres. There is one river Kushastali which if properly harnessed could bring about 5000 acres of lands under irrigation by spending less than Rs. 30 lakhs. Inspite of my hard work the people in my constituency could not get these. This Government had recommended rural electrification scheme for Puttur Taluk, but most unfortunately the Central Government did not allow it. I want the Government to again try and get the rural electrification scheme extended to Puttur Taluk.

Mr. Speaker :— Now, Mr. Purushothamarao will speak.

(Sri C. V. K. Rao rose)

Mr. Speaker :— No. Mr. Rao, I cannot give you a chance...... You spoke on the Governor's Address. Is it not ?

Sri C. V. K. Rao :— I do not remember.

(Pause) (After verification from the check-note)

Mr. Speaker :— Yes, you spoke. I cannot give you a chance.

Sri C. V. K. Rao :— This kind of discrimination is very bad.

Mr. Speaker :— I call upon Sri Purushothamarao to speak...

Sri C. V. K. Rao :— Did you not give a chance to Sri Vavilala

Gopalakrishnayya who spoke on the Governor's Address? మాట్లాడ డానికి అవకాశము లేకపోతే ఈ చాకిరీ ఎందుకు ?

మిస్టర్ స్పీకర్:—అవకాశము యివ్వలేదని నామీద మీ నియోజకవర్గమునకు వెళ్ళి చెప్పండి.

Sri C. V. K. Rao :— Won't you give me an opportunity to speak ?

Mr. Speaker :— I shall try to give you an opportunity on the Demands for Grants.

Sri C. V. K. Rao :— You want to snub me? My name has been there for the last three days.

Mr. Speaker :— I am not giving you an opportunity now.

Sri C. V. K. Rao :— I am going to insist on this because I am a man who fought against everything that curtailed my liberty, that curtailed my rights. I want to insist. I am prepared to face your wrath. My name has been there for the last three days. The Deputy Speaker said when he was presiding that he was going to give me an opportunity at the end, and when you are presiding I am not getting any opportunity.

Mr. Speaker :— Please do not force me to take action against you. If I give you, I must give everybody so that I may not make a discrimination between one member and another member. I am only asking you to appreciate my difficulty and resume your seat. Do not unnecessarily persist. Don't be obstinate. I am certainly going to give you an opportunity.

Sri C. V. K. Rao :— You may or may not give. At the moment my name has been there on the list of speakers for the last 3 days ; it was No. 17 some 3 days back. In between so many people have spoken. Could you not be kind enough to oblige for 5 minutes? Is that too much ?

Mr. Speaker :— I am sorry I cannot oblige.

Sri C. V. K. Rao :— I have yielded a number of times. Am I to put up with my right being trampled upon ? Can a man in my position submit himself to this position, Sir ?

Mr. Speaker :— You are not realising my difficulty. It is really unfortunate. I am hard-pressed for time. There are members in this House who rarely ask for an opportunity. Now there is one member, Mr. Ramanayya, who never asked for an opportunity. I could give him only 10 minutes. He never asked and even on the day he asked I could not give time. I really felt sorry. On the other hand, there are members who talk on every subject and they insist on speaking on every subject. I am telling you I will give you an opportunity. If in spite of this you do not realise my difficulty you are putting me in an awkward position. Kindly resume your seat.

Sri C.V.K. Rao:—My point is very simple.

Mr. Speaker:—I am hard-pressed for time. I am preared to give you an opportunity.

Sri C.V.K. Rao:—My point is very simple. Unfortunately I am trying to put it to you.

Mr. Speaker:—I will only add one thing. I am going to put it to the House. I heard you and you heard me. If the House is agreeing you will be given an opportunity. Other wise I cannot give an opportunity. I am now putting to the House whether Sri C.V.K. Rao should be given an opportunity. If any one member gets up, I will give an oppoıtunity.

(No hon. Member stood up)

Nobody wants that you should be given an opportunity. Now I will ask those who are against your being given an opportnnity to get up.

(Some members from the Treasury Benches stood up) (To Sri C.V.K. Rao) At least obey the decision of the House now.

Sri C V.K. Rao:—Is this the procedure you adopt?

Mr. Speaker:—That is the procedure I have to adopt.

Sri C.V.K. Rao;—Does this please you?

Mr. Speaker:—Don't force me to the unpleasant necessity of taking a step which I do not like. I did not like to be harsh. Otherwise, I would have taken deterrent action.

Sri C.V.K. Rao:—I cannot be cowed down like this. I am asking the Chair to do it. I fought against autocracy and so many other forces.

Mr. Speaker:—You must obey the decision of the House.

శ్రీ టి. పురుషోత్తమరావు: — అధ్యక్షా, అత్యంతమైన క్లిష్టపరిస్థితుల్లో నేడు ఈ బడ్జెటుపై చర్చలు జరుగుతున్నాయి. ఒక ప్రక్క బంగ్లాదేశ్ కాందిశీకుల సమస్య, రెండో ప్రక్క ఈనాడు మనముందు వున్న కరువు పరిస్థితులు, అంతేకాకుండా ఈనాడు కన్పిస్తున్న తెలంగాణా పరిస్థితులు, ఈనాడు ఆంధ్రప్రదేశ్ ప్రజలను కలవరపరుస్తున్నవి. ఈనాడు యీ బడ్జెటుపై జరుగుతున్న చర్చలలో పాల్గొన్న షుమారు 57 మంది సభ్యులు కూడా యీ పరిస్థితులను, ఈ భావాలను ఏదో ఒక దామాషాలో వ్యక్తంచేశారు. అంతేకాకుండా ఆర్థికమంత్రిగారు యీ పరిస్థితులను గమనించినట్లు కాని, ఈ పరిస్థితులకు పరిష్కారంకాని, యీ పరిస్థితులను సాహసంగా ఎదుర్కొంటున్న విధంగా కాని బడ్జెటులో చెప్పనందుకు విచారం వెలిబుచ్చుతున్నాను. తమరు కూడా యీ బడ్జెటు ప్రసంగాన్ని చదివే వుంటారు. దానిలో యీనాడు మనరాష్ట్రంలోని పరిస్థితులను ఎదుర్కొనేవిధంగా కాకుండా ఇది కేవలం 72 లో రాబోయే జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేసిన ప్రసంగంగా వుందని చెబితే అది సత్యదూరం కాదు, అతిశయోక్తికాదు, ఇది ఎన్నికల మానిఫెస్టోగా వుందని మనవిచేస్తున్నాను. ఈ బడ్జెటు ప్రసంగంలో "ప్రజలు సామ్యవాదంలో తమ విశ్వాసాన్ని

పూర్వంకన్న భారీ యెత్తున ప్రకటించారు. పెద్దయెత్తున తమ మద్దతును పార్లమెంటు ఎన్నికల్లో అందించారు.'' అని చెప్పారు. ఈ విషయంలో నేను సూటిగా ఒకటి ఆ పక్షాన్ని అడుగుతున్నాను. ఈనాడు ప్రజాస్వామ్యం గురించి కాని, సామ్యవాదం గురించి కాని యీ ప్రభుత్వానికి చెప్పే నైతిక హక్కు వున్నదా అని అడుగుతున్నాను. రెండు సంవత్సరాలుగా ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో జరిగిన మహోన్నతమైన ఉద్యమం భారతదేశంలో కనీ వినీ ఎరుగని ఉద్యమం తమకు తెలుసు. దానిని యీ ప్రభుత్వం ప్రజాభిప్రాయంగా గమనించలేదు. 350 మంది విద్యార్థులను, యువకులను పొట్టను పెట్టుకున్న యీ ప్రభుత్వం ప్రజాభిప్రాయం గురించి చెప్పటానికి సాహసిస్తున్నది? వేలాదిమందిని ఆనాడు జైళ్ళలో నిర్బంధించి ప్రజాభిప్రాయాన్ని వారు ఆవిధంగా వ్యక్తం చేయడానికి ప్రయత్నించడం విచారంగా కన్పిస్తున్నది. లక్షలాది ప్రజలపై లాఠీచార్జిద్వారా, ఫయిరింగ్‌ద్వారా ఎంతో అమానుషచర్యలు గావించిన ప్రభుత్వం యీనాడు ప్రజాస్వామ్యం గురించి చెబుతున్నది. భారతదేశంలో ఎక్కడా కూడా ప్రివెన్టివ్ డిటెన్షన్ యాక్టును ఇంత విచ్చలవిడిగా ఉపయోగించిన ప్రభుత్వం లేదు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గురించిమాట్లాడుతున్నది. అంతేకాదు,మధ్యాంతర ఎన్నికలలో ప్రజాసమితి పక్షాన పోటీచేసిన 14 సీట్లలో మేము 10 సీట్లు గెలుచుకున్న సంగతి మీకు తెలుసు. మేము ఏ పరిస్థితులలో ఎన్నికలలో ప్రజల దగ్గరకు వెళ్ళామో; ఈ ప్రభుత్వ అధికార దురహంకారలకు, డబ్బుకు, లంచగొండితనానికి వ్యతిరేకంగా ఎలాటి క్లిష్టపరిస్థితుల్లో మేము ప్రజలముందుకు వెళ్ళామో తమకు తెలుసు. అయినా ప్రజలు సరైన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. అంతేకాకుండా యీనాడు ఆంధ్రదేశంలో గెలిచిన గెలుపును విజయానికి చిహ్నంగా చూపిస్తున్నారు. అధ్యక్షా, ఆంధ్రప్రాంతంలో వారు ఏఏ విధానాలవల్ల కాంగ్రెసు అభ్యర్థులు గెలిచారో తమకు తెలుసు.

(Mr. Deputy Speaker in the Chair)

ఆంధ్రప్రాంతంలో మధ్యాంతర ఎన్నికలలో గెలిచిన కాంగ్రెసుపార్టి వ్యక్తులవల్లనే ఆ గెలుపే ప్రజాస్వామ్యానికి, సామ్యవాదానికి రుజువు అయితే సామ్యవాదాన్ని నిలువెత్తు లోతున సమాధి చేయవలసి వుంది. యం. టి. రాజుగారు, మద్ది సుదర్శనంగారు, ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు, రామగోపాలరెడ్డిగారు, వీరి గెలుపే సామ్యవాదానికి చిహ్నంగా తీసుకోమంటే ఆచరణలో వారికి ఎంత విశ్వాసం వున్నదో ప్రజలకూ తెలుసు. తమకూ తెలుసు. అంతేకాకుండా ఈనాటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ గురించి చెబుతున్నది. ప్రభుత్వ పరిపాలనను సంస్కరణచేయాలని సెలవిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిసారీ చెప్పే మాట ఇది అధ్యక్షా. గవర్నరుగారి ప్రసంగంలో కాని, బడ్జెటు స్పీచ్‌లో కాని, ఓట్ ఆన్ ఎకౌంట్ సమయంలో కాని ప్రభుత్వ పరిపాలనను సంస్కరణ చేయవలసిన అవసరం వుంది అని చక్కగా వ్రాసి చెబుతారు. అసలు ప్రభుత్వము పరిపాలనను సంస్కరణ ఏవిధంగా చేస్తున్నది ? ఈ విషయములో వివరాలు మాట్లాడే ముందు స్పెసిఫిక్‌గా 4 పాయింట్స్ చెప్పదలచుకున్నాను. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీలో చెప్పినటువంటి రెవిన్యూబోర్డు రద్దు చేయండి, ప్రతిసారి చర్చించవలసిన అవసరము లేదు. అంతేగాకుండా, కాలమాన పరిస్థితులు మారుతున్నాయి, దేశవ్యాపితముగా పరిస్థితులు మారిన విధంగా ఆలోచిస్తున్నాము, లేజిస్లేటివ్ కౌన్సిల్ అక్కరలేదని రాజకీయంగా పెద్ద పెద్ద వ్యక్తులు చెప్పారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను రద్దుచేయవలసిన అవసరము యెంతైనా

వుందని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలను గురించి ఆలోచించినప్పుడు పంచాయతి రాజ్ వ్యవస్థ ఏవిధంగా వుందో ఆలోచించవలసిన అవసరము వుంది. పంచాయతి రాజ్ వ్యవస్థ నడుస్తున్నరీతిని గురించి మీ వెంగళరావు కమిటి ఒక అభిప్రాయమును వెల్లడించింది. కనీసము ఆ వెంగళరావు కమిటి అభిప్రాయాన్నికూడా పాటించలేనప్పుడు పంచాయతి రాజ్ వ్యవస్థలో - నిన్న అనసూయమ్మగారు చెప్పారు - యీనాడు పంచాయతి రాజ్ వ్యవస్థకు విద్యను, పాఠశాలలను పంతుళ్ళను అప్పజెప్పడము వల్ల ఎన్ని బాధలకు గురి అవుతున్నారో, యెంత యింటర్‌ఫియరెన్స్ అవుతుందో, ఎన్నెన్ని పరిస్థితులు వస్తున్నాయో వారు సెలవిచ్చారు-అటువంటి పరిస్థితులలో యీ పంచాయతి రాజ్ వ్యవస్థను మీరు నడుపలేరు. దానిని కూడా ఏదోవిధంగా మార్చవలసిన అవసరముంది. ఈనాడు వున్నటువంటి పద్ధతులలో నడిపిస్తే పంతుళ్ళ బ్రతుకులు పూర్తిగా బజార్లో పడ్డాయి-అక్కడ అన్ని గ్రూపులు కట్టబడి వుంటాయి-కాబట్టి యిది విద్యా విధానానికి అక్కర రావడము లేదు. సమాజములో పూర్తిగా పంచాయతి రాజ్ వ్యవస్థ అంటే పంచాయతీలు పెట్టుకునేదానికి వ్యవస్థ అయిపోయిందని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా కో-ఆపరేటివ్ వ్యవస్థల గురించి చెప్పాలి, కో-ఆపరేటివ్ వ్యవస్థలో ప్రజలకు రుణాలు యిస్తున్నామని అంటున్నారు, దానిని పటిష్టము చేస్తున్నామని చెబుతున్నారు. కో-ఆపరేటివ్ వ్యవస్థ గురించి నాకంటే ఎక్కువగా ఆర్థికమంత్రిగారికి తెలుసు-వారికి దానిలో అనుభవము వుంది, వారు దానికి యిదివరకు మంత్రిగా వుండిరి - వారిని నేను ఒక మాట అడుగుతున్నాను. మీ అనుభవములో కో-ఆపరేటివ్ వ్యవస్థ ఏవిధంగా నడుస్తున్నది ? ఈనాడు డిస్ట్రిక్ట్స్‌లో సెంట్రల్‌బ్యాంక్స్ ఎట్లా వున్నాయి? వాటి ఎరియర్స్ ఏమిటి? కోఆపరేటివ్ వ్యవస్థలో గ్రూపు రాజకీయాలు పూర్తిగా పేరుకొని పోయాయి. ఈనాడు కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు ప్రెసిడెంటుకు వ్యతిరేకంగా వున్న వ్యక్తికి గాని ఆ గ్రామానికి గాని అప్పుదొరికే పరిస్థితి వుందా? కాబట్టి కోఆపరేటివ్స్ ఫంక్షనింగ్ మీద ఒక జుడిషియల్ ఆఫీసర్‌ను వేసి ఆ వ్యవస్థను సంస్కరించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా అన్ని కమర్షియల్ బ్యాంక్స్ నేషనలైజ్ అయినవి పబ్లిక్ సెక్టర్‌లో నడుస్తున్నాయి. వీటిల్లో, యీ కోఆపరేటివ్ వ్యవస్థల్లో వున్నన్ని పేచీలు గాని చిక్కులు గాని లేవు. అవి నేషనలైజ్ అయిన తరువాత కొంత ఫంక్షనింగ్‌లో లోపాలు వున్నప్పటికి, యిన్ని చిక్కులు లేవని మనవి చేస్తున్నాను. వీలు అయినంతవరకు డబ్బును కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా యీనాడు రైతులకు అందించేట్లు చేస్తే బాగుంటుంది. ఆర్థిక శాఖామాత్యులు బడ్జెటును ప్రవేశపెడుతూ వచ్చే సంవత్సరము ఆశాజనకంగా వుంటుందని భావించి అంకెలు వేసి నమ్మించడానికి ప్రయత్నము చేస్తున్నారనే విషయము వచ్చినప్పుడు నేను, యింతవరకు మనము ఎంత వుత్పత్తి సాధించాము, యిన్ని సంవత్సరాల కార్యకలాపాలు ఏమిటి, వాటి గురించి ఒకసారి సమీక్షించవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మనకు వ్యవసాయము అన్నింటికంటే ప్రధానము, భారతదేశములోని జనాభా 100 కి 85 మంది వ్యవసాయముమీద ఆధారపడి వున్నారు. మనము అగ్రికల్చరల్ సెక్టర్‌లో స్వయంపోషకత్వం సంపాదిస్తేగాని వేరే సెక్టర్స్‌లో అభివృద్ధిని సాధించలేము. అగ్రికల్చరల్ ప్రొడక్షన్‌ను పెంచుకుంటేనేగాని యిండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కాదు. ఈ సందర్భములో యీ మధ్యకాలమునాటి అగ్రికల్చర్ ప్రొడక్షన్ గురించి మనవిచేస్తాను.

సోర్సెస్ ఆఫ్ వాటర్‌సప్లయి అండ్ ఏరియా యిరిగేటెడ్ - గవర్నమెంటు కెనాల్స్ క్రింద 64-65 లో 30 లక్షల 87 వేల 248 ఎకరాలు వుంటే 68-69 లో 34 లక్షల 12 వేల 14 ఎకరాలు వున్నవి—ట్యాంక్స్‌లో, 64-65 లో 33 లక్షల 12 వేల 867 ఎకరాలు వుంటే 68-69 వచ్చేనాటికి 19 లక్షల 11 వేల 31 ఎకరాలు మాత్రము వుంది. అదే విధంగా నెట్ ఏరియా యిరిగేటెడ్ కూడా మొత్తము ఫిగర్స్ చెబుతాను. 64-65 లో 78 లక్షల 3 వేల 82 ఎకరాలు వుంటే 68-69 లో 67 లక్షల 15 వేల 125 ఎకరాలు మాత్రము వున్నవి. అంటే దాదాపు 11 లక్షల ఎకరాల యిరిగేషన్ తగ్గింది. పర్సంటేజ్ ఆఫ్ టోటల్ ఏరియా ఆఫ్ క్రాప్స్ యిరిగేటెడ్ టు ది టోటల్ క్రాప్డ్ ఏరియా లెక్క చూచుకుంటే 64-65 లో 38.2 పర్సంట్ వుంటే 68-69 నాటికి 29 పర్సంట్ వరకు తగ్గింది. ఈ విధంగా ఎట్లా తగ్గుదల కన్పిస్తుందో ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా ఏరియా ఆఫ్ క్రాప్స్ యిరిగేటెడ్ విషయములో కూడా మనవి చేస్తాను.

రైస్ : 64-65 లో 78 లక్షల 3 వేల 107 ఎకరాలు వుంటే 68-69 లో 65 లక్షల 96 వేల 917 ఎకరాలకు తగ్గింది. ఆదే విధంగా టోటల్ సిరియల్స్ అండ్ మిల్లెట్స్, 64-65 లో 84,46,549 ఎకరాలు వుంటే 68-69 లో 75,20,692 ఎకరాలకు తగ్గింది. టోటల్ ఫుడ్ గ్రేన్స్ చూచుకుంటే, 64-65 లో 84,68,944 ఎకరాలు వుంటే 68-69 నాటికి 75,58,860 ఎకరాలకు వచ్చింది. తరువాత టోటల్ ఫుడ్ క్రాప్స్ : 64-65 లో 91,60,274 ఎకరాలు వుంటే 68-69 నాటికి 83,71,890 ఎకరాలకు తగ్గింది. టోటల్ ఫుడ్ అండ్ నాన్‌ఫుడ్ క్రాప్స్ 64-65 లో 95,13,747 ఎకరాలు వుంటే 68-69 లో 89,34,026 ఎకరాలకు తగ్గింది. ఇక వుత్పత్తిని గురించి చెప్పాలి. ప్రొడక్షన్ యిన్ టన్స్:

రైస్ : 67-68 లో 46,73,630 టన్నులు వుంటే 68-69 వచ్చేనాటికి 35,08,438 కు తగ్గింది. జవార్ మాత్రము కొద్దిగా పెరిగింది : 67-68 లో 11,97,514 వుంటే 68-69 లో 12,77,460 వుంది. మేజ్: 67-68 లో 2,57,371 టన్నులుంటే 68-69 నాటికి 2,47,375 లకు తగ్గింది. టోటల్ మిల్లెట్స్ అండ్ సీరీల్స్ 67-68 లో 69,14,676 వుంటే 68-69 లో 56,68,665 టన్నులు వున్నది. ఈ విధంగా ప్రతి ఫిగర్‌లో తగ్గుదల కన్పిస్తున్నది.

గ్రౌండ్‌నట్ : 67-68 లో 12,92,463 టన్నులు వుంటే 68-69 నాటికి 8,84,613 లకు తగ్గింది. అంతేగాకుండా పర్ ఏకర్ యావరేజ్ కూడా తగ్గింది. టోటల్ తగ్గినప్పుడు అది కూడా తగ్గుతుంది. రైస్ విషయములో మనవిచేస్తాను. 64-65 లో 1291 ఎల్.బీస్.పర్ ఏకర్ యావరేజ్ వుంటే 66-67 లో 1185 ఎల్.బీస్.పర్ ఏకర్ యావరేజ్ వుంది. ఈ సందర్భములో యింకొక విషయము మనవి చేయవలసిన అవసరము వుంది. డెవలపింగ్ కంట్రీస్ అన్నప్పుడు మనకన్నా ఋతుపవనాలు గాని వర్షపాతముగాని ఎన్నో విధాల తక్కువ వున్న దేశాలతో, మెక్సికో గాని, చైనా గాని అర్జంటైనా గాని, ఈజిప్టుగాని, వీటితో పోల్చి చూస్తే ప్రొడక్షన్‌లో పర్ ఏకర్ యావరేజ్ మనది చాలా తక్కువగా వుందని మనవి చేస్తున్నాను. వారందరు 1600 ఎల్.బీస్.పర్ ఏకర్ యావరేజ్ ప్రొడక్షన్‌లో వుంటే మనము 1200 కూడా చేరుకోలేని పరిస్థితులలో వున్నాము.

యీ పరిస్థితులు ఇలాగెందుకున్నాయనేది చూడాలి. ఈనాడు కోట్ల రూపాయలు ఇరిగేషనుపయిన విద్యుశ్ఛక్తి పయిన రిగ్సు పయిన ఖర్చుచేసిన తరువాత ఉత్పత్తి ఎందుకు పెరగడంలేదు. దానికి కారణాలు ఏమిటి అనేవి సీరియస్‌గా ఆలోచించ శ్రద్ధవహించాలని కోరుతున్నాను. ముఖ్యంగా యీనాడు ప్రొడక్షను పయిన ప్రొడక్షను ఓరియంటెడ్ పాలసి లేదు. రయితు పరిస్థితులు అడిగేవారు కూడాలేరు. ఇండస్ట్రియల్ ప్రొడక్షనుకు ఎట్టి సౌకర్యాలు కలుగచేస్తున్నారో అట్లాగే గ్రామాలలో ఉన్న రైతాంగానికి అటువంటి సౌకర్యాలు అందచేస్తున్నరా అంటే లేదు. ఏదయినా ఉత్పత్తి అయితే ఆ ఉత్పత్తిపయిన అతనికి ఏమి ఇస్తున్నాము, అతడు ఉత్పత్తి చేసిన దానిపయిన ఖర్చులు పెట్టుబడి తీసుకుని దానిపయిన ధర నిర్ణయిస్తారు. అదే దృష్టితో ఏపాలసి ప్రకారం రయితులకు ధర నిర్ణయిస్తున్నారని అడుగుతున్నాను. ఈనాడు రయితులకు కన్‌సుమర్ ఓరియంటెడ్ ప్రయిసు ఉందా అంటె లేదు. అతను కన్‌నుమర్‌గా ప్రొడక్షను ఓరియంటెడ్ ప్రయిసులో కొని అదే దానిపయిన పెట్టుబడి పెడుతున్నాడు. తిరిగి అమ్మకానికి వచ్చేసరికి కన్‌సుమరు ఓరియంటెట్ ప్రయిసుకు అమ్ముతున్నాడు. అంటె అమ్మబోతె అడివి కొనబోతె కొరివి లాగ ఉందన్నమాట. యీనాడు రయితులకు ప్రొడక్షనుకు ఇన్‌వెస్టుమెంటు పయిన బ్రతకలేడు. అతనికి ధరకు, పాలసి నిర్ణయించక పోతే ఉత్పత్తి ఎలా సాధిస్తాడు. ఈనాడు మన రయితులకు అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువ ధరకు ఎరువులు కొనవలసి ఉంది. యునైటెడ్ స్టేట్సుకంటె రెట్టింపు ధరకు మనదేశపు రయితు ఎరువులు కొంటున్నాడు, పాకిస్థాను తన రయితులకు చాలా తక్కువ ధరకు ఎరువులు సప్లయి చేస్తున్నది. పండిన పంటకు ఏ విధమయిన ధర నిర్ణయించరు. ప్లక్చ్యుయేషనులో ఎప్పుడయినా ఎక్కువధర పలికితె అది మార్కెటుకు పోతుందికాని రయితులకు రాదు, యీ విషయంలో లెనిను మహాశయుడు చెప్పిన నాలుగు ముక్కలు చెబుతాను. In :921 four years after the October Revolution, the whole Soviet system was faced with collapse of the catastrophic fall in material production. This failure was caused, apart from the wars internal aud external, through the following of what, with the benefit of hindsight, can only be described as the most fanciful policies designed to establish instant communism. In the circumstances, the great Lenin himself threw to the winds all those priorities and objectives for which he had worked all his life and started the New Economic Policy, the one and only object of which was to incrcase production in the shortest possible time ; and for doing which no means, including private enterprise and concessions to foreign capitalists, was excluded, even though these were anathema to the communist theology.

The aim was 'at all costs to increase the quantity sf product'- "We, have no right," Lenin said, "to forgo the opportunity of immediately improving the condition of the workers and peasants, for our impoverishment makes it essential." యీనాడు మీకు ప్రొడక్షను ఇంక్రీసు చేయడానికి పథకము ఉన్నదా అని అడుగుతున్నాను. ఏదో రయితుకు ఇదిజేస్తున్నాం అనే స్లొగన్ ఓరియంటెడ్‌గా చేప్పే మాటలు వలన ఉత్పత్తి పెరగదు, ఉత్పత్తి పెరగడానికి సరయిన మార్గాలు చూపించాలి, ఏదో ఒకటి రెండు ఎకరాలు పంచినంత మాత్రాన కష్టపడకుండా ఉత్పత్తి పెరగదు. అతనికి ఎరువులకు, విత్తనాలకు, నాగలి, ఎడ్లుకొనడానికే పెట్టుబడి కావాలి. ఇటువంటి అవకాశాలు కల్పించి అతను బ్రతకడానికి ఏమయినా వీలు కల్పిస్తు

న్నారా అని ప్రశ్నిస్తున్నాను. యీ సందర్భంలో బి. కె. నెహ్రూ వ్రాసిన సైజ్ అవ్ ది ఫారమ్ పయిన చెబుతాను. "The ever increasing smallness of the agricultural unit is simlarly regarded as automatically of benefit to the weaker sections of the community. It is well-recognised that the reduction in size of the unit of cultivation, which is already small, reduces rather than increases productivity."

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— అగ్రికల్చురల్ ప్రయిసు రిడక్షను ప్రొడక్షనుకు దారితీయదు. ఇది ఎకనమిస్టులు చెబుతారు.

శ్రీ టి. పురుషోత్తమరావు: — నేను కాదనడం లేదు. ఎలక్ట్రిసిటీ విషయం ఉంది. ఆంధ్రప్రదేశలో 27 వేల గ్రామాలుంటె—ఏడువేల గ్రామాలకు మాత్రమే ఎలక్ట్రిసిటీ ఇచ్చారు. నిన్న మొన్న సెపరేట్ స్టేట్ అయిన హరియానా రాష్ట్రంతో సెంట్ పరశెంటు రూరల్ ఎలక్ట్రిఫికేషను చేశారు. అంటె హరియానా స్థాయికి మనం చేరాలంటే కనీసం 20 సంవత్సరాలు పడుతుంది. ఏదో ఒకటీ రెండు ఎకరాలుగాని 100 ఎకరాలుగాని ఉన్న రయితు మోటారు పయిన వ్యవసాయం చేసుకోవాలంటే అతను 20 సంవత్సరములు వేచి ఉండాలన్నమాట. మనలకు రిసోర్సెస్ లేవా అంటె ఉన్నవి. కాని మనకు డిస్ట్రిబ్యుటింగు పాలసి లేనందువలన ఇలాగ జరుగుతున్నది. తరువాత మిల్క్ ప్రొజక్టు విషయం. 65-71 మధ్యలో విజయవాడలో 4 చిల్లింగ్ సెంటర్సు, గుంటూరులో 8 చిల్లింగ్ సెంటర్సు, ఎర్పాటు చేస్తే తెలంగాణ హైద్రాబాదుకు సరయిన రేషియోలో యీ చిల్లింగ్ సెంటర్సు ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను. తెలంగాణ రిజినల్ కమిటి ద్వారా ప్రజలు అడిగితే ఇక్కడా అక్కడా పెటతామంటె చాలదు, తరువాత అగ్రికల్చరల్ మంత్రిగారు వచ్చాక అధికారుల లోను సిబ్బందిలోను ఆందోళనగా ఉంది. ప్రమోషనులు వగైరాలు మంత్రిగారి బంధువులకే ఇస్తూ అశ్రిత పక్షపాతం పాటిస్తున్నారు అని ఉద్యోగులు అందోళన చెందుతున్నారు. కాబట్టి వారు సరయిన న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. ఫ్లడ్ ఆపరేషను వర్క్సుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానిలో తెలంగాణకు సరయిన షేరు ఇవ్వాలి. ఆపెక్సు బాంకుద్వారా 50 లక్షల రూ. లు పశువులు వగయిరాలు కొనడానికి ఇస్తున్నదానిలో తెలంగాణకు డ్యు షేరు ఇవ్వాలని కోరుతున్నాను. ఇండస్ట్రీస్ విషయంలో వెనుకపడ్డ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషిచేసెట్లుగా చూడాలి. ఒక సర్వే కేంద్రం వేయాలి. తెలంగాణలో 6 జిల్లాలు, రాయలసీమలో 2 జిల్లాలు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుకు తీసుకోవాలని కేంద్రప్రభుత్వానికి సూచించి ఒక ప్రణాళికను 'ప్లానును కేంద్రానికి పంపించకుండా ఎందుకు కూర్చున్నారని అడుగుతున్నాను. ఈ విషయం బడ్జటులో అసలు చెప్పలేదు. వీకర్ సెక్షన్సు గురించి బడ్జటులో చెప్పినదే చెప్పి చెప్పినది చెప్పకుండా చెప్పారు. ఈ విషయంలో నేను ఒకటి అడుగుతున్నాను. వీకర్ సెక్షన్సుకు 10 కోట్ల రూపాయలు ఎల్.ఐ.సి. నుంచి తీసుకొని హౌసింగు ఫెసిలిటీసు కోసం హరిజనులకు, షెడ్యూల్డు ట్రైబ్సుకు ఇస్తామనడం తప్పితే మీరు ఇంకా ఏమి చేశారని అడుగుతున్నాను, అదేకాకుండా గిరిజనులకు ఒక కార్పొరేషను ఉన్నది. దాని వ్యాపారం 2 కోట్ల రూపాయలతో ఉన్నది. 23 లక్షల రూపాయలు ఎల్.ఎమ్.బి. ద్వారా రైతులకు ఇళ్ళ స్థలాలు కలగచేస్తున్నాము దానికి ప్రభుత్వం సెక్యూరిటీ ఇస్తుందని చెప్పినారు. చాలా సంతోషము. కాని ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో సెక్యూరిటీ తీసేసినప్పటికి కూడా ఎడ్మినిస్ట్రేటివ్ పద్ధతులలో

లాండు మార్టిగేజ్ బ్యాంకు ద్వారా ఒక హరిజనుడు అప్పుతీసుకోగలడా? దానిలో మంత్రి గారిని ఈ షార్టు టెరమ్ లోన్సు ఏకాని, లాంగ్ టెరమ్‌లోన్సు ఏగాని యెంతమందికి ఇచ్చి నారో దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. వీకర్ సెక్షన్సు పేరు యెత్తినప్పుడు ఈనాడు యు.ఎస్.ఎలో ఏదైతే పాలసీ ఉన్నదో అమెరికన్ పి.యల్. 480 పాలసీ మాదిరిగా ఉన్నదంటే అది వాస్తవానికి దూరంకాదు. ఇది కేవలం సమాజానికి అట్టడుగున ఉన్న వారిని స్వయంపోషకులుగా చేయడానికి చేసిన ప్రణాళిక కాదని నేను మనవిచేస్తున్నాను. మీరు ఈ వేళ ఇన్నికోట్ల రూపాయలు ఖర్చుపెడతామని చెబుతున్నారు. ఈ ఖర్చుద్వారా అసలు స్వయం ప్రతిపత్తి యెలా జరుగుతుందో చెప్పవలసిన అవసరం ఉంది. మరి ఈ విషయాలన్నీ కేవలం ఏవో దానాలు చేస్తున్నాము. ధర్మాలు చేస్తున్నాము వెనుకటి రాజులు దానాలు చేసినట్టుగా అనే పద్ధతిలో యీ ప్రణాళిక ముందుకు పోదు. వీకర్ సెక్షన్సుకు ఏ విధమైన న్యాయం జరగదని నేను మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో వెనుకబడ్డ తరగతుల విషయం కూడా ఒకటి చెప్పవలసి ఉంది. బహుశా బ్యాక్‌వర్డు క్లాసెస్ ప్రజలందరూ ఒకేసారి సమాజంలో పైకి వచ్చినారని తలచారా? వాళ్ళకు యీ ప్రభుత్వంయొక్క సహాయం అవసరంలేదని భావించారా? వాళ్ళ బ్రతుకు తెరువులకోసం యీ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం లేదని మీరు నిర్ణయానికి వచ్చినారా ? ఈ విషయంలో ఒక్క నయాపైసా పెట్టుబడి పెట్టకుండా ఈనాడు వెనుకబడిన తరగతులకు కొన్ని స్కీమ్సుక్రింద సహాయం చేసేటటువంటి పద్ధతికూడా ఉంది. ఇప్పుడు దానికి త్రిలోదకాలు ఇస్తున్నారు. మత్స్యపరిశ్రమ గురించి చెబుతున్నారు. ఈనాడు మీరు మత్స్యపరిశ్రమ పేరు క్రింద ఆ వృత్తిలో బ్రతుకుతున్న జనానికి అందరికీ సొసైటీలద్వారా మొత్తం మనరాష్ట్రంలో ఉన్నటువంటి కుంటలుగాని, చిన్న చెరువులుగాని, పెద్ద చెరువులు గాని వాళ్ళకు ఇచ్చేసి దానిక్రింద వాళ్ళకు మిడిల్ మెన్ లేకుండా వాళ్ళు బ్రతికే అవకాశం యెందుకు ఇవ్వరని నేను అడుగుతున్నాను. ఈనాడు కోస్టా ఏరియాస్‌లో ప్రైవేటు కంపెనీల ద్వారా అభివృద్ధి చేస్తామంటున్నారు. మీరు ప్రైవేటు కంపెనీల ద్వారా అభివృద్ధి చేయకుండా అక్కడ ఉన్నటువంటివారికి సొసైటీలద్వారా గాని మరేవిధంగా గాని అక్కడ ఏర్పాటుచేసి పెట్టుబడి ఇచ్చి వాళ్ళకు టెక్నికల్‌గా సహాయంచేసి వాళ్ళకు అన్నివిధాలా సౌకర్యాలుచేసి వాళ్లను స్వయంపోషకులుగా మీరు యెందుకు చేయరని అడుగుతున్నాను. అంతేకాకుండా ముఖ్యంగా గీత పారిశ్రామికుల గురించి యీనాడు మీ విధానం ఏదైతే ఉందో అది చాలా అభివృద్ధి నిరోధకంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే యీనాడు సొసైటీలు పెట్టుకొని ముఖ్యంగా మనరాష్ట్రంలో వాళ్ళ స్వయంపోషకత్వంలో వాళ్ళు బ్రతకగల పరిస్థితి వచ్చింది. ఈనాడు మీరు దానికి వ్యతిరేకం చేస్తున్నారు, దీనికి అసలు ఒక్క నయాపైసా కూడా పెట్టుబడి పెట్టనవసరంలేదు. ఒకసారి గనుక కలెక్షన్సు చూసుకుంటే సహకార సొసైటీలద్వారా ఒక్కపైసా కూడా బకాయిలేదు. ఈనాడు మనరాష్ట్రంలో గీతా పరిశ్రమలు చాలా విజయవంతంగా నడుస్తున్నాయి. అయితే మీరు వాళ్ళను ప్రోత్సహించడంలేదు. అంతేకాకుండా యీ సందర్భంలో ఒక విషయం తమ దృష్టికి తీసుకొని రావలసి ఉంది. ది. 2-8-1971 నాడు ఆఫీసు ఆఫ్ ది బోర్డు ఆఫ్ రెవిన్యూ, ఆంధ్ర ప్రదేశ్‌నుంచి విఠల్‌రావుగారి ద్వారా ఆక్షన్ చేయడానికి లెటరు ఇస్యూ అయింది. అప్పుడు గ్రూపులలో ఇన్‌క్లూడ్ చేయనటువంటి గ్రామాలు ఈనాడు హఠాత్తుగా వరంగల్లులో 21 గ్రామాలు, వరంగల్ గ్రూపులో ఎందుకు ఇన్‌క్లూడ్ చేశారని అడుగుతున్నాను. ఈనాడు గ్రూప్సును విభజించి చిన్నవారికి, సొసైటీలకు ముఖ్యంగా వృత్తి చేస్తున్నవారికి మీరు

సహాయద చేస్తామని చెప్పి ఈ విధంగా తద్విరుద్ధంగా గ్రూపులను ఎందుకు చేస్తున్నారు. పెద్ద పెద్ద గ్రూపులను చేయడంవల్ల ఎవరికి లాభంవస్తుందో నాకు చెప్పండి. ఈనాడు 21 గ్రామాలు వరంగల్ గ్రూపులో కలిసితే ఎవరైనా చిన్న గీత పారిశ్రామికుడు పోయి పొల్గొనే పరిస్థితి ఉన్నదా? మీరు ఈ విధంగా మధ్య దళారీలను పోషిస్తున్నారు. నిజమో, అబద్ధమో తెలియదుగాని గ్రూపులను విడదీయడంవల్ల 50 లక్షల రూపాయలు యీ కాంట్రాక్టర్లు ఈ ప్రభుత్వానికి ఎలక్షపంచ్ క్రింద ఇచ్చారు, ఇస్తున్నారు అనే ప్రచారం ఉంది. ఆ విషయం నిజమో కాదో కూడా మీరు చెప్పవలసి ఉంది. ఈ రాష్ట్రంలో యెన్ని గ్రామాలలో యీనాడు సొసైటీలు ఉన్నాయో వాటన్నింటికి యెన్ని రోజులలో మీరు ఇస్తారో చెప్పవలసిన అవసరం ఉంది. వారికి న్యాయమైన యీ నాలుగు కోర్కెలను చేయమని మనవి చేస్తున్నాను. మీరు ఒప్పుకోవాలని కూడా కోరుతున్నాను. 1. పెద్ద గ్రూపులను తిరిగి ఏర్పాటు చేయవద్దు, 2. మహాపూజ్ పద్ధతి రద్దుపరచాలి 3. సహకార సంఘాలకు మామ్లాలను ఇవ్వాలి 4. సహకార సంఘాల రెంటల్సు పెంచటం నిలిపివేయాలి. ఇవి కనీసం న్యాయమైన కోర్కెలు. ఈ కోర్కెలను కాలనిర్ణయం చేసి 2, 3, సంవత్సరాలలో అమలు చేస్తామని చెప్పవలసిన అవసరం ఉంది. అంతేగాకుండా యీనాడు మనదేశంలో ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యాగాని రాజకీయాలలో ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యాగాని మనం సిద్ధాంతాలు బాగా చెబుతున్నాము. కాని ఏవిధంగా ఆ ఇంప్లిమెంటేషను జరగాలి అనే ఆలోచనలేదు. ఈనాడు మన అభివృద్ధి నిరోధానికి ఎన్ని పేర్లు చెప్పినా ఒక్కటే రుగ్మత ఏమిటంటే ఎఫెక్టివ్, హానెస్టివ్, పెర్ఫెక్టివ్ ప్రభుత్వం లేదు. ఈనాడు మన రాష్ట్రంలో అటువంటి ప్రభుత్వం, మిషనరీని మనం సృష్టిస్తే యీనాడు ఉన్నటువంటి మన గందరగోళ పరిస్థితులు 5 సంవత్సరాలలో నెరవేరకలుగుతాయని బల్లగుద్ది చెప్పకలుగుతాను. ఈ విషయంలో ముఖ్యంగా యీనాడు సొసైటీలో పీడిస్తున్నది కరెప్షన్. కరెప్షను అంటే ఇది కేవలం వ్యక్తిగతంగా స్కేండల్ క్రియేట్ చేయడానికి చెప్పేది కాదు. కాని యీనాడు మన సమాజంలో ఉన్న పరిస్థితిని నగ్నంగా అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేయాలి. ఈనాడు మనరాష్ట్ర శాసనసభలో యీ 5 సంవత్సరాలలో ఇది ఆఖరి బడ్జెట్ సెషను. మనం ఇప్పుడు 5 సంవత్సరాల చరిత్ర కనుక జ్ఞాపకం చేసుకుంటే నిర్దిష్టమైనటువంటి యెన్ని టార్గెట్సు యీ మంత్రిమండలికి వ్యతిరేకంగా వచ్చినాయో తెలుస్తుంది. ఏమి కాన్షెస్‌నెస్ కూడా లేకపోతే ఏమి చేయాలి. మీరు కనీసం దీన్ని తగ్గించడానికి స్పెసిఫిక్ ప్రయత్నం చేస్తామనే పంథాలో కూడా లేకపోతే ఏమి చేయాలని అడుగుతున్నాను. పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ మన రెవిన్యూ మినిష్టరుగారు గురించి వారు వ్యవసాయశాఖా మాత్యులుగా ఉన్నప్పుడు ఒక రిపోర్టు ఇచ్చింది. దీనిలో మీ కాంగ్రెసు శాసనసభ్యులు కూడా ఉన్నారు. మిత్రులు రత్నసభాపతిగారు ఏదో ఒక స్పెసిఫిక్ ఎలిగేషన్ చేయడం జరిగింది. శ్రీ తిమ్మారెడ్డిగారి మీద ఫెర్టిలైజర్సు ఎలెగేషను గురించి మన చీఫ్ మినిష్టరుగారు, ఇ.వి. రామిరెడ్డిగారిని ఎంక్వైరీ వేశామని చెప్పారు. మరి ఎంక్వైరీ రిపోర్టు ఏమైందని అడుగుతున్నాను. ఆ ఎంక్వైరీ రిపోర్టు బడ్జెట్‌మీద రిప్లయి ఇచ్చేలోగా చెప్పగలుగుతారా? దానిలో ఉన్న అంశాలను అన్నా వారం, పదిరోజులలో శాసనసభా బల్లమీద ఉంచుతారా అని అడుగుతున్నాను. మనం చాలా విచిత్రమైన పరిస్థితులలో బ్రతుకుతున్నాము. వీరు ఎడ్మినిస్ట్రేటీవ్ రిఫారమ్సు తీసుకొని రావాలనుకొంటున్నారు. మనం పొలిటికల్ కరప్షనును ఎదుర్కోలేము. దానిని ఎదుర్కొనడానికి ప్రయత్నాలు ఏమీ చేయలేము. అంతవరకు ఎడ్మినిస్ట్రేటీవ్ రిఫారమ్సు మాత్రం చేయలేము. దానిలో కూడా కరప్షన్ ఆపలేము.

అధ్యక్షా ఇది ఇలస్ట్రేటెడ్ వీక్లీలో వచ్చింది. అది ఎంత స్టేండర్డు పేపరో తమరందరికి తెలిసినదే. ఈ పేపర్లో తిమ్మారెడ్డిగారిని ఫోటోను చూసే భాగ్యం కలిగింది. అయితే దీనిలోని 4 మాటలు చదువుతాను.

'Illustrated Weekly'

What's money for the Revenue Minister.

Shri P. Thimma Reddi, Revenue Minister of Andhra Pradesh celebrated recently the wedding of his fourth daughter with the son of one M.L.A from Kalahasti at Tiruchanur near Tirupati. The pendal was big enough to accommodate 1000 guests and it was constrncted at a cost of Rs 60,000/-. Various public departments worked for 10 days exclusively to provide all amenities at the sire Vast resources of Tirumalai Tirupathi Devastanam were also commandered for the occasion.'

మహారాష్ట్ర శాసనసభ్యులు కూడా వచ్చారు. బ్రహ్మాండమైన పెళ్ళిపందిరి వేసి మర్యాదలు జరిపించారని కూడా చెప్పారు. ఫతేమైదాన్ అంతా ఒక పబ్లిక్ మీటింగు క్రింద నడుస్తున్నది. అక్కడ ఢిల్లీలో కూర్చున్నవారు యిక్కడవారు అందరూ చూస్తున్నారు. మన ఆర్థికమంత్రి శ్రీ చౌవాన్‌గారు కూడా వచ్చారు. నేను ఎవరిపైన నిందారోపణ చేయడం కాదు. ఈ విషయాలను గురించి తగ్గించడానికి మీరు ఏ విధమైన మిషనరీని సృష్టించారని నేను అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండుమీద జరిగినటువంటి వ్యవహారం మీకు తెలియనిది కాదు. ఈ విషయంలో మీరు హరిప్రసాద్‌గారి మీద, ధర్మ తేజాగారిమీద పెట్టినట్లు కేసు పెట్టినారు. ఈ సందర్భంలో కేసు వారిపైన ఎందుకు పెట్టాలి. ఎన్ని సంస్థలద్వారా యీ టిక్కట్లు అమ్మబడ్డాయి. ఈనాడు సుమారు 80 సంస్థలు యీ టిక్కట్లు అమ్మాయి. దానిలో 20 మంది కలెక్టర్లు ఉన్నారు. ఐ. జి. పి. ఉన్నాడు. ఇంకో ఎన్నో సంస్థలు ఉన్నాయి. ఈనాడు ఏదైతే ఎంక్వయిరీ జరుపుతున్నారో ఆ ఎంక్వయిరీ న్యాయంగానూ నిష్పక్షపాతంగానూ జరపగలరా అని అడుగుతున్నాను. అందుకే దీనికి ఒక జుడీషియల్ ఎంక్వయిరీ హైకోర్టు జడ్జిచేత చేయించాలని కోరు తున్నాను. దాంట్లో మీరు ఎవరిమీద కేసు పెడుతున్నారో వాళ్ళను డెలిబిరేటుగా విడిచి పెడుతున్నారని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ నాటక సంఘ అధ్యక్షులు తిమ్మారెడ్డి గారిని కదా? వీళ్ళ పొరపాట్లు ఎందుకు బయటకు తీసుకురాలేదు. పొట్టి శ్రీరాములు హోమియోపతి మెడికల్ కాలేజీ విషయంలో ఏమి జరిగింది? దాని అధ్యక్షులు వెంగళరెడ్డి గారు కదా? మరి వారంతా పెద్దమనుషులు కూడా? ఈ సంస్థలనుంచి వారు యెంత కమిషన్ తీసుకోలేదు. ఇంకా ఎన్నెన్నో బయటికి తీసుకురావలసిన అవసరం ఉంది. విశ్వసాహితీ ఆర్గనైజేషన్ పోతుకూచి సాంబశివరావుగారు అనే ఆసామీ పేరుమీద డబ్బు యిచ్చారు. అసలు ఆ ఆర్గనైజేషన్ ఉన్నదా అని అడుగుతున్నాము. కేవలం బోర్డులు, పేర్లుపెట్టుకొని పబ్లిక్‌మనీ, పబ్లిక్‌టాక్సు యీ విధంగా మీయొక్క కావలసినవారికి, వెంబడితిరిగేవారికి వినియోగించితే, యీ సమస్యలు పరిష్కారం అవుతాయా? అంతేకాకుండా నరశింహారావు గారు చెప్పినట్లు అది వాస్తవం. ఇది స్కాండల్‌గా ఈ సభ తీసుకోవచ్చు. నిజం చెప్పినా అబద్ధం చెప్పినా దానిని సీరియస్‌గా తీసుకోవాలి. పార్లమెంటును హవుస్‌ను యీ పరిస్థితికి మీరే తీసుకు వచ్చారు. ఒకనాడు ఆల్కహాల్, ఒకనాడు రైస్ పరిమిట్లు, ఒకనాడు ఆయుర్వేదమందులూ వీటన్నింటితో మరి అంబర్జ్మెన్ విధానంమీద యెంతవరకూ

యీ ప్రభుత్వానికి నమ్మకం ఉన్నది. సంతానం కమిటీ రిపోర్టు అనుసరించి పొలిటికల్ కరప్షన్‌ను ఎరాడికేషన్ చేయడంలేదు. ఈ విషయాలు ప్రజల ముందుకు తీసుకు రావడం లేదు. ఆ సంతానం కమిటీ రిపోర్టును యెందుకు యింప్లిమెంటు చేయడానికి ఆలోచిస్తున్నారు. 20 సంవత్సరాలు క్రింద బజార్లో తిరిగినవాడు లక్షాధికారులు అయిన విషయం వాస్తవం కాదా? ఈ కోటానుకోట్ల రూపాయలూ లక్షల రూపాయలు బ్లాక్‌మని ఎక్కడ నుంచి వచ్చింది. యీనాడు వైట్‌మనీ బ్లాక్ మనీ, బ్లాక్ మనీ వైట్ మనీ చేయించే ప్రభుత్వం ఎడ్మినిస్ట్రేషన్ గురించి మాట్లాడుతోంది. కౌంటర్ ఫీట్ నోట్ల విషయంలో డైరెక్టుగానో యిన్‌డైరెక్టుగానో యిన్వాల్వ్ అయినవి కొన్నివందల సంఘటనలు ఈనాడు సమాజంలో ప్రెస్ ద్వారా, ప్రజల ద్వారా శాసనసభ ద్వారా మనముందుకు వచ్చాయి. సంతానం కమిటీలో చెప్పినట్లు అంబర్స్‌మెన్‌లాంటిది సృష్టించి అపోజిషన్ ద్వారా ఆలోచించి ఈ ప్రభుత్వానికి అతీతంగాఉన్న సంస్థను ఉంచవలసిన అవసరం ఉన్నది. ఇకరైల్వే శాఖా మంత్రి శ్రీ హనుమంతయ్యగారు చెప్పిన విషయం మి దృష్టికి తీసుకు వస్తున్నాను. "Mr. K. Hanumanthiaia, Union Minister for Railways, Government of India, told at the A.I.C.C. New Delhi on 8-8-1963 that with a few lakhs of rupees he can become a Chief Minister and with a few crores of rupees he can snatch the Prime Minister's post" అదే విధంగా యీనాడు ఉన్నటువంటి పొలిటికల్ కరప్షన్ యెవరో కాదు ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు చేస్తున్న యీ కరప్షన్ విషయంలో దీనిని అరికట్టడానికి మనం సీరియస్‌గా ఆలోచించాలి. సెంట్రల్ ఇంటిలిజెన్సు కమిషనర్ శ్రీ శ్రీనివాసరావుగారు చెప్పిన విషయాలు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. "Mr. Sreenivasa Rao, Central Vigilance Commissioner: Without tackling political corruption it was not possible to root out dishonesty from the administration. He told the Press Conference in Madras in 1966 July that without a proper machinery to deal with corruption at the political level, the Vigilance Commissioner would not be able to function with full effectiveneas." మనం వీకర్ సెక్షన్స్‌కు సహాయంచేస్తాము. అప్ లిఫ్ట్ చేస్తాము, డిస్పారిటీస్ తగ్గిస్తాము అని నినాదాలు చేస్తున్నాము. ఈ నినాదాలు చేసి వాటని మీరు రుజువు చేయాలంటే ఎంతో నిజాయితీ గల ప్రభుత్వం కావాలి. తెలంగాణా విషయం మరొకసారి మి ముందుకు తీసుకువస్తాను. ముఖ్యమంత్రిగారు గవర్నర్యు అడ్రసు పై మాట్లాడుతూ శలవిచ్చారు. తెలంగాణా ప్రజాసమితి తెలంగాణాను వదలుకొన్నందుకు చాలా సంతోషం. వ్యక్తుల గురించి ఏమి మాట్లాడదలచుకోలేదు. ఈనాడు తెలంగాణాలో ఉన్న ఫీలింగు తీసుకోండి. ముఖ్యంగా బెంగాల్‌దేశ్ సమస్యను గురించి ముఖ్యమంత్రిగారు దగ్గరనుంచీ ప్రధానమంత్రిగారు దాకా పదేపదే చెబుతూ ఉంటారు. ఈ తెలంగాణా సమస్యకూ బెంగాల్ కాందిసీకుల సమస్యకూ పోలికలేదా అని అడుగుతున్నాను. బంగ్లాదేశ్-తెలంగాణా సమస్యను ఏవిధంగా యీ రెంటినీ విభజిస్తూన్నారని అడుగుతున్నాను. యీ ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రిగారిని కూడా దయచేసి కళ్ళు తెరవండి అని మనవి చేస్తున్నాను. మహానుభావులు మహానాయకులు చెబుతున్నారు. అసలు ఇంటగ్రేటడ్ స్టేట్ అంటే అర్థం ఏమిటని అడుగుతున్నాను. ఈనాడు హిందీభాష మాట్లాడేవారు 4 రాష్ట్రాలు ఉంటే తెలుగుభాష మాట్లాడేవాళ్ళు రెండు రాష్ట్రాలు అయితే ఏవిధంగానూ సంస్కారానికి, సభ్యతకుగాని వ్యతిరేకం అవదని నేను మనవిచేస్తున్నాను ఈనాడు తెలుగు

భాష మాట్లాడేవారు రెండు రాష్ట్రాలు అయితే మనదేశానికి వ్యతిరేకం కాదని, కానిస్టి ట్యూషన్‌కు వ్యతిరేకంకాదని చెబుతున్నాను. దేశభద్రతకు యీనాడు వ్యతిరేకం కాదని మనవిచేస్తున్నాను. అధ్యక్షా యీ విషయాలలో ఏదో రాజకీయాలు పూనుకున్నవారు ఏదో ఢిల్లీలో కానీయండి, హైదరాబాదులో కానీయండి కేవలం రాజకీయంగా కేవలం నాయకు లను తృప్తిపరచాలని పరిష్కారం చేస్తాము అనుకుంటే అది అబద్ధము అని మనవి చేస్తున్నాను. అయ్యా, ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతమునుంచి వచ్చినవారు మమ్ములను సహృదయముతో ఆలోచించడానికి ప్రయత్నించండి. మమ్ములను కాస్తా మీలో చేర్చుకో డానికి ప్రయత్నం చేయండి. అంటే ఆంధ్రప్రదేశ్‌లో ఏవిధంగా కూడ యీనాడు రెండు రాష్ట్రాలు కూడ కలసిమెలసి బ్రతకలేవు, అది సమాజములో అంత వేరుకుపోయింది. ఈనాడు మీరు ప్రజాభిష్టాన్ని గుర్తించండని కోరుతున్నాను. ఇది at any cost integrated State అంటే బహుశా మీ హృదయములో విశ్వాసము ఉండి మీరు బాధ పడుతూ అనవచ్చును, వ్యక్తిగతంగా నేను అనడంలేదు. కాని మీరు దయచేసి తెలంగాణా ప్రాంతమంతా తిరిగి చూడండి, తెలంగాణా ప్రాంతములో ఉన్నటువంటి గ్రామ ప్రజలతో కనీసం ప్రయత్నంచేసి మాట్లాడండి. ఏవిధంగా యీనాడు తెలంగాణా ప్రాంతములో ఈ ఆంధ్ర పాలకత్వానికి, ఈ ఆంధ్ర నాయకత్వానికి వ్యతిరేక భావము ఉన్నదో గుర్తించండి. కాబట్టి ఏవిధంగానైనా యీ సమస్యను ఆవిధంగా నగ్నంగా పరిష్కరించేదానికి ఆలోచించక పోతే, ఇంకా అన్యాయము చేసినవాళ్ళము అవుతాము అని మనవిచేస్తున్నాను. యీ సంద ర్భంలో ఇంకొక మాట నేను మనవిచేయ దలచుకొన్నాను. యీనాడు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము కావాలని ఎంతమంది త్యాగాలు చేసినారో, ఎంతమంది ఎన్నెన్ని ఆస్థిపాస్తులు పోగొట్టుకొన్నారో; ఎన్నెన్ని కష్టనష్టాలకు గురి అయినారో తమకు తెలుసును. ముఖ్యంగా యీ సందర్భంలో మహోన్నతమైన చరిత్రాత్మకమైన ఉద్యమంలో 350 మంది ప్రాణాలు కోల్పోయినటువంటి అమరవీరులకు యీ శాసనసభ ద్వారా, తమ ద్వారా జోహార్లు అర్పిస్తు న్నాను. అంతేకాకుండా యీ సందర్భంలో ఎవరైతే లక్షలాదిమంది నష్టపోయినారో వారికి నేను నా సానుభూతిని ప్రకటించుకొంటున్నాను. కాబట్టి యీ విషయంలో నాయకులు కానివ్వండి, ముఖ్యమంత్రిగారు కానివ్వండి. ఆఖరుసారిగా నేను మరొకసారి వినయపూర్వ కముగా మనవిచేసుకొంటున్నాను. అయ్యా 17 సంవత్సరాల మీ చరిత్ర పూర్తిగా అసం తృప్తిపాలైంది. రాష్ట్రం మొత్తంలో ఉద్యమాలు, రాష్ట్రంమొత్తంలో ఉద్యోగులలో అసంతృప్తి, రాష్ట్రం మొత్తములో సమ్మెలు ఎన్నో విధాలుగా జరిగాయి. మీ కాలములో కనీసం ఒకనాడైనా ప్రజలలో శాంతిగాని, సంతృప్తిగాని లేకపోయింది. యీ పరిస్థితులలో హైకోర్టునుంచి స్ట్రిక్చర్సు వచ్చినటువంటి సంఘటనలు మీకు ఉన్నాయి. వీటన్నింటిని కడిగేసుకోవలసిన అవసరం మీకు ఉన్నది. కనుక మీరు ఇప్పుడు ఆఖరుసారైనా కళ్ళు తెరవండి. మీ పదవులు శాశ్వతము కాదు. మన ఆచరణలు, మన యాక్షన్సే చరిత్రలో మిగిలిపోతాయని మనవిచేస్తున్నాను. యీనాడు మరి ముఖ్యమంత్రిగారికి, ఇందిరాగాంధీకి నాకేమీ వారిలో వీరిలో దామాషా ఎంత భేదము ఉన్నదనేదాన్ని గురించి నేను మనవి చేయడంలేదు. ఎందుకంటే, నిష్పక్షపాతముా యీ సమస్య పరిష్కారం చేయాలనే బాధతో మాట్లాడుతున్నాను. ఇందిరాగాంధీగారు బ్రహ్మానందరెడ్డిగారికంటె తక్కువేమీ లేరు. వారిమీద కూడ నిన్నగాక మొన్న నగర్‌వాలా స్కాండల్ ఉన్నది. Of course, she is now Caesar's wife. She is above suspicion. I cannot open my mouth యీ సమస్యలో ముఖ్యంగా ఇక నేను ఎక్కువ వివరాలు చెప్పవలసిన అవసరం

లేదు. యీ పరిస్థితులలో నేను ఒకటే ఆంధ్ర మిత్రులందరికి సవినయంగా కోరుతున్నాను, అయ్యా మీరు ప్రత్యేక రాష్ట్రానికి దోహదము కల్పించండి.

(The House then adjurned to meet again at four of the clock)

(I he Home reassembled at four of the clock)

(Mr. Deputy Speaker in the chair)

GOVERNMENT BILL : THE ANDHRA PRADESH RELIEF UNDERTAKINGS (SPECIAL PROVISIONS) BILL, 1971

Sri K. Brahmananda Reddy : Sir, I beg to move : ' That the Andbra Pradesh Relief Undertakings (Special Provisions) Bill 1971 (as reported by the Regional Committee) be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, నేను మొట్టమొదట బిల్లు మూవ్ చేస్తూనే మనవిచేశాను. ఇది మనరాష్ట్రంలో ఒకపెద్దమిల్లు. 65 వరకు సుమారుగా బాగానే నడిచింది. దాని తర్వాత అనేక కారణాలవల్ల నష్టం రావటం జరుగుతూఉంది. చాలా పార్ట్సు మోడరనైజ్ చేయవలసిఉంది. ఇటువంటి చట్టాన్ని చాలా స్ట్రింజెంట్ ప్రొవిజన్స్‌తో ఇతరరాష్ట్రాలలో-మహారాష్ట్రలో మద్రాసు రాష్ట్రంలో యీ సిక్ టెక్స్‌టయిల్ మిల్స్ తీసుకొనే సందర్భముగా లెజిస్లేషన్ పాస్‌చేశారు. దాని సందర్భంలో ఇది ఇక్కడ అవసరం అయింది. 3-5-71 న నేషనల్ టెక్స్‌టయిల్ కార్పొరేషన్‌వారు స్వాధీనంచేసు కొన్నారు, ఈమోడరనైజేషన్‌కుగాని ఇతరదానికిగాని 51 పర్సెంట్‌వారుఖర్చుపెడుతున్నారు. మనము 49 ఖర్చుపెత్తాముదానికివారు డబ్బుసమకూరుస్తున్నారు. మనము డబ్బుసమకూరుస్తు న్నాము. దానివల్ల మోడరనైజేషన్ కొంత జరుగుతుంది. ఈ మిల్లుఫ్యూచర్‌గురించి కొద్ది సంవత్సరాలైన బాధపడకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. అక్కడఉన్న 4 వేల వర్కర్స్ సెక్యూరిటీ ఉంటుంది. పోయిన సంవత్సరం రాష్ట్రప్రభుత్వం ప్రతినెలలో చాలా డబ్బు 6 లక్షలు, 7 లక్షలు, 8 లక్షలు చొప్పున ఇస్తుండవలసివచ్చింది. ఇంకా యీ చట్టాన్ని ఉపయోగించుకొని నేత స్పినింగ్‌మిల్స్, తిరుపతిలో ఉన్నటువంటి కాటన్ మిల్స్, నిర్మల్‌లో ఉన్నటువంటి నటరాజ్‌స్పినింగ్‌మిల్స్ వీటిని కూడా టెక్స్‌టయిల్‌కార్పొ రేషన్ తీసుకొంటే బాగుంటుందనే సందర్భంతో వారితో మాట్లాడుతున్నాము. అది ముందు రోజుల్లో అలోచించవలసిన విషయము.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఈ టెక్స్‌టయిల్ సిక్‌మిల్స్‌ను ప్రభుత్వం తీసు కొని నడిపేటటువంటి విధానము మంచిదే. అది అల్ ఇండియా లెవెల్‌లో సిక్‌మిల్స్, అదేవిధంగా మేనేజ్‌మెంట్ సక్రమంగా నడపకుండా లాసెస్ వస్తున్న మిల్స్ అన్నింటిని ప్రభుత్వం తప్పని సరిగా తీసుకొని అవి సక్రమంగా నడపబడి దేశంలో నూలు ఉత్పత్తి

అయి బట్టలు ఉత్పత్తి వేగంగా పెరిగేదానికి చాలా దోహదకారిగా ఉంటుంది. ఆ సందర్భంగా మనం అజంజాహి మిల్లుయొక్క చరిత్ర చూడవలసిఉంది. ఈ అజంజాహి మిల్లు యీ పరిస్థితికి రావటానికి కారకులు ఎవరు? ప్రభుత్వం దానిని ఎందుకుగతంలో నిర్లక్ష్యం చేసింది, ఎందువల్ల విపరీతమైన నష్టానికి గురికావలసివచ్చింది. అ విధానాన్ని ఎందుకు సరిచేయలేక విఫలం అయినది-దానికి మొట్టమొదట ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఈ బిల్లుద్వారా యీ మిల్లుతీసుకొని 49 వాటాలుమేము, 51 వాటాలు టెక్స్టయిల్ కార్పొరేషన్ కలసి బాగానడుపుతాననే వ్యవహారము ఇప్పటినుంచి మంచిదే. కాని గతంలోదీనికి కారకులు ఎవరు అన్నది స్పష్టంగాచెప్పి, ఆమిల్‌లో నష్టం రావటానికి ఎవరు బాధ్యులో, ఏ పరిస్థితిలోనష్టం వచ్చిందో చెప్పలేక పోతే దానినుంచి లెసన్ డ్రా చేసిన వారముకాము. ఎక్కడైనా తప్పులుచేయకుండా ఉండరు. అయితే చేసినతప్పులు తిరిగి చేయకుండా ఉండటం లక్షణము, ఈ ప్రభుత్వం ఒకసారి చేసినతప్పు మరలచేయరు అనేనమ్మకం మాకు కలగటంలేదు. ప్రభుత్వం మళ్ళీ దీనిని తప్పులతడకగా కొనసాగిస్తే మరల లాసెస్‌కు దారితీస్తే తర్వాత దీనిని ప్రయివేట్ యాజమాన్యం క్రిందకు తీసుకుపోయే పరిస్థితికి దారితీయవచ్చును. అటువంటి ప్రభుత్వ విధానాన్ని తప్పనిసరిగా దుయ్యబట్టాలి. తమయొక్క తప్పులను ఉత్తరోత్తరా మేము కొనసాగించము అనేహామీ ప్రభుత్వంనుంచి రావాలి. అప్పుడే ఆ సిక్‌మిల్స్ తాము తీసుకొని సక్రమంగా నడిపితే రాష్ట్రానికి దేశానికి ఒక మార్గదర్శకంగా ఉంటుంది. అని అనుకోడానికి వీలుఉంటుంది ఇది వాస్తవానికి కార్మికుల పాలిట బ్లాక్‌బిల్లుఅని చెప్పాలి. ఇది అమలు జరిపితే ఏమి అవుతుంది? ఇప్పటివరకు ఆమిల్లు కార్మికులతో తీసుకొన్నటువంటి ఎగ్రిమెంట్స్, బోనసు, రిట్రెంచ్‌మెంట్ కాంపెన్‌సేషన్‌గాని గతంలో ఆవార్డ్సుగాని సెటిల్‌మెంట్స్‌గాని అవన్నీ సస్పెండ్‌చేయబడతాయి అన్నారు. చాలా తెలివిగా పెట్టారు. తర్వాత అవిరద్దుఅవుతాయి అనికూడ భావించాలి. అదిస్పష్టంగా చెప్పలేదు. ఎగ్రిమెంట్స్ సస్పెండ్ కాబడతాయి అన్నారు. కార్మికులకు ఇది తీరని దెబ్బకగా అని ప్రశ్నిస్తున్నాను. బోనసు రిట్రెంచ్‌మెంట్ కాంపెన్‌సేషన్ వారిహక్కు. ఆ పరిశ్రమలో పనిచేసి బోనసు సంపాదించుకొన్నారు. వారికి ఒక హక్కువచ్చింది. దానిని యీ చట్టంద్వారా తీసివేస్తున్నాము. కష్టపడి పనిచేశాడు. రిట్రెంచ్‌మెంట్ చేసినపుడు అతనికి నష్టపరిహారం చెల్లించాలి. అది ఇపుడు సస్పెండ్‌కాబడుతున్నవి. గతంలోపాస్ అయిన ఆవార్డ్స్ కూడ యీ బిల్లుద్వారా సస్పెండ్ కాబడుతున్నవి. సిక్ మిల్స్ పునరుద్ధరణ పేరుతో కార్మిక లోకానికి తీరని అన్యాయం జరుగుతున్నది. అది యీ బిల్లులో ఉన్నటువంటి పెద్దలోటు. దానిని తీసివేయకుండా యీ బిల్లుపాస్ చేయటం అర్థరహితంగా ఉంటుంది. కార్మిక వ్యతిరేక విధానాన్ని ప్రోత్సహించినట్లు అవుతుంది. మీరు ఒక మంచి ఉద్దేశ్యంతో యీ మిల్లు తీసుకొంటున్నారు. నడపాలని ఉత్పత్తి పెంచాలని అన్ ఎంప్లాయిమెంట్ రిలీఫ్ ఇవ్వాలని మీరు కోరుతున్నారు. మొట్టమొదట చెప్పారు—A measure of unemployment relief or of preventng unemployment in the State—మంచిదే; ఇదికోరతగ్గదే. కాని దానికితోడు మీరు కార్మికులకు చేస్తున్నటువంటి అన్యాయం కూడ గమనించండి. దానిని సరిదిద్దాలి. అది సరిదిద్దకుండా యీ బిల్లుపాస్‌చేయటానికి

వీలులేదని మనవిచేస్తున్నాను. ఈ బిల్లులోని సెకండ్ షెడ్యూల్ చదివి నట్లయితే యీ బిల్లులోని క్లాజెస్‌కు యీ సెకండ్ షెడ్యూల్ అనువర్తింపబడదుఅన్నారు. ఏమిటి అది!

అది ఈ ప్రొవిజన్స్‌కు అనువర్తించబడదు. రెండవది, యిండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్ట. 14th of 1947. అవి సెంట్రల్ యాక్ట్సు. ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్. కుడి చేత యిస్తున్నాము. ఎడమచేత తీసివేస్తున్నాము అనేవిధానం చాల అన్యాయమైనటువంటిది. కార్మికలోకాన్ని దెబ్బతీసేటటువంటిది. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్ట్‌లోని ప్రొవిజన్స్ దీనికి అప్లికబుల్ కాకుంటేమరి ఆ పరిశ్రమలోని కార్మికుల పరిస్థితి ఏమికావాలి? దానికి సమాధానం చెప్పాలి. ఏదోఒక్క విషయాన్ని మేము తీసుకొన్నాము. దీనిని నడపాలి. దీనికి రిలీఫ్ కలుగజేయాలి అంటున్నారు. ఆల్ యిండియా లెవెల్‌లో కూడ సిక్‌మిల్స్ తీసుకోవాలని చెప్పారు అని చెబుతున్నారు. దానికి అందరు ఒప్పుకున్నారు. వారికి రాదగినటువంటి సెకన్ షెడ్యూల్‌లో ఉండేటటువంటి పార్టనంతా తీసివేయడం చాల హానికరమైనదని, యిది యాన్టీలేబర్ లెజిస్లేషన్‌గా కూడ తీసుకోవలసిన పరిస్థితి యున్నది. ఆ ఒక్కటి మినహా సిక్‌మిల్‌ను తీసుకుంటున్నాము, నడుపుతున్నాము, ఎంప్లాయిమెంట్ పొటెన్‌షియల్ కలిగిస్తాము అనేది తప్ప రెండవదిలేదు. వర్కర్స్ డిమాండ్స్ ఉన్నాయి ఆ డిమేండ్స్ అన్ని మేము నెరవేరుస్తాము గ్రీవెన్‌నెస్ ఉండవు అనే హామి ఏమైనా ఇవ్వగలరా ? ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టు ఎప్పుడు వస్తుంది ? ఎప్పుడైతేకార్మికులకు డిమాండ్స్ నెరవేరవో, లీవ్‌గాని రిట్రెంచిమెంటుగాని లేక వారికి యివ్వవలసినటువంటి యితరత్రా ఏ పరిహారాలు అయినా యివ్వకుండా పోతే యిండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టు వస్తుంది. కాబట్టి వారికి గ్రీవెన్‌సెస్ ఉండవు అని చెప్పండి. వాటికి హామి ఇస్తున్నాము అని చెప్పండి. పరవా లేదు. అట్లా యివ్వరుగదా? అట్లా ఇవ్వకపోతే ఇండస్ట్రియల్ యాక్టుయొక్క ఫలితం ఏమైపోయినట్లు? ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టు అనేది కార్మికులు కార్మిక వ్యతిరేక ప్రభుత్వం పైన పోరాడి సంపాదించుకొన్నది. కొంతమేరకు ఒక చట్టబద్ధమైన హక్కు. ఆ హక్కు కూడ మీరు తీసివేస్తున్నారు. ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ స్టాండింగ్ ఆర్డర్స్ ఎప్పటికప్పుడు మనం యిస్తున్నటువంటివి కార్మికులకు సంబంధించి, అవికూడ అనువర్తించవు అంటున్నారు. అంటే అర్థం ఏమిటి? రెండు కూడ కేంద్రానికి సంబంధించిన యాక్ట్సు. కోఆపరేటివ్ సొసైటీస్ యాక్టుకుసంబంధించి, మనం చేసినది, కార్మికులకుగాని పారిశ్రామికరంగంలో ఉన్నటువంటి వారికిగాని యాజమాన్య కార్మికులకు సంబంధించినంత వరకు ఆచట్టం కూడ దీనిలో అనువర్తించదు అని చెప్పారు. కాబట్టి మొత్తంగా వీరు ఈ బిల్లును ఉపసంహరించుకోవడం మంచిది. కేంద్రలోనే అందరు ఒప్పుకున్నారు. సిక్ మిల్స్‌నంతా నడపండి అని. ఆ మిల్స్‌లో ఉండే ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ ఉంటుంది. తరువాత దేశానికి అవసరమైన నూలు తద్వారా బట్టల ఉత్పత్తి ఉంటుంది కాబట్టి దేశం మొత్తం మీద తీసుకోమని చెప్పారు. నేషనల్ లెవల్‌లో వాస్తవమే. అయితే నేషనల్ లెవెల్‌లో ఒప్పుకోనటువంటి యన్టీలేబర్ లెజిస్లేషన్ మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాము. మన ప్రభుత్వం ఈ బిల్లుమ నడిపేటటువంటి దానితో ఆ లేబర్స్‌ను దెబ్బకొట్టి, వారి కోరికలమీద, వారిహక్కులమీద దెబ్బలు కొడుతున్నది. ఆ ఒక్క పార్టుతో మీరు అంతా జరుపుతాము అంటే న్యాయం కాదు. సక్రమంగా వారికి యివ్వవలసిన బోనస్ యివ్వవలసిందే. రిట్రెంచ్‌మెంట్ కాంపెన్‌సేషన్ యివ్వవలసిందే. వాళ్ళతో ఎంటర్

అయినటువంటి సెటిల్‌మెంట్స్, అవార్డ్స్ వగైరా అంతా చెల్లించి అందరు కలసి ఈ పబ్లిక్ అండర్ టేకింగ్ సక్రమంగా నడిపి, మనరాష్ట్రంలో వుండే సిక్‌మిల్సునన్నిటిని తీసుకొని మనరాష్ట్రంలో నూలు కొరతను తీర్చేదానికి నూలు రంగంలో వచ్చే యిబ్బందులను ఎదుర్కోడానికి వీలుగా ఉంటుంది. ప్రభుత్వం దానికి తయారై ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి. లేదా ఆ క్లాజులన్నీ ఈ బిల్లునుండి తీసివేయాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-అధ్యక్షా, ఈ బిల్లుతీసుకురావడం అందరము హర్షిస్తాము. దానిలో కొన్ని క్లాజెస్ చాలా చిక్కులతో ఉన్నాయి. మొట్ట మొదట ఫాక్టరి సంగతి చెపుతాను. ఇప్పుడు తీసుకుంటున్నటువంటి రెండు సంఘాలు, తీసుకోవడం ఆంధ్రదేశం యొక్క ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధికి చాల నష్టం. ఇవ్వాళ దేశంలో ఉన్నటువంటి వాటిల్లో టెక్స్‌టైల్ మిల్స్ అనేకరకాలుగా నాటకాలు అడుతున్నారు. దేశానికి అవసరం వచ్చినప్పుడు యజమానులు నష్టం చూపించడం, దేశం బాగా యిబ్బంది పడేటప్పుడు దానిలో లాభాలు పంచుకొని తీసుకోవడం జరుగుతున్నది. అందువల్ల నేషనలైజేషన్ కాకపోయినా సిక్‌మిల్స్‌ను తీసుకోవడం అనేది చాల మంచి ప్రాతిపదిక. అక్కడ పడేసి పెట్టేదానికన్న మంచిదే ఎంప్లాయిమెంట్ చూపించడానికి అన్నారు. ఎంప్లాయిమెంట్ చూపించడం, ఉన్న ఎంప్లాయిమెంట్ తీసిపారేయడం, ఎక్కడైనా జరిగే సంఘటన ఉన్నట్లయితే దానిని పరిష్కారం చేయడంకోసం అవాయిడ్ చేయడంకోసం యీ బిల్లు తీసుకువచ్చాము అని చెప్పారు. ఈ రెండింటిలో ఎవరికి అభిప్రాయబేధం లేదు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కమిటి సందర్భంగా వెళ్ళినప్పుడు వానవదాగారు గుజరాత్‌లో కలిసినప్పుడు వారు దానిమీద చాలసేపు మాట్లాడారు. మాట్లాడినప్పుడు అన్నారు. ఇప్పుడు ఆ డబ్బు చాల జాగ్రత్తగా వాడాల్సిన అవసరం ఉన్నది. కొంత గవర్నమెంటును అడిగినాము. గవర్నమెంట్ as it is ఏమి చేయదు. అంతా మా చేతిలో యున్నది, మేము నడుపుతాము అన్నారు. కనుక మాకు సంతోషం వేసినది. అది నడపాలని కోరుతున్నాను. హిందూస్తాన్ టెక్స్‌టయిల్ మిల్స్‌కు వెళ్ళాము. అక్కడ దాని బండారం బైటపడింది. ఇక్కడ ఉండిపోయిన జనరల్ మేనేజర్ పన్ అక్కడ జనరల్ మేనేజర్‌గానో పర్సనల్ ఆఫీసర్‌గానో వున్నారు. ఆయన వివరాలు చెప్పారు. దానిలో తెచ్చిన మిషినరి అంతా వాడలేదు. మెషినరి అంతా త్రుప్పుపట్టి రైల్వేస్టేషన్‌లోనే రెండున్న సంవత్సరాలు ఉండడం జరిగింది. అది తీసుకోకుండా, అది ఏమైనదో ఆలోచించకుండా ఉన్నారు. కొంత దొరికింది అన్నారు. కొంత దొరకలేదు అన్నారు. ఆ వివరాలు నాకు తెలియవు. అది ఏదో ఒక పద్ధతిలో నడచింది. దీనిని కంట్రోల్ చేయకపోతే చాల నష్టం. బిల్డింగ్స్ కట్టారు. బిల్డింగ్స్‌లో వర్కర్స్ లేరు. ఫాక్టరి కట్టారు. ఫాక్టరి వర్కర్స్‌కు కావలసిన సౌకర్యం రాలేదు. ఎఫిషియంట్ వర్కింగ్ అనేది అసలు నడపనేలేదు. అసెంబ్లికి వచ్చినప్పుడు మేము ఏమి అనుకుంటామంటే - తెలంగాణ ఏరియాలో చాల పెద్ద యిండస్ట్రియున్నది. దానిని ఎఫెక్టివ్‌గా నడపకపోతే తీసిపారేస్తే నష్టపడతాము అని అనుకుంటున్నాము. నడపడంలో వచ్చిన నష్టం ఏమిటి? ఎంత డబ్బు అడిగితే అంతా యివ్వమని ప్రభుత్వాన్ని అడిగాము దాదాపు అయిదారు మారులు డబ్బు యివ్వడం జరిగింది. మేనేజ్‌మెంట్‌లోకి వచ్చేటప్పటికి అక్కడ

వున్నటువంటి జనం నలుగురైదుగురు వుంటారు. ఎంతవరకు ఎక్విప్‌మెంట్ వచ్చినది. దానిని ఎఫిక్టివ్‌గా ఏమి వాడారు? వచ్చినది అంతా దానిలో ఉన్నదా లేదా అని ఒకసారి రెవ్యూచేయాలి. అది పుట్టినప్పటినుంచి యే యే మెషినరి తెప్పించారు ఆ మెషినరి అసలు యిన్‌స్టాల్ చేశారా లేదా, అక్కౌంట్‌లోకి వచ్చినదా లేకపోతే రైల్వేస్టేషన్‌లో వుండి తీసుకోలేదని డెమెరేజ్ చెప్పినందువల్ల పోయిందా? ఇవన్నీ చాల ప్రధాన సమస్యలుగా అవుపడ్డాయి నాకు. మొత్తం తెలిసి మాట్లాడుతున్నానని చెప్పడం లేదుగాని కొన్నిచోట్ల రెండు మూడుచోట్ల చాల ప్రధానపాత్ర వహించిన అతను చెప్పిన విషయాల మీద ఆధార పడి మాట్లాడడం జరుగుతున్నది. దానిని అభివృద్ధిచేయాలి, దానిని ఒక పద్ధతిలో పెట్టాలని యింటరెస్ట్ ఉన్నది దేశంలో టెక్స్‌టయిల్ మిల్స్ అన్నీ సిక్‌మిల్స్ క్రింద తయారు అవుతున్నాయి. దీనికి రెండు నాటకాలు ఉన్నాయి. 1. ప్రత్తి యితర దేశాలకంటె రావడంలో ఆలస్యం అయినందువల్ల, మనదేశంలో ప్రత్తి ఉత్పత్తి చాలనందువల్ల యిబ్బంది కలుగుతున్నది. భారతదేశంలో చరిత్ర తలక్రిందులైనది. గాంధిగారి ఉద్యమంనాడు ఉన్న పరిస్థితి ఏమంటే-ఈ దేశంనుండి ప్రత్తి తిసుకుపోయి అక్కడ గుడ్డ తయారుచేసి మన నెత్తిమీద వేస్తున్నాడు అనే పరిస్థితినుంచి యివ్వాళ మనదేశంనుంచి టెక్స్‌టయిల్ మిల్స్‌లో తయారైన గుడ్డ 60 కోట్ల రూపాయలవరకు పంపిస్తున్నాము ఇంగ్లండ్‌కు. ఒకవిధంగా ఇండియన్ ఎకానమిలో మంచిదే. కాని బేసిక్ ప్రిన్సిపల్ అయిన కాటన్ మనదేశంలో అభివృద్ధి కావడానికి అవకాశాలు తీసుకోకపోయినందువల్ల మళ్ళీ యితరుల చేతులలో పడి పోయినాము. 2 ఇదివరకు ప్రత్తి అమ్ముడుపోలేదని బాధపడ్డాము. ఇప్పుడు ప్రత్తి యితర దేశాలనుంచి తీసుకువచ్చేటప్పటికి ఆ కంట్రోల్ టెక్స్‌టయిల్ కంపెనీస్ పెట్టుకొన్నాయి. గుడ్డ అమ్మకంలో వచ్చేటప్పటికి భారతదేశంలో ఒక విషయం ముఖ్యంగా జరగాల్సిన అవసరం యున్నది. ఫైన్‌క్లాత్ తీసుకువచ్చి దేశంలో నింపి అసలు ఎకానమిని తలక్రిందులు చేసే పరిస్థితి రావడం మంచిది కాదు. సోవియట్ యూనియన్ సోషలిస్టు దేశం. కాని వారు ఒక పని చేశారు. చైనా కూడ అదే చేసినది. హైయస్ట్ రిఫైన్ క్లాత్ దేశంలో ఉండకూడదని నివేధించారు. 1965 లో వెళ్ళినప్పుడు చూచాము. అక్కడ కొందరు కుఱ్ఱవాళ్ళకు తహతహ వుండేది. మనవాళ్ళు ఎవరైనా టెరిలిన్‌కోట్ అవి తీసుకుపోతే గుడ్డ తెచ్చారా, టెరీన్‌వరకే తెచ్చారా అనే వారు. టెరీన్ కూడ అక్కడ పెట్టడానికి వీలులేదని నేషనల్ పాలసిక్రింద ప్రొహిబిట్ చేశారు. అయితే ఫిన్‌లాండ్‌లో వచ్చినది. కనుక ప్రక్కనే ఉన్నారు. కనుక ప్రతిపూట వెళ్ళి చొక్కా కొనుక్కొని తెచ్చుకోవడం జరుగుతుంది. కొంత ఉన్నది. కాని. నేషనల్ పాలసిక్రింద యివ్వాళ వస్తున్నటువంటి ఫైన్‌క్లాత్ మనం ఆపకపోయినట్లయితే నేషనల్ ఎకానమి అభివృద్ధి తగ్గడమేకాకుండా ధరలు పెరిగే తహతహతో ఆర్డినరి పీపుల్ ఆ వైపు పోతున్నారు. దానిని అరికట్టకపోతే నేషనల్ ఎకానమి బాగుపడదు. ఈ నేషనలైజేషన్ గురించి నేను ఎందుకు చెబుతున్నానంటే —ప్రత్తి మనదేశంలోకి రావడానికి వాళ్ళచేతుల్లోకి అప్పగించాము. గుడ్డ విషయంలో కూడా అట్లాగే వుంది. మొన్నకూడా చెప్పాను. మనదేశంనుంచి పోతున్న గుడ్డ ఒక్క ఇంగ్లండుకేకాదు, ఇంగ్లండుద్వారా కామన్‌వెల్త్ దేశాలకన్నిటికే పోతున్నది. యూరపియన్ దేశాలన్నీ ఒక కమ్యూనిటీగా తయారయివున్నాయి. ఈ సందర్భంలో మనం ఒక విషయం ఆలోచించుకోవాలి. కామన్‌వెల్తులో వున్నప్పుడు కామన్వెల్తుకు కావలసిన గుడ్డ - వాని

గురించి ఆలోచించిన వైట్ పేపరులో సిలోన్, మలేసియా, ఇండియా, పాకిస్తాన్ యీ నాలుగు దేశాలలో వున్న గుడ్డ, టీ, షుగర్ వీటిని కామన్‌వెల్తులోకి రాకుండా దాని సంగతి, రాబోయే పరిస్థితులు మేము ఆలోచిస్తున్నాం అంటున్నారు. అందుచేత అండర్‌గా ఆలోచించి, ఈ పరిస్థితిలో మనకు రాబోయే నష్టాలను గురించి ఆలోచించి మనం బాగుపడవలసి వున్నది. సిక్‌మిల్లుస్‌ను గవర్నమెంటు తీసుకునే పాలసీని మేము బలపరుస్తున్నాం. అయితే యిందులోని 3వ క్లాజ్‌కు ఎవరికీ దాదాపుగా అభ్యంతరం వుండదుగాని. కాని, 4వ క్లాస్‌లో ఏమన్నారంటే—" "Notwithstanding any law, usage, custom, contract, instrument, decree, order, award, submission, settlement, standing order or other provision whatsoever the Government may, by notification..." దీనిలో రెండు రకాలుగా వున్నాయి. ఇది మింగడానికీ కక్కడానికీ వీల్లేని సమస్య. ఎందుకంటే—యిదివరకు యీ వ్యాపారస్తులతో - కాటన్ మంచిది యివ్వకుండా, మంచిది యిచ్చామని వ్రాసుకున్న ఎగ్రిమెంట్సు వున్నాయి. వీటిని గురించి చెప్పవలసింది చాలా వున్నది, వీటిపేరుతో జరుగుతున్నది చాలా వున్నది, ఎగ్రిమెంటు కాబట్టి, యిది కేవలం 'ఒప్పందం' మాత్రమే అని అంటే నేను ఒప్పుకోను. ఇంకో వైపున కంట్రాక్టర్సు-ఎగ్రిమెంటు-ఎవార్డు - అయినప్పటికి, వర్కింగుక్లాసుకు జరిగే అన్యాయాలు అన్నప్పుడు-వీటిలో అవి కూడా కలిసివస్తున్నాయి కాబట్టి మనం ఎందుకు తీసుకువస్తున్నాం? అయితే, యింకొక పాయింట్ చెప్పేటప్పుడు-వర్కింగుక్లాసుకు అన్‌ఎంప్లాయిమెంట్ వస్తుంది అనవచ్చు. కానీ, యింకొక విషయం కూడా యిక్కడ ఆలోచించాలి. ఇప్పటికే ఓవర్‌లోడ్ అయివున్నది. ఓవర్‌హెడ్ చార్జెస్ చాలా వున్నాయి. ఏ యిన్‌స్టిట్యూషన్స్ వేసినప్పటికి ఆఫీసర్స్‌ను పెంచేస్తున్నారు. ఓవర్‌హెడ్ చార్జెస్ ఎక్కువ చేసుకుంటూపోయి వర్కింగుక్లాస్‌కు సంబంధించి తగ్గిస్తాం అంటున్నారు. అందువలన గవర్నమెంటు యిటువంటి స్థితిలో పయిర్‌ప్లేలే ప్రదర్శించకపోయినట్లయితే మనం ఎవరికోసమని చెబుతున్నామో ఆ వర్కింగుక్లాస్‌కు నష్టం వస్తుంది. అందువలన దీనికి సంబంధించిన మంత్రిగారు యిది దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలి. షుగర్ విషయంలోనే ముఖ్యమంత్రిగారు చెప్పారు-యింకా ఎక్కువ తీసుకోవాలని చెప్పారు. అయితే నోటిఫికేషన్‌కు అవకాశం తీసుకున్నారు. ఆ తరువాత శాసనసభకు చెబుతాం అన్నారు. ఎన్ని నోటిఫికేషన్స్ వేసినప్పటికి ఎవరికీ అభ్యంతరం వుండదు, అయితే కోఆపరేటివ్ సెక్టర్‌లోవున్న స్పిన్నింగ్ మిల్సుకు అడ్మినిస్ట్రేషన్‌లో ఒక్కొక్క ఆఫీసర్‌ను, కోఆపరేటివ్ రిజిస్ట్రార్స్‌ను వేస్తున్నారు. ప్రైవేట్, నేషనలైజేషన్ అంటున్నాం, యింకొకటి వున్నది-అది కోఆపరేటివ్ సెక్టర్. We have agitated for cooperative enterprises. అయితే, అందులో పెద్దవారికి తప్ప వర్కింగుక్లాస్‌కు కోఆపరేటివ్సు అక్కరలేదంటున్నారు. అక్కడ స్వార్థపరులైనవారు తిష్ఠవేసి కూర్చుంటున్నారు. లేకపోతే ఆఫీసర్సును వేసినప్పుడు - నిద్రపోయే ఆఫీసర్సు, లేక బురాక్రటిక్ ఆఫీసర్స్ అవుతున్నారు. ఈ రెండూ సరిదిద్దకపోతే చాలా ప్రమాదం అవుతుంది. బురాక్రసేని-బ్యూరాక్రసీ తినేస్తుంది. ఇవాళ యీసిక్‌మిల్సును తీసుకుంటున్నారని సంతోషిద్దామా, లేక వర్కింగుక్లాసుకు అన్యాయం జరుగుతుందని బాధపడదామా? ఈ కత్తికి రెండువైపులా పదును వున్నది. దీనిని ఒప్పుకోకపోతే నష్టం వస్తుంది, లేకపోతే కోర్టుకుపోతాం అనే ప్రమాదం వుంది. ఇవతల అక్కడవున్నటువంటి ఆఫీసర్స్‌ను వర్కింగుక్లాసుకు నష్టంరాని పద్ధతిలో, ఎపీయస్‌సీకి నష్టంరాని పద్ధతిలో

పనులుచేసేవిధంగా చూడవలసి వుంది. ఇదివరకే ఎగ్రిమెంటు వ్రాసుకున్నారు కాబట్టి, ఫేన్ప్లేగా ఆలోచించి వారి ఎంప్లాయిమెంటుకు నష్టంజరకుండా చూడాలి. అందువలన, యీ ప్రిన్సిపిల్ను ఒప్పుకుంటూ, డీటైల్సులో కొన్ని పొరపాట్లు వున్నాయి, వీటిని ప్రభుత్వం ఆలోచించాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు:—అధ్యక్షా, ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో నాలుగు మాటలు చెప్పాలని అనుకుంటున్నాను. దురదృష్టవశాత్తూ, మనదేశంలో, యీ నేతపరిశ్రమలో సిక్ మిల్స్ తయారవడం అనేది మనందరికీ కూడా చాలా ఆందోళనకరమైన విషయం. అయినప్పటికిని. ప్రభుత్వంవారు దేశంలో వుత్పత్తిపడిపోయిన రీత్యా. ఒక ఆపద్ధర్మంగా యీ యాజమాన్యాన్ని వారు తీసుకుని, ఈ పరిస్థితినుండి యివి బయటపడాలని, నిరుద్యోగ సమస్య ప్రబలకుండా చేయాలనే వుద్దేశంతో ఆర్డినెన్స్ను జారీచేయడం, తరువాత దానిని రిప్లేస్ చేయడానికి యీ బిల్లును తీసుకురావడం జరుగుతున్నది. ఇంతవరకూ యీ సభలో ఎవరూ దీనికి అభ్యంతరం చెప్పలేదు. కాకపోతే ప్రతిపక్షంలో వున్నవారు, కార్మికుడు యిదివరకు సంపాదించిన హక్కులు-యీ అవార్డ్సు, డిప్యూట్స్లో పొందినవి, అవికూడా సస్పెండ్ అవుతాయి గదా, ప్రభుత్వంవారు యాజమాన్యం తీసుకున్నప్పుడు వీటిని సస్పెండు చేస్తున్నారు, దీనికి అధికారం యీ బిల్లు రీత్యావారు పొందుతున్నారు దీనికి అభ్యంతరం వుంది అని చెబుతున్నారు. అయితే గోపాలకృష్ణయ్యగారు చక్కగా చెప్పారు. యజమానులు కార్మిక ప్రతినిధులు లాలూచీపడి చేసిన అవార్డ్సు యిందులో వుండవచ్చు, అందువలన వీటిని సవరించుకోడానికి కూడా యివాళ ఆలోచిస్తున్నాం. ఆ అవార్డ్సువలన కార్మికులకు నష్టంవచ్చేవి వుండవచ్చు. వీటిని సవరించుకోవలసిన అవసరం వుంది. అయితే యీ పరిస్థితి యింతవరకూ, యీస్థితివరకే రావడానికి గల కారణాలను కూడా మనం పరీక్ష చేసుకోవాలి. ఈ సభలోనే ఈ నూలుమిల్సుకు ఎందువల్ల నష్టం వస్తున్నది అనే ప్రశ్న వచ్చినప్పుడు యే ఒక్క కారణం చెప్పలేము, టెక్నిక్లో వెనుకబడి ఉండడంవల్ల కావచ్చును. మోడర్నైజేషన్ చేయనందువల్ల కావచ్చును, వీటిని నడపుతున్నవారు ముడిసరుకు కొనడంలో చూపుతున్న దౌర్బల్య ప్రవృత్తివల్ల కావచ్చును—ఈ అన్ని కారణాలవల్ల కావచ్చును అని చెప్పారు, ఇటువంటి జవాబు చాలా బాగా చెప్పవచ్చును—అకుడు అందకుండా పోకకు పొందకుండా, మిల్సులో ఉత్పత్తికి కావలసిన ఉత్పత్తికి అవసరమైన ప్రత్తిని కొనుగోలు చేయాలంటే డబ్బున్నప్పుడు సీజన్ ఉండదు, సీజన్ ఉనప్పుడు డబ్బుండదు. ఒకవేళ డబ్బు తీసుకుని వెళ్ళినా, ఆ వెళ్ళినవాడు ప్రత్తి అంటే ఎరుగనివాడు, ఫస్టుపిక్ కు సెకండ్ పిక్ కు తేడా తెలియనివాడు, ఇష్టం వచ్చిన రేటులో కొన్నామని చెబుతాడు. ఈ మిల్సు పడిపోయాయంటే ఏమి అనుకోవాలి? మోడరన్ టెక్నిక్ లేనందువల్ల పడిపోయాయంటే ఒక విషయం. కాని యీ నాటివరకు యాజమాన్యం వహించిన పెద్దలకు అవసరమైన సామర్థ్యంకాని నీతికాని లేనందువల్ల బాధపడవలసి వచ్చిందంటే ఇన్నాళ్ళు ఎందుకు తెలుసుకోలేదు, ఈరోజునే ఎందుకు కళ్ళు తెరచి చూస్తున్నాము? ఆర్డినెన్సుగా తీసుకువచ్చి యీ రోజున ఆక్టుగా చేస్తున్నామంటే ఎందువల్ల? దురదృష్టవశాత్తు ఒక్కమాట చెప్పడానికి బాధపడుతున్నాను. ప్రవేటు యాజమాన్యంలో వున్న నూలు మిల్సును తీసుకున్నారు-బాగానే వుంది. కోఆపరేటివ్ మిల్సుకు కూడా అదే గతి పట్టిందంటే ఏమనుకోవాలి?

గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. కోఆపరేటివ్ ఉద్యమం అనేది యావత్ ప్రపంచంలో ఒకవిధంగా జరిగితే మనదేశంలో మాత్రం స్వార్థపరులు యీ సెక్టరులో ప్రవేశించడం వల్ల ఏ దుర్ముహూర్తాన ప్రారంభించామో కాని అత్యంత దౌర్భాగ్యంగా తయారైనది. ఇది కేవలం నూలుమిల్సుకే వర్తించేది కాదు. కోఆపరేటివ్ సెక్టరులో నడుపే చెరుకు మిల్సు వృత్తాంతం కూడా మనకు తెలుసు. వాటిని గురించి ఎంత తక్కువగా చెబితే అంత మంచిది. అందులో స్వార్థపరులుచేరి ఒక ఎస్టేట్సుగా భావించుకుని జమీందారీలు అనుకుని, అసలు జమీందారులు అన్నంలేని వారైపోయినా, ఈ క్రొత్త జమీందారులు కులాసాగా బ్రతుకుతున్నారు. ఇది దౌర్భాగ్యం. అటువంటి నూలుమిల్సును రివైవ్ చేయ డానికి యీ బిల్లు తెచ్చినందుకు అభినందిస్తున్నాను. ఇప్పుడే కార్మికులు మా హక్కులు పోయాయని ఆందోళన చేయకుండా. మొదట్లో కొంచెం నష్టమైనప్పటికి కాస్త సహించా లని వారికి మనవి చేస్తున్నాను. ఈ మిల్సు బాగా పనిచేయాలని కార్మికుల క్షేమం కలిసి వస్తుందని దేశంలోని ఉత్పత్తి పెరిగినప్పుడే మనం బాగుపడతామని ఇటువంటి విశాలమైన దృష్టితో వారు కూడా యీ బిల్లును సమర్థించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, కార్మికులలో నిరుద్యోగం ఏర్పడే ప్రమాదం వచ్చింది కాబట్టి దానిని నివారించాలన్న ఆలోచనతో ప్రభుత్వం నేషనల్ టెక్స్టైల్ కార్పొ రేషను ఏర్పాటు చేసారు. దాని ఫలితంగా వివిధ రాష్ట్రాలలో అనేక కారణాలవల్ల మూల పడిన, లేదా, సంతృప్తికరంగా పనిచేయడం సాధ్యం కానటువంటి మిల్స్ అన్నింటిని మోడర్నైజ్‌చేసి అక్కడ ఇంతవరకున్న కార్మికులకు పని చూపాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చారు. చాలా సంతోషం. వస్త్ర పరిశ్రమకు సంబంధించినంతవరకు ఒక సమగ్ర విధానాన్ని ప్రభుత్వం అవలంబించడం లేదనే అభిప్రాయం కలుగుతోంది. ఎందువల్లనంటే—మనదేశంలో వస్త్ర పరిశ్రమ అనేది ఒక్క యంత్రాలవల్లనే జరుగు తున్నది కాదు. యంత్రాలకు వెలుపలఉన్న పవరు మగ్గాలుమీద, తరతరాలుగా పేదకాలం నుంచి కుటీరాలలో చేమగ్గాలమీద బట్టలు తయారు అవుతూనే ఉన్నాయి. ఐనప్పుడు మనం యీనాడు దేశంలో ఎన్ని మిల్సు ఉన్నాయో ఎన్ని లక్షల మగ్గాలు అందులో ఉన్నాయో మోడర్నైజేషను పేరుతో పూర్వం వున్న మగ్గాలు ఎన్ని ఉన్నాయో, క్రొత్త మగ్గాలు యెన్ని ఏర్పాటు చేస్తున్నామో—మొత్తం అన్నీ కూడా మనదేశ అవసరాలు ఏమిటి, మన అవసరాలకు మించి మనకు లభిస్తున్నదా అనుకున్నప్పుడు ప్రభుత్వం సర్వ సాధారణంగా ఒక్కసాకు చెబుతోంది. విదేశీమారకద్రవ్యం ఆర్జించడానికి మన ఉత్పత్తిని అధికంచేయాలని చెబుతూంటారు. పూర్వం ఒక మాట చెబుతూండేవారు. ఉత్పత్తిని అధికంచేయడం ద్వారా సంపద పెరుగుతూంటుంది అని చెబుతూండేవారు. ఐతే వస్త్ర పరిశ్రమకు సంబంధించినంతవరకు ఉత్పత్తి పెరగడం ద్వారా చాలామంది నష్టపోతున్న పరిస్థితి కనిపిస్తున్నది. ఈవేళ మిల్సులో పూర్వంవున్న పవరు లూమ్సుస్థానే ఆటోమేటిక్ లూమ్సు ఏర్పాటుచేస్తున్నారు. వీటికి కావలసిన స్పేర్‌పార్ట్సులా వడుకు పరిశ్రమలో పూర్వం వున్న పాతవిధానం, ఆర్తడాక్స్ స్పిన్నింగ్‌మార్పు చేసారు. మధ్యలో ఒకటి రెండు ప్రాసెస్సులు మినహాయించి నూలుదాన్ని తీయడానికి అవసరమైన మోడర్నైజేషను ప్రవేశపెట్టారు. దీని ఫలితంగా కార్మికుల సంఖ్య తగ్గిపోతున్నది. ప్రభుత్వం సరాసరి అంగీకరించకపోవచ్చును. ఈరోజున షార్టువిడ్తు లూమ్సును పూర్వం 40 అంగుళాలు

లోపల మగ్గాలుంటే వాటిని 50 అంగుళాలు మగ్గాలుగా మారుస్తున్నారు. మన నాలుగవ ప్రణాళికలో సంవత్సరానికి 920 కోట్ల గజాల బట్ట కావాలని ప్లానింగు కమిషనువారు చెప్పారు. దీనిని ఇండియా గవర్నమెంటు అంగీకరించింది. ఆ ప్రకారంగా మన దేశంలో బట్టల యంత్రాలలో వున్న రెండు లక్షల పవరు మగ్గాలు సాలుకు 600 కోట్ల గజాల బట్ట తయారుచేయడానికి అవకాశం ఉన్నప్పటికి 500 కోట్ల గజాలు మాత్రమే ప్రారంభంలో తయారుచేయాలని పెగ్‌డౌన్ చేసారు. తిరిగి 600 కోట్ల గజాల బట్ట తయారుచేయవచ్చునని అన్నారు. బట్టల యంత్రాలలో ఉన్న రెండు లక్షల పవరు మగ్గాలు సంవత్సరానికి 600 కోట్ల గజాల బట్ట తయారు చేస్తున్నప్పుడు మిల్సు వెలుపల ఉన్నవాటిని లెక్కలోనికి తీసుకోలేదు. మిల్సు వెలుపల మూడు లక్షల పవరు మగ్గాలున్నాయి. వాస్తవానికి ఇవి మాన్ ఈటర్స్‌లాంటివి. మిల్సులో వుండే మగ్గాలు టైగర్ ఇన్ ఎ కేజ్ లాంటివి. మిల్సు వెలుపల ఉన్న పవరు మగ్గాలను మాన్ ఈటర్స్ అని ఎందుకు చెప్పానంటే వాటిపై ఎలాంటి కంట్రోలు కాని ఎక్సైజ్ డ్యూటీ కాని లేదు. స్వేచ్ఛగా పని చేసుకోవచ్చును. స్వేచ్ఛగా పని చేసుకోడం ద్వారా మిల్సులో వుండే సమ్మెలకు ఇక్కడ అవకాశం లేదు. పెద్ద కేపిటలుతో నిమిత్తం లేదు. వీటిద్వారా 600 కోట్ల గజాల బట్ట ఐనా తయారు చేయడానికి సావకాశం వుంది. మిల్సులోని పవరు మగ్గాలు 600 కోట్ల గజాల బట్టలు తయారుచేసి వాటికి వెలుపల ఉన్న మూడు లక్షల మగ్గాలు 600 కోట్ల గజాలు బట్ట తయారుచేసి-ఇంత సామర్థ్యం వాటికి ఉన్నప్పుడు, దేశంలో వెనుక లెక్క ప్రకారమే అనుకున్నా-నిజానికి అంతకంటె పెరిగి ఉంటాయి-30 లక్షల చేమగ్గాలున్నాయనుకుంటే మగ్గం ఒక్కింటికి సంవత్సరానికి 2 వేల గజాల బట్ట సులువుగా తయారవుతుంది. 300 రోజులు పని చేశాడు అనుకుంటే మగ్గం ఒక్కింటికి ఆరున్నర గజాలు రోజుకు తయారైతే 600 గజాల బట్ట తయారు చేయడానికి సావకాశం వుంది. ఈ బట్ట ఎక్కడికి వెళుతుంది. గోపాలకృష్ణయ్యగారు చెప్పారు యూ కే. మన ఎక్స్‌పోర్ట్సుమీద ఏదో వేస్తున్నారని వేస్తే వేస్తారు. ఎవరు వేయరు ? ప్రపంచంలో ఏ నాగరిక దేశం అయినా అన్నానికి సంబంధించినంతవరకు, బట్టకు సంబంధించినంతవరకు స్వయంపోషకంగా ఉండడానికి ప్రయత్నం చేస్తాయి. పూర్వం మన భారతదేశంలో మన చేమగ్గాలమీద మన దేశానికి అవసరమైన బట్టేకాకుండా పరాయిదేశాలకు కూడా బట్ట ఎగుమతిచేసి రత్నాల రాసులు తీసుకువచ్చినట్లు చరిత్ర చెబుతున్నది. ఇవ్వాళ్టిపరిస్థితి ఏమిటంటే ఆలోచనచేస్తే ప్రక్కన వున్న సిలోనువారు బ్యాన్ చేశారు. ఇండొనీషియా బ్యాన్ చేశారు. తూర్పు ఆశియావారు బ్యాన్ చేశారు. వెస్టు ఆఫ్రికా బ్యాన్ చేసినది. ప్రపంచంలో అన్ని దేశాలూ కూడా ఎంత అందమయిన బట్ట నేయగలిగిన చేనేత పరిశ్రమపోయినా కూడా బ్యాన్ చేశాయి. ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ విషయం మిల్లులకు సౌకర్యం కలుగచేస్తున్నారు. మిల్లుల విషయంలో యంత్రాలు దిగుమతి చేసుకొనడానికి కోట్ల రూపాయలు రంగులు దిగుమతి చేసుకొనడానికి రసాయనాలు దిగుమతి చేసుకొనడానికి మాత్రమే కాకుండా ప్రత్తి దిగుమతి చేసుకొనడానికి రోజు 150 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాం. మిల్లు బట్ట యేపాటి ఎగుమతి చేస్తున్నారంటే అంతా కలిసి 100 మిలియను గజాల బట్టకూడా ఎగుమతిచేయడం లేదు. దాదాపు వందకోట్ల రూపాయల లోపు బట్టలు మాత్రమే ఎగుమతి చేయగలుగుతున్నాం. 69-70 లో 87 కోట్ల రూపాయలు మాత్రమే విదేశ మారకద్రవ్యాన్ని సంపా

దించినాం. ఈ విషయం పార్లమెంటులో ఫైనాన్సు మినిష్టరుగారు చెప్పారు. ఇన్‌వాయిస్ తక్కువవేయడం ఎక్కువవేయడం ఫారిన్ బ్యాంక్సులో యిన్‌వెస్టు చేయడం అవి కూడా లేకపోలేదు అని చెప్పారు. ప్లానింగ్‌కు సంబంధించినంతవరకు మనం ఎక్కడ ఉన్నాం, ఏమిటి అనేటటువంటి భాగం ఆలోచిస్తే దురదృష్టవశాత్తు టెక్స్‌టైల్ పాలసీ రూపొందించడం యావత్తు కేంద్రం చేతిలో పెట్టుకోవడం దురదృష్టకరమైన విషయం. ఎందుకంటె రాష్ట్రాలలో విరివిగా యీ పరిశ్రమకు సంబంధించిన మగ్గాలున్నాయి. చేమగ్గాలు బ్రతకడానికి సమన్వయమైన ఒక మార్గాన్ని రూపొందించాలంటే రాష్ట్రాలన్నిటినీ కాన్‌ఫిడెన్స్‌లోకి తీసుకుని ఒక టెక్స్‌టైల్ పాలసీని నిర్ణయించాలిగాని ఎప్పుడూ కూడా బెగ్గింగ్‌బౌల్ పట్టుకుని వెళ్ళేటట్లు, చేనేతపరిశ్రమకు నష్టంవస్తే బెగ్గింగ్‌బౌల్ పట్టుకుని వెళ్ళడమే తప్ప రాష్ట్రములలో యీ రాష్ట్రములో యిన్ని లక్షల మగ్గాలున్నాయి. దేశంలో ఉన్న మగ్గాలలో వింధ్యపర్వతాలకు దక్షిణాన మూడింట రెండువంతుల మగ్గాలున్నాయి. ఉత్తరాన ఉన్నవి మూడింట ఒకవంతుమాత్రమే. అందువల్లనే ఉత్తర హిందూస్తానంవారు సరిగా అర్థం చేసుకోలేకపోతున్నారు. మిల్లు కార్మికులకు వచ్చిన యిబ్బంది అనేది ఎంత? లెక్కప్రకారం 10 వేల మందికంటె ఎక్కువ లేరు. వారికి నష్టం వస్తుందని నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషను వేశారు. వారికి సహాయం చేయకూడదని కాదు. 50 శాతము కేంద్రప్రభుత్వము, 49 శాతము స్టేటు గవర్నమెంటు యిస్తున్నారు. ఎగుమతికి యిన్‌సెంటివ్స్ యిస్తున్నామంటున్నారు. ఎగుమతులవల్ల ఎంత వస్తున్నది? వందకోట్ల రూపాయలు మాత్రమే సంపాదించే స్థితిలో ఆలోచించవలసిన ఆవశ్యకత లేదా? దేశంయొక్క పరిస్థితి ఏమిటి? దీనివల్ల పెంపుదల ఏమిటి? మనకు కన్‌సంప్షన్ ఏమయినా పెరుగుతుందా. స్వరాజ్యం వచ్చిన తరువాత యింతవరకు బట్ట కన్‌సంప్షన్ తలకు 15-15న్నర గజాలకు మించి పెరగలేదు. పెరుగుతుందనే నమ్మకం లేదు. వులెన్ బట్టలు, నైలాను ఫైబరు, సింథటిక్ ఫైబరు, నైలాను ఫైబరు, మెటాలిక్ ఫైబరు ఎన్నోరకాలు వచ్చిన తరువాత [illegible] యొక్క కన్‌సంప్షను ఏ పరిస్థితులలోనూ 14-15 గజాలకు మించనటువంటి పరిస్థితులలో ఎక్కడికక్కడ స్టేట్సుగా ఆలోచించకుండా దేశం [illegible] సమగ్రంగా [illegible] ఉద్యోగం వుండే రీతిగా ఆలోచించవలసిన ఆవశ్యకతలేదా అని అడుగుతున్నాను. ఈ బిల్లువల్ల ఎంతోమంది చేనేత కార్మికులకు ఉపాధికలిగించేటట్లు నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషను, యిండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషను కలిగించే పరిస్థితిలో ఏర్పాటు చేయాలి. వాస్తవ పరిణామాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. చేతివృత్తులవారికంటె యంత్రాలలో తొందరగా వస్తాయికదా అంటే రావని చెప్పడం లేదుకాని వస్తాయనేటటువంటి ఆశతో వృత్తిని సమూలంగా నాశనంచేసి ప్రత్యామ్నాయ వృత్తులు కల్పించకపోతే వారంతా ఏమి[illegible]లని అడుగుతున్నాను. ఒకవైపు దృష్టితో మాత్రమే ప్రయాణం చేయకూడదు. అలా చేస్తే చాలా నష్టపడతాం అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సమగ్రమైన టెక్స్‌టైల్ పాలసీని రూపొందించాలి. అలా లేకుండా కోటానుకోట్లు పెట్టుబడిదారుల ప్రయో[illegible]ం వెచ్చించి దేశంలో కోటానుకోట్ల కార్మికులు చేనేత కార్మికులు ప్రభుత్వంమీద ఆధారపడకుండా దేశంలో లా అండ్ అర్డర్ సిట్యూయేషన్ క్రియేటు చేయకుండా దేశంలో ఎలాంటి అరాచకశక్తులకు అవకాశం యివ్వకుండా ప్రశాంత జీవితాన్ని గడిపే ఈ పరిశ్రమను రక్షించే మార్గంలో టెక్స్‌టైల్ పాలసీ రూపొందించాలని ఆర్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు:— అధ్యక్షా, ఈ బిల్లులో కాంట్రొవర్సీ లేదు. కాని ఆజంజాహీ మిల్సుకు ఏ విధముగా నష్టం వచ్చిందో పునరాలోచనచేసి డై రెక్టుగా యాజమాన్యం చేయించే పరిస్థితులలో యిది రిపీటు కాకుండా ఉండడం చాలా అవసరం అని మనవి చేస్తున్నాను. నేను చూసినంతవరకు మిల్సు ఉన్నచోట దానికి వేసినటువంటి మానేజింగ్ డై రెక్టర్సు ఎవరూ కూడా యింతవరకు మిల్సు ఉన్న ఏరియాలలో కాపురం ఉండడం లేదు. హైదరాబాదులో కూర్చుని మిల్సు అన్నింటిని కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేసినందువల్ల కంట్రోలు లేకుండా పోయింది. మ్యానేజింగ్ డై రెక్టర్సును వేయడంలో అలవాటు ఎట్లా ఉందంటే ఏదో ఐ.ఎ.యస్. పర్సనల్ లిస్టులో ఖాళీగా ఉన్నవారు ఎక్కడా వేయడానికి వీలు లేకపోతే మ్యానేజింగ్ డై రెక్టర్సుగా వేయడం జరుగుతున్నది. ఐ.ఎ.ఎస్. అయినా బిజినెస్ కన్‌సరన్‌లో ఆయన సర్వజ్ఞుడు అన్నీ తెలిసినవాడు చేయగలుగుతాడు. అనే అభిప్రాయం చాలా పొరపాటు. ఎందుకంటే బిజినెస్‌లో కొంత ప్రత్యేకమైన నేర్పు కావాలి. అలాంటివారిని తెచ్చివేయాలి. అంతేకాని ఎస్సేస్ వ్రాశారనే కారణంచేతనే మహా సంస్థలను నడుపుతారనుకోవడం పొరపాటు. సోఫిస్టికేటెడ్ మెషినరీ లేక చాలరోజులుగా నష్టంవస్తుందని చెప్పారు. ప్రభుత్వం యీరోజున ముందుకు వచ్చి స్టడీచేసి పరిష్కారం చేయాలి. దేశంలో శ్రీ కోటయ్యగారు చెప్పినట్లు మనకున్న కాటేజ్ యిండస్ట్రీస్ అనేకం ఈనాడు మూలపడిపోయే పరిస్థితి ఉన్నది. వాటిని ఉద్ధరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ యాజమాన్యమున కాక పరోక్షంగా అనేక సంస్థలలో నష్టం వస్తున్నాయి. వాటిని ఏదో పరిస్థితులలో ఎప్పుడో ఒకసారి తీసుకోవలసి వస్తుంది. వాటిని లాభాలు వచ్చేటట్లు నడిపే విషయం కూడా ఆలోచన చేయాలి. ఇందాక రాఘవులుగారు మాట్లాడుతూ కోఆపరేటివ్ సంస్థలు అనేవి ఎప్పుడు వచ్చినవి అన్నారు. నా అనుమానం ఆదివారం, అమావాశ్య ఆషాఢమాసంలో ప్రవేశించిందనుకుంటాను. ఎక్కడ చూసినా యీ కోఆపరేటివ్ సంస్థలు నానా రసాభాసగా తయారైనవి కాబట్టి ముఖ్యమంత్రిగారు యీ ఒక్క సందేహం ఇండస్ట్రియల్స్‌కు సంబంధించి వర్కర్సుకి కొన్ని హక్కులు లేకుండ చేస్తున్నారా అనేది క్లారిఫై చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—2 మిల్సు లాక్‌ఔట్ వల్ల అన్ ఎంప్లాయిమెంటు పరిస్థితులు లేకుండా చేయడానికి వాటికి ప్రభుత్వము తీసుకోవాలనే తలంపుతో చేస్తున్న దీనిని సిద్ధాంతరీత్యా ఎవ్వరూ వ్యతిరేకించరు. ఆ పేరుతో వున్న కార్మికులు హక్కులను హరించడము యీ బిల్లులో స్పష్టముగా కన్పిస్తున్నది. ఆ పేరుతో కార్మిక ఉద్యమానికే తీరని ద్రోహము చేస్తున్నారని మనవిచేయక తప్పదు. క్లాజు 4 ప్రకారము గతములో కార్మికులకు వున్న హక్కులు గాని, అగ్రిమెంట్సు కాని, బోనసు విషయములో కాని ఏ రూపములో వున్నప్పటికి తీసివేస్తున్నారు. దానికి అనుగుణముగా ఈ బిల్లులో ప్రొవిజను కలుగచేయకపోవడము కార్మికులకు తీరని ద్రోహముచేసినట్లు అవుతుంది. జాతీయాకరణ అనే పేరుతో కార్మికులకు జరిగే ద్రోహాన్ని బలపరచడము సాధ్యము కాని పని. బీడీ ఆకుల విషయములో 12 పైసలు వుండేది 15 పైసలు సాధించుకొన్న తరువాత ఆ పరిశ్రమను జాతీయము చేశారు. ఇంతవరకు ఫ్యాక్టరీలలో వుండే అగ్రిమెంట్సు కాని, తగాదా వచ్చినపుడు పరిష్కారము చేసుకొనే పద్ధతులు కాని అనుసరించడానికి లేకుండా చేస్తున్నారు. తరువాత గవర్నమెంటు పెడుతుందంటున్నారు. గతములో వున్న రక్షణలు

తగ్గవు. ఫలానా విధంగా వుంటాయని చెబితే కార్మికులకు లాభము కలగడానికి అవకాశము వుంటుంది. అట్లా చేయకపోవడము బుద్ధిపూర్వకముగానే ఒమిట్ చేశారని అనుకోవలసి వస్తున్నది. జాతీయాకరణను సిద్ధాంతరీత్యా మేము సపోర్టు చేస్తున్నామని ముందే మనవి చేశాను. 2 స్పిన్నింగ్ మిల్స్‌ని లాక్ ఔట్ చేసినపుడు మిల్లు యజమానులమీద క్రిమినల్ ప్రొసీజరు ప్రకారము చర్యతీసుకొని వాటిని తెరిపించడానికి ఎందుకు ప్రయత్నము చేయ లేదు? చర్యలు తీసుకొనడానికి ధైర్యము చాలడము లేదు, లాక్ ఔట్ జరిగినా, సమ్మెలు జరిగినా పెట్టుబడిదారులకు అనుకూలముగా, లా అండ్ ఆర్డరు విషయములో గాని, తగాదా వచ్చినపుడు గాని ప్రభుత్వము నిలబడిన విషయమునే చూస్తున్నాము. ఈ మిల్స్‌ని జాతీ యము చేయడమువరకు బలపరుస్తూ కార్మికులకు ద్రోహము తలపెడుతున్న సెక్షనును మాత్రము బలపరచలేమని, దానిని వ్యతిరేకిస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. మునిస్వామి:—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన యీ బిల్లును బల పరుస్తున్నాను. ఈ బిల్లులో చాల రోజులుగా లేబరుకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించి జాతీయము అనే పేరుతో ప్రభుత్వము ముందుకు వస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ఈ నాడు సరియైన పరిశీలన లేకపోవడమువల్ల మిల్సు దెబ్బతినడానికి అవకాశములు వున్నవి సరియైన పర్యవేక్షణ లేకుండా పోయింది. మెషీన్స్ పాడైపోయి కార్మికులకు పని కల్పించలేని పరిస్థితులలో వున్నవి అంటే మేనేజిమెంటు వాంటన్‌గా మిస్ చీఫ్ చేస్తున్న వనే చెప్పవలసి వుంటుంది. సూళ్ళూరుపేటలో కాటన్ మిల్లు వుంది. 12,14 మెషీన్స్ వున్నవి. 12,14 మెషీన్స్ వర్క్ చేయాలంటే 200 మంది కార్మికులు కావలసి వుంటుంది. లేబరు ఆక్టునుంచి ఎస్‌కేప్ కావడానికి వీలుగా 100 మందినే పెట్టి 6 మేషీన్లనే పని చేయి స్తున్నారు. 12 మెషీన్స్ చేసే వర్క్ 6 మెషీన్లతోనే చేయిస్తున్నాను అంటున్నారు. 100 మంది కార్మికులకు మించితే ఒక యమ్.బి.బి.యస్. డాక్టరును నియమించాలి. ఇట్లాచేస్తే మిగతా 6 మెషీన్స్ చెడిపోయే అవకాశాలు వున్నది. ఇంకా కొంతమంది వర్కర్లకు పని కల్పించలేని పరిస్థితులలో వున్నారు. లేబరు ఆక్టును అనుసరించి లేబరును సరిగా ఎస్‌లిస్టు చేస్తున్నారా లేదా? మెషీన్స్ అన్నీ వర్క్ చేస్తున్నవా లేదా అనే పిరియాడికల్ చెక్ లేబరు ఆఫీసర్సుచేస్తే మంచిది. ప్రభుత్వ పరిశ్రమలలో ఒక సంవత్సరము నష్టమువస్తే చాలు, ప్రభు త్వము నిస్పృహ చెందుతోంది. దానితో వున్న మెషీన్సు స్పేర్‌పార్ట్సు లేకుండా చెడి పోతున్నవి. చూద్దాములే అని నెగ్లెక్టు చేయడమువల్ల మెషీన్స్ పాడైపోతున్నవి. మెషీన్స్ చెడిపోయినపుడు వెంటనే స్పేర్‌పార్ట్సు తెప్పించి సరియైన చర్య తీసుకొంటే రెక్టిఫైఅయి కార్మికులకు పని దొరకడానికి అవకాశము వుంటుంది. మెషీన్స్ సరిగా వున్నవా లేదా అనే పిరియాడికల్ చెక్ వుండవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను. పబ్లిక్ సెక్టారులోవున్న పరిశ్రమలలో ఆ ఇంటరెస్టు కన్పించడము లేదు 2 వేలమంది కార్మికులు నిరుద్యోగులయిపోతున్నారని అజంజాహి మిల్లుకు పెట్టుబడి పెడితే ఆ యిచ్చిన డబ్బును కాజేశారు. 30 లక్షలు యిస్తే'రన్ చేస్తాము అంటున్నారు. ఇక్కడ ఆ ప్రొవిజను లేని పరిస్థితివల్ల ఆగిపోయింది. ఇటువంటి పరిశ్రమలను నడిపించి దేశము మొత్తము మీద మనలను ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను తీర్చడానికి ప్రభుత్వాన్ని కదిలించే ఏర్పాటుచేసేది ఈ బిల్లు. ప్రైవేటు సెక్టారు కాని, పబ్లిక్‌సెక్టారు గాని ఎక్కడ ఏ మిల్లు పెట్టినా సరియైన చెక్ వుంటే బాగుంటుంది. ఈ పరిశ్రమలో లాభాలు రావాలి అని పెన్స

నల్ ఇంటరెస్టు తీసుకొనే మేనేజింగ్ డై రెక్టర్సు వున్నచోట లాభాలు ఎక్కువగా వస్తున్నవి. సిరమిక్ ఫ్యాక్టరీకి 1964 వరకు ప్రతి సం.రము 4 లక్షలు లాభము వస్తూ వుంటే ఇప్పుడు సరియైన మేనేజిమెంటు లేనికారణముగా 2 లక్షలు నష్టముతో పనిచేసే పరిస్థితికి వచ్చినది. వీటియందు ఇంటరెస్టు వుండి, సరియైన నిఘా వుంచే ఆఫీసర్లను మేనేజింగ్ డై రెక్టర్సుగా నియమించడము మంచిది. కంప్లెయింటు వచ్చిన వెంటనే మెషీన్సు రిపేరు చేయడమువల్ల మంచి లాభము కలుగుతుంది. శాసనాలు చేసి అట్లా వుంచడము కన్నా అవి అమలు అయ్యే టట్లు చూడవలసిన అవసరము ఎంతైనా వుంటుంది. మనముచేసిన శాసనాలు సక్రమముగా అమలు జరుగుతున్నవా లేదా అని ఒక కమిటీద్వారా పర్యవేక్షణ చేయిస్తే తప్పకుండా పరిశ్రమలు వృద్ధి అవుతాయి.

శ్రీ ఆర్. మహానంద:—అధ్యక్షా, ఈ బిల్లులోని మూలసూత్రాలను నేను సంపూర్ణముగా బలపరుస్తున్నాను. అయితే మిత్రులు చెప్పినట్లు సెక్షన్ 4 లో వుండే సబ్ క్లాజ్ ప్రకారం అక్కడ పనిచేసే కార్మికులకు, దానిమీద ఆధారపడి జీవించే వారికి నష్టం లేకుండా వుంటే ఎవరికీ ఆక్షేపణలేదు. కాని బిల్లులోని మూల సూత్రాలకు భిన్నమైన పద్ధతిలోచేస్తే మాత్రం అన్యాయం జరుగుతుంది. ఇప్పుడు ఎంతో నష్టం వస్తున్నది కనుక మూసుకోవలసిన పరిస్థితి వస్తున్నది. దానిలో గవర్నమెంటు పెట్టుబడి వుంది. అధికారులు వున్నారు. సంవత్సర సంవత్సరానికి నష్టంవచ్చి మూసివేసే పరిస్థితి వచ్చినప్పుడు ప్రభుత్వమువారు తీసికొంటామంటే మంచిది కాదని అనము. కాని కార్మికులకు సంబంధించిన రక్షణలు, హామీలు సక్రమంగా అమలు జరుపవలసి వుంటుంది. బోగస్ కాంట్రాక్టులు వుంటాయి. 20 లక్షల విలువచేసే వస్తువులు కొనిపెట్టారు. లక్షల విలువచేసే సామానులు తుప్పుపట్టే పరిస్థితి ఉంది. కార్మికుల అశ్రద్ధవల్ల నష్టమురాలేదు. కనుక కార్మికుల శిక్షణ పట్ల శ్రద్దవహించాలి. ముఖ్యమంత్రిగారు స్టాఫ్‌కు, సిబ్బందికి ఎలాటి ఇబ్బంది కలుగదని హామీ ఇస్తే-సెక్షన్ 4 బి క్రింద పెడితే దానికి అక్షేపణ వుండదని, ఏకగ్రీవంగా ఆమోదించటానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. శివయ్య:—అధ్యక్షా, ఈ బిల్లు తీసుకురావటంలో ఉద్దేశం మంచిదిగానే వున్నప్పటికీ ఒకటి మాత్రం జరుగుతున్నది. కార్మికులకు, యజమానులకు మధ్య అనేకమైన డిస్‌ప్యూట్స్ వున్నాయి; వేజెస్ విషయంలో, ఇంక్రిమెంట్స్ విషయంలో ఇప్పుడు ప్రభుత్వం తీసికోవటంవల్ల అవి కొంతకాలం ఆగటంవల్ల కార్మికులు ఎఫెక్టు అవుతారు. కనుక తీసికొనే సమయంలోనే ఇవన్నీ ఆలోచించి వారికి తగిన రక్షణలు, సౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా, ఈ బిల్లును సమర్థిస్తూనే యూరోపియన్ కామన్ మార్కెటునుండి నేషనల్ టెక్స్‌టైల్ పాలసి దగ్గరనుండి గౌరవసభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. కాని అవి యీ బిల్లుకు సంబంధించి అప్రస్తుతం. నేను మొట్టమొదట మనవి చేసినట్లు-ఈ మిల్లు-ముఖ్యంగా అజంజాహి మిల్లు అనండి, లేకపోతే షెడ్యూల్‌లో పెట్టిన నేత కోఆపరేటివ్ మిల్లు అనండి-నేను మొదటిది చెబుతున్నాను-సరిగా, సక్రమంగా మోడర్నైజేషన్ ఎప్పటికప్పుడు కాకపోవటంవల్ల వచ్చిన ఇబ్బంది ఒకటి. రెండవది ఇనెడిక్వెన్సి ఆఫ్ కాటన్-సకాలంలో కాటన్ కొనటం - కొనకపోవటం - తాత్కాలికంగా ఎక్కిని

స్ట్రేషన్ కొన్ని వుండవచ్చు. యీ ఇండస్ట్రీలో purchage of Cotton చాలా ముఖ్యమైన విషయం. ఎప్పుడు ధర తక్కువగా వుంటుందో చూసుకొని, కొని stock చేయటం చాలా ముఖ్యమైనది. ఇప్పుడు కొత్తగా పెడుతున్న అనుభవాన్నిబట్టి-రామగుండం దగ్గర పెడుతున్న స్పిన్నింగ్ మిల్లుకాని, నెల్లూరులో పెడుతున్న కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు కాని-అక్కడ మిల్లు మేనేజిమెంటువారిని స్థానికంగా వుండే రైతులను లింకప్‌చేస్తే క్రెడిట్ రావటం కాని, ఫలానా quality of cotton రావటం కాని జరుగుతుందని మేము ఆ విధంగా ప్రయత్నిస్తున్నాము. రామగుండం ఏరియాలో about 2000 acres have already been brought under cotton in one year about 300 acres under cotton in Andhra in one year. Cotton పెంచే రైతులకు credit రావటం కాని, వారు పెంచినదానిని market చేసుకొనేటందుకు కాని, వారికి రావలసిన ధర చూడటం కాని, banks ద్వారా credit ఇప్పించేది కాని ఇవన్నీ మేము ప్రయత్నం చేస్తున్నాము. ఇక్కడ ముఖ్యమైన విషయం ఒకటి మీరు గమనించాలి. సుమారు 4 వేల మంది పనివారు వున్నారు. ప్రతినెలా 9, 10 లక్షలు నష్టపెట్టుకొని నడిపేశక్తి మనకు లేదు. 4 వేల మందికి పనిపోయే పరిస్థితిని కూడా మనం చూడలేము. దానిని ఏదో ప్రయత్నంచేసి యీ మిల్లును సక్రమంగా నడపపానికి ప్రయత్నంచేయటం, 4 వేల మందికి పనిపోకుండా చూడటం ఈ రెండూ చాలా ప్రాముఖ్యమైన విషయాలు. ఈ సందర్భంలో ఏదైనా తాత్కాలికంగా కొన్ని హక్కులు వుంటే సస్పెన్షన్ పెట్టుకోవటం పొరబాటు కాదని మనవి చేస్తున్నాను. అసలు ఉద్యోగం పోవటమా లేక తాత్కాలికంగా వున్న హక్కులను కొంచెం సస్పెన్షన్‌లో పెట్టుకోవటమా? వారిని ఉద్యోగాలు నిలబడేటట్లు చేయటం అనేది నిర్వివాదమైన విషయం ఇప్పుడు కొన్ని ఫ్రీజ్ చేస్తున్నాము. ఈ మిల్లు ఇవ్వవలసిన బాకీలను ఫ్రీజ్ చేస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య:—ఎవరికి యీ బాకీలు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఫర్ యిన్‌స్టాన్స్, అసలు యీ మిల్లు మన గవర్నమెంటుకు యివ్వాలి 135 లక్షలు, స్టేట్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్‌కు 19 లక్షలు ఇవ్వాలి, సింగరేణికోల్ మైన్స్‌వారికి 12 లక్షలు యివ్వాలి, అట్లాగే ఎలక్ట్రిసిటీవారికి కొంత, సేల్స్ టాక్స్‌వారికి కొంత మున్సిపల్‌టాక్స్ క్రింద కొంత, మొత్తము మన ఫ్రీజ్ చేసేదానితో అట్లా 175 లక్షలవరకు యివ్వాలి. ఇకపోతే కాటన్ సప్లయర్స్‌కు 10 లక్షలవరకు ఉంది, యింకా వేరే 22 లక్షలు ఉంది.

శ్రీ పి. సుబ్బయ్య:—కార్మికులకు యివ్వవలసింది చెప్పండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—తొందరపడితే ఎట్లా ? చెబుతాను. వీటి అన్నిటిని చూచినట్లతే, మాకు వున్నటువంటి లెక్కల ప్రకారము, వర్కర్స్‌కు రావలసింది ఫ్రీజ్ చేసింది యెంత అంటే గ్రాట్యుటి సందర్భంగా బోనస్ సందర్భంగా గాని 3 లక్షల 43 వేలు-పిక్చర్ అర్థము అయిందిగదా—అయినప్పటికీ, యీ ఫ్రీజ్ చేయడానికి మాకు అధికారముంది గాబట్టి చేస్తున్నాము-ఫ్రీజ్ చేసినంతమాత్రాన యీ వర్కర్స్‌కు కాస్తో కూస్తో రావలసివుంటే వారికి ఆపుదామని కూడా దీనిలో అర్థము ఏమి లేదు. ఇప్పటికప్పుడే అక్కడ మేనేజింగ్ డైరక్టరుగా వేసిన ఆయన మా ద్వారా నేషనల్ టెక్స్‌టైల్ కార్పొ

రేషన్‌వారికి సిఫారసు పెట్టారు, ఏదో యివ్వాలి, కాస్త యిస్తే బాగుంటుంది అంటూ-కాబట్టి మీరు గమనించవలసింది, మొత్తము గుర్రాన్ని చూడాలిగాని తోకపట్టుకుంటే ఏమిలాభము? అందుకని వర్కర్స్‌కు న్యాయము జరుగవలసిందే, వారిని నెగ్లెక్టు చేయడము జరుగదు, వారి రైట్స్, ప్రివిలేజెస్ పోతాయని భావము మంచిదిగాదు.

శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య:—గుర్రం అన్నారు, మీరు సింహం వుంటే. దానిని వదిలిపెట్టి ఎలుకను ఎందుకు పట్టుకున్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అందుకని, రెండుకోట్ల పైచిల్లర వున్నదానిలో వర్కర్స్‌కు వున్నది 3 లక్షల పైచిల్లర-ఎప్పటికప్పుడు సానుభూతితో ఆలోచిస్తూ వర్కర్స్‌కు నష్టము చేయకుండా వుండడమనేది అందరియొక్క అభిమతము. ముందు వారి ఉద్యోగము ఖాయముగా వుండాలనేది నెంబరు వన్-నెంబర్ 2. సాధ్యమైనంతవరకు ఫ్రీజింగ్ అనేదానిలో వారి హక్కులకు భంగము లేకుండా చూడడము-అవసరమైతే కాస్తా కూస్తా తప్పదు-ఆ పరిస్థితి చూచుకొని చేయవలసినటువంటి విషయము—

శ్రీ ఆర్, సత్యనారాయణరాజు :—బిల్లులో ప్రొవిజన్ ఎందుకు కలుగచేయకూడదు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అవసరము లేదు. అసలు నేషనల్ టెక్స్టైల్ కార్పొరేషన్‌వారు తీసుకోదాలంటేనే రెండు మూడు కండిషన్స్ వున్నవి. ఇది ఫ్రీజ్ కావాలి—ఏవైతే అప్పులు వారిపైన వున్నాయో—కొన్నాళ్ళవరకు మారిటోరియం మాదిరిగా వుండాలి—రెండవది, హక్కులుకూడా కొంచెము అట్లా పెట్టాలి—మహారాష్ట్ర, మదరాసు చూస్తే, వారు యీ చట్టమేగాదు, మదరాసు ఆక్టు కంపేన్స్ యిన్ అడిషన్ టు ది ఎబొ ఆక్టు, మినిమం వేజెస్ ఆక్టును కూడా వారు సస్పెండ్ చేశారు, షాప్స్ అండ్ ఏస్టాబ్లిష్‌మెంట్ ఆక్టును సస్పెండుచేశారు....

శ్రీ జి. శివయ్య :—మీకన్న ఘనులు....

శ్రీ పి. సుబ్బయ్య :—అతనికంటే ఘనుడు అచంట మల్లన్న....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మహారాష్ట్రలో, హైదరాబాదు షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్టు, మధ్యప్రదేశ్ ఆక్టు, బాంబే ఆక్టు, యివన్నీ సస్పెండుచేశారు. మేము యివన్నిచూచి కొంచెము వర్కర్స్‌ను సానుభూతితో ఆలోచించి నేషనల్ టెక్స్టయిల్ వారు తీసుకోడానికి అనుకూలంగా వారితో మాట్లాడి వీరికి యిబ్బంది కలుగకుండా వుండడానికి ప్రయత్నము చేశామని మాత్రము తమతో మనవిచేస్తున్నాను. దీనితోపాటు కో-ఆపరేటివ్ ఆక్టునుకూడా సస్పెండు చేశాము, ఎందుకంటే, నేత కో-ఆపరేటివ్ మిల్లు వుంది, దానికి కొన్నిచిక్కులు వచ్చాయి, అందుకని ఆ సొసైటీస్ ఆక్టును కూడాసస్పెండు చేయవలసిన అవసరము వచ్చింది. ఇది వున్నటువంటి పరిస్థితి. గౌరవసభ్యులు ఏమైతేనేమి దీనిని సమర్థించినందుకు, వున్నటువంటి అనుమానాల విషయము సుస్పష్టంగా

చెప్పినందుకు, ఆ అనుమానాలు పెద్దగా పెట్టుకోడానికి ఆస్కారము లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇవ్వవలసిన బోనస్, రిట్రెంచ్ మెంట్ సస్పెండ్ చేశామన్నారు, అయితే యిండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్టు, దాని ఆపరేషన్ సస్పెండు చేయవలసిన అవసరము ఏముంది? క్లాజు 4 పాసు చేస్తే యిండస్ట్రియల్ ఆక్టులోని ప్రొవిజన్స్ అప్లయిగాకుండా పోతాయి, ఉత్తరోత్తరా వర్కర్స్ డిమాండ్స్ పైన గొట్టడమేగదా.... ఆపార్ట్ను ఎందుకు తీసివేయకూడదు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు చెప్పింది నేను చెప్పలేదు, నేను చెప్పిందినేను చెప్పాను ఇండస్ట్రియల్

శ్రీ పి. సుబ్బయ్య :—సస్పెండు చేయడమంటే ఆపరేషన్ వుండదు. బోనసు రిట్రెంచ్ మెంట్ బాగానేవుంది, సస్పెండు చేస్తున్నాము, తరువాత యిస్తామంటున్నారు, కాని వుత్తరోత్తరా జరిగే దానిలో ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్టును సస్పెండు చేయడమువల్ల కార్మికుల నోరు మూయడమేగదా....వారి డిమాండ్స్ హరించినట్లేగదా....

శ్రీ బ్రహ్మానందరెడ్డి :—ఏమి హరించడము లేదు. అసలు యీ ఆక్టును సస్పెండు చేయకపోతే దాని పైన లయబులిటీస్ను ఫ్రీజ్ చేయకపోతే అసలు యీ చట్టము ఎందుకు?

Mr. Speaker :—He is going to suspend temporarily for one year.

Sri K. Brahmananda Reddy :—If necessary we can extend it for a period of one year.

Mr. Speaker :—Temporary in the first instance.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Bill, 1971 (As reported by the Regional Committee)" be taken into consideration.

The motion was adopted.

Clauses 2 and 3.

Mr. Speaker :—The question is :

Clauses 2 and 3 do stand part of the Bill.

The motion was adopted.

Clause 4

Mr. Speaker :—There is an amendment to delete clause 4 (i) and (ii) I am taking it as moved.

Mr. Speaker :—The question is :

"Delete clause 4 (1) a (i) and (ii)"

The amendment was negatived.

Mr. Chairman :—The question is :

"Clause 4 stand part of the Bill"

Clause 5 to 7 and First Schedule :

Mr. Speaker :—The question is :

"Clause 5 to 7 and First Schedule stand part of the Bill"

The motion was adopted.

Second Schedule :

Mr. Speaker :—There is an amendment to delete item 1 and 2 in the Second Schedule I am taking it as moved.

Mr. Speaker :—The question is :

"Delete items 1 and 2 in the Second Schedule"

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"The Second Schedule do stand part of the Bill."

The motion was adopted.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker : — The question is :

"Clause 1 enacting formula and long title do stand part of the Bill.',

The motion was adopted.

Shri K. Brahmananda Reddi :— I beg to move :

"The Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Bill 1971" be passed.

Mr. Speaker :— Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అభిప్రాయము చెప్పాలి, వారు కన్సిడర్ చేస్తామన్నారు. వారి విషయములో—ఇదివరకు, డిస్ప్యూట్స్ వస్తే ఎవార్డ్ వచ్చి, వారిని రి-యిన్‌స్టేట్ నియవలనదిగా ఆర్డర్సు యిచ్చారు, మరి దీనివల్ల ఏమి చేయడానికి లేదు. ఒక సంవత్సరము రెండు సంవత్సరాల క్రితము తగాదాలు పరిష్కారము అయినవి వున్నవి. దీని విషయములో సానుభూతితో కన్సిడర్ చేస్తే బాగుంటుంది, యీ చిన్నపాయింట్ జ్ఞాపకము వుంచుకోవాలని కోరుతున్నాను—మేజర్ బిల్ అందరికి సంతోషమే.

శ్రీ పి. సుబ్బయ్య:— ప్రిన్సిపుల్ అమోదించాము. కాని ఆచరణమాత్రము అనుమానంగా ఉంది 4000 మంది వర్కర్సుకు గారంటిగా ఏమిచేస్తారని. రెండవది వారు అన్నట్లుగా ఏళ్ళు పూళ్ళు కాకుండా త్వరలో కార్మికులకు వచ్చే బోనస్ వగయిరాలు ఇవ్వాలి. మూడవది ఐ. ఆర్. సి. బిల్లు సస్పెండు చేయాలన్నారు, కాన దాని ప్రొవిజన్సు అప్లయి కావా అని అనుమానంగా ఉంది. ఇది కార్మికులకు దెబ్బకొట్టేలాగ ఉంది. ఎప్పుడూ బూర్జువా పెట్టుబడి విధానం వదులుకొని కార్మికదృక్పథంతో చూచి న్యాయం చేకూర్చాలి.

మిస్టర్ స్పీకర్:— కమ్యూనిస్టులు కాంగ్రెసువారు సన్నిహితంగా వస్తున్నారనేది మరువవద్దు.

Sri P. Subbaiah :— So long as their policy of capitalism is not given up, where is closeness?

Mr. Speaker :— Closeness is in Kerala.

శ్రీ జి. శివయ్య:— యీ బిల్లు పాసయేట్లుగానే ఉంది. బిల్లు పాసయేటప్పుడు దింపుడుగల్లా శ్వాస అంటారు, ఆ లాగుంది, కార్మికుల క్షేమం దృష్ట్యా కొంచెం బాగు చేయాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- అసలుది వదలిపెట్టి అనింపార్టెంట్‌ది తీసుకుంటున్నారు. ఇది ఆ వర్కర్సుపయిన సానుభూతితోను వారి ఉద్యోగాలకు రక్షణకల్పించేందుకు యీ బిల్లు తేబడింది.

Mr. Speaker :— The question is :

"The Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Bill 1971" be passed.

The motion was adopted.

Mr. Speaker :— The House now stands adjourned to 8-30 A.M. on 8-8-1971.

The House then adjourned to full half past-eight of the clock on Sunday the 8th August, 1971.